## తెలంగాణ ముఖ్యమంత్రి పీఠం..

బీజేపీలో కుల రాజకీయాలకు తావులేదని నిజామాబాద్ ఎంపీ, బీజేపీ నాయకుడు ధర్మపురి అర్వింద్ పేర్కొన్నారు. తెలంగాణలో రాబోయే రోజుల్లో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ నేత ముఖ్యమంత్రి అవుతారా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన ఈ విధంగా ఆసక్తికరంగా స్పందించారు. బీజేపీలో కుల రాజకీయాలకు స్థానం లేదని ఆయన స్పష్టం చేశారు.

# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

## నారా లోకేశ్ చొరవతో...

ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ చొరవతో రాష్ట్రానికి పేరుమోసిన కంపెనీలు వస్తున్నాయి. తద్వారా విశాఖ మహానగర రూపురేఖలు మారబోతున్నాయి. అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన బుధవారం జరిగిన 9వ ఎస్ఐపీబీ (స్టేట్ ఇన్వెస్టిమెంట్ ప్రమోషన్ బోర్డు) సమావేశంలో ఐటీ రంగంలో రూ.20,216 కోట్ల పెట్టుబడులు...

సూర్యాపేట | గురువారం | 24-07-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:125 | పేజీలు: 4 | వెల: రూ.1/-



02

### బొగత జలపాతం తాత్కాలికంగా
# మూసివేత

- ఈ నెల 26వ తేదీ వరకు తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం
- కుండపోత వర్షాల కారణంగా పరవళ్లు తొక్కుతున్న జలపాతం
- భద్రతా కారణాల దృష్ట్యా మూసివేత
- ముత్యంధార, కొంగల, మామిడిలొద్ది, కృష్ణాపురం జలపాతాల శాశ్వత మూసివేత

- అసెంబ్లీ ఆమోదించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించినట్లు వెల్లడి
- సెప్టెంబర్ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు ఉన్నాయన్న సీఎం
- బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రిజర్వేషన్లను తీసేశాకే తెలంగాణలో మాట్లాడాలని డిమాండ్
- తమ రిజర్వేషన్లలో మత ప్రస్తావన లేదన్న రేవంత్ రెడ్డి
- ఒక వర్గం పేరు చెప్పి.. తెలంగాణలో బీజేపీ బీసీలకు అన్యాయం.


02

### కేంద్రం బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదిస్తే
# ఎన్నికలు నిర్వహిస్తాం

## బీజేపీ రాష్ట్రాలకు ఒక న్యాయం.. తెలంగాణకు ఒక న్యాయం ఉంటుందా?

హైదరాబాద్,జూలై23,(నిజం చెపుతాం) కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లును త్వరగా ఆమోదిస్తే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, కులగణన సర్వే ఆధారంగానే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లును రూపొందించినట్లు చెప్పారు. అసెంబ్లీ ఆమోదించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించామని తెలిపారు.ఈ బిల్లు ఆమోదం కోసం కేంద్రంలోని విపక్ష కూటమి నేతలను కూడా కలిసి మద్దతు కూడగట్టేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. రిజర్వేషన్ల బిల్లు అంశంలో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. తెలంగాణలో సెప్టెంబర్ లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. అందుకే కేంద్రం త్వరగా బిల్లును ఆమోదించాలని కోరారు.రిజర్వేషన్ల అంశంపై బీజేపీ నాయకత్వం ద్వంద్వ వైఖరిని అవలంబిస్తోందని విమర్శించారు. 42 శాతం రిజర్వేషన్లకు అసెంబ్లీలో మద్దతు ఇచ్చి ఇప్పుడు మరోలా మాట్లాడుతున్నారని ఆరోపించారు. రిజర్వేషన్ల నుంచి ముస్లింలను తొలగించాలని కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ అంటున్నారని, కానీ బీజేపీ పాలిత రాష్ట్రాలకు ఒక న్యాయం, తెలంగాణకు మరో న్యాయం ఉంటుందా? అని ప్రశ్నించారు. ఉత్తరప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్రలలో ముస్లిం రిజర్వేషన్లను తొలగించాకే బీజేపీ నేతలు తెలంగాణ గురించి మాట్లాడాలని డిమాండ్ చేశారు.

### చైనా పౌరులకు పర్యాటక
# వీసాలు జారీ

- 2020లో గాల్వన్ లోయ వద్ద భారత్-చైనా బలగాల ఘర్షణలు
- చైనా టూరిస్టులకు వీసాలు నిలిపివేసిన భారత్
- ఇటీవల కాలంలో సత్సంబంధాలు ఇస్తున్న చర్చలు
- చైనా పౌరులకు టూరిస్టు వీసాలు జారీ చేయాలని భారత్ నిర్ణయం


02




# ఏపీలో ఇద్దరు జైలు అధికారులపై వేటు

- ఓ ఎర్రచందనం స్మగ్లర్ కు ఫోన్లు ఇచ్చినట్టు ఆరోపణలు
- ఇవే ఆరోపణలతో నిన్న ఐదుగురి సస్పెన్షన్
- విచారణ జరుపుతున్న డీఐజీ రవికిరణ్

అమరావతి,జూలై23,(నిజం చెపుతాం) ఏపీలో ఇద్దరు జైలు అధికారులపై సస్పెన్షన్ వేటు పడింది. డిప్యూటీ సూపరింటిండెంట్ రమేశ్, జైలర్ రఫీ అనే ఇద్దరు జైలు అధికారులను సస్పెండ్ చేస్తూ జైళ్ల శాఖ డీజీ ఉత్తర్వులు జారీ చేశారు. జైలర్ రఫీ ఇటీవలే కడప నుంచి అనంతపురం జైలుకు బదిలీ అయ్యారు. అయితే, ఓ ఎర్రచందనం స్మగ్లర్ కు సెల్ ఫోన్లు ఇచ్చారని ఈ ఇద్దరు అధికారులపై ఆరోపణలు వచ్చాయి. ఇవే ఆరోపణలతో నిన్న ఐదుగురిని సస్పెండ్ చేశారు.

### ఆ పేరుతో
# దేశమే లేదు

- వెస్ట్ఆర్కిటికా పేరుతో జాబ్ రాకెట్ నడుపుతున్న హర్షవర్ధన్ జైన్
- ఘజియాబాద్‌లో రెండంతస్తుల భవనంలో దౌత్య కార్యాలయం ఏర్పాటు
- దౌత్య కార్యాలయ ఫొటోలు సామాజిక మాధ్యమాలలో పంచుకున్న జైన్

02



### పేదరికం లేని సమాజం కోసమే
# పీ4 విధానం..

- ఏపీలో పేదరిక నిర్మూలనకు పీ4 కార్యక్రమం
- మంత్రి నాదెండ్ల అధ్యక్షతన తెనాలి విజన్ యాక్షన్ ప్లాన్ సమావేశం
- త్వరలో పీ4 వెబ్ సైట్ ప్రారంభం
- పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల

జూలై23,(నిజం చెపుతాం) ప్రపంచ దేశాలకు పెద్ద సవాలుగా మారిన పేదరికాన్ని నిర్మూలించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 'పీ4 %-% పేదరికాన్ని పారద్రోలే కార్యక్రమం' అనే సమగ్ర విధానాన్ని రూపొందించిందని రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.



### మింత్రాపై ఈడీ
# కేసు నమోదు

- ఎఫ్‌డీఐ నిబంధనలు ఉల్లంఘించి రూ. 1,654 కోట్ల అవకతవకలకు పాల్పడినట్లు గుర్తింపు
- హోల్‌సేల్ క్యాష్ అండ్ క్యారీ ముసుగులో రిటైల్ ట్రేడ్‌ను నిర్వహిస్తున్నట్లు గుర్తింపు


02





### తెలంగాణలో ఆరుగురు ఐఏఎస్‌లకు
# సబ్ కలెక్టర్లుగా పోస్టింగ్

- 2023 బ్యాచ్ ఐఏఎస్ అధికారులకు పోస్టింగ్
- ఆరుగురికి సబ్ కలెక్టర్లుగా పోస్టింగ్ ఇస్తూ ఉత్తర్వులు
- నారాయణఖేడ్ సబ్ కలెక్టర్‌గా ఉమాహారతి

హైదరాబాద్,జూలై23,(నిజం చెపుతాం) తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2023 బ్యాచ్ ఐఏఎస్ అధికారులకు సబ్ కలెక్టర్లుగా పోస్టింగ్ ఇస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. ఆరుగురు ఐఏఎస్ అధికారులకు సబ్ కలెక్టర్లుగా పోస్టింగ్ ఇచ్చారు.నారాయణఖేడ్ సబ్ కలెక్టర్‌గా ఉమాహారతి, భైంసాకు అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్మూర్‌కు అభిజ్ఞాన్ మాల్వియా, కల్లూరుకు అజయ్ యాదవ్, భద్రాచలానికి మృణాళ్ శ్రేష్ఠ, బెల్లంపల్లి సబ్ కలెక్టర్‌గా మనోజ్‌ను నియమిస్తూ సీఎస్ రామకృష్ణరావు ఉత్తర్వులు జారీ చేశారు.

### తెలంగాణలో మూడు రోజులు
# భారీ వర్షాలు

- ఆరు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్
- బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి
- రేపటికి అల్పపీడనంగా మారే అవకాశం ఉందన్న వాతావరణ కేంద్రం


02

### ఉపరాష్ట్రపతి ఎన్నికలకు కసరత్తు మొదలుపెట్టిన
# ఎన్నికల సంఘం

జగదీప్ ధన్‌కడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవి కోసం త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. అందుకోసం కేంద్ర ఎన్నికల సంఘం ఇప్పటికే కసరత్తు మొదలుపెట్టింది. ఈ కసరత్తు పూర్తవగానే ఎన్నికల షెడ్యూల్‌ను వెల్లడించనుంది. ఇప్పటికే ఉపరాష్ట్రపతి ఎన్నికల కోసం ఎలక్టోరల్ కాలేజీని సిద్ధం చేయడంలో, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను నియమించడంలో ఎన్నికల సంఘం బిజీ అయిపోయింది.




- ధన్‌కడ్ రాజీనామాతో ఖాళీ అయిన ఉపరాష్ట్రపతి పదవి కోసం త్వరలో ఎన్నికలు
- రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను నియమించడంలో ఈసీ బిజీ
- రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం ఈసీ ఎన్నికల నిర్వాహణ

### యాదగిరిగుట్ట హుండీ ఆదాయం
# రూ. 2,45,48,023

- నగదు, కానుకలను లెక్కించిన ఆలయ సిబ్బంది
- రూ. 2,45,48,023 నగదు సమకూరినట్లు వెల్లడించిన ఈవో
- స్వామి వారికి బంగారం, వెండి సమర్పించిన భక్తులు


02

# పెండింగ్ లో ఉన్న స్కాలర్స్ షిప్స్ ను వెంటనే విడుదల చేయాలి

హుజూర్ నగర్ జూలై 23 నిజం చెపుతాం న్యూస్ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాలు విద్యాసంస్థలకు బందును ప్రకటించింది హుజూర్ నగర్ పట్టణ డివైఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో ఉన్న ప్రైవేట్ గవర్నమెంట్ స్కూల్స్ మరియు ఇంటర్మీడియట్ కాలేజీలను డివైఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యంలో స్కూల్లో కాలేజీలను బంద్ చేయించారు ఈ సందర్భంగా పట్టణ కమిటీ వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గవర్నమెంటు కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలో విద్యా వ్యాపారనీ ఆ రికట్టాలని కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలో పేద విద్యార్థులకు 25% ఉచిత అడ్మిషన్ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ప్రభుత్వ విద్యాసంస్థలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలి నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి గురుకులాలకు సొంతభవనాలు నిర్మించాలి మే స్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలని విద్యార్థులకు ఉ




చిత భాస్పాన్స్ ఇవ్వాలని డివైఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఇంద్రాల నరేష్ గొబ్బి రాము రామాల అనిల్ నక్కన బోయిన శంకర్ ప్రేమ్ కుమార్ సాయి రవి అనిల్ కిరణ్ సాయి తదితరులు పాల్గొన్నారు

# టీజిఎస్ఆర్టిసి జగిత్యాల డిపో మేనేజర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జగిత్యాల డిపో అద్దె బస్సుల యజమానుల సంఘం నూతన కమిటీ

**- టీజిఎస్ఆర్టిసి జగిత్యాల డిపో మేనేజర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన జగిత్యాల డిపో అద్దె బస్సుల యజమానుల సంఘం నూతన కమిటీ.**

జగిత్యాల, జూలై 23 (నిజం చెపుతాం). టీజిఎస్ఆర్టిసి జగిత్యాల డిపో అద్దె బస్సుల యజమానుల సంఘం నూతన కమిటీ బుధవారం మర్యాదపూర్వకంగా జగిత్యాల డిపో మేనేజర్ కె. కల్పన ను కలిసి పుష్పగుచ్చం అందజేశారు.. ఈ సందర్భంగా అద్దె బస్సుల యజమానుల సంఘం నూతన కమిటీకి డిపో మేనేజర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ పలు రకాల సమస్యలను డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లగా, అద్దె బస్సుల యజమానుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా డిపో మేనేజర్ కె. కల్పన తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల డిపో అధ్యక్షులు మంత్రి వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి చుక్క వేణుగోపాల్, ఉపాధ్యక్షులు శీలం సంతోష్ కుమార్, సంయుక్త కార్యదర్శి కాసం శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి వాల్గొండ సురేష్, జిల్లా అధ్యక్షులు మాదాడి సుధాకర్ రావు, డిపో కార్యవర్గ సభ్యులు ముకుందు కొమురయ్య, రాచకొండ కుమారస్వామి, వేముల మహేష్, కొలగాని మహేందర్ ఉన్నారు.టీజిఎస్ఆర్టిసి జగిత్యాల డిపో అద్దె బస్సుల యజమానుల సంఘం నూతన కమిటీ బుధవారం మర్యాదపూర్వకంగా జగిత్యాల డిపో మేనేజర్ కె. కల్పన ను కలిసి



పుష్పగుచ్చం అందజేశారు.. ఈ సందర్భంగా అద్దె బస్సుల యజమానుల సంఘం నూతన కమిటీకి డిపో మేనేజర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిటీ పలు రకాల సమస్యలను డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లగా, అద్దె బస్సుల యజమానుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఈ సందర్భంగా డిపో మేనేజర్ కె. కల్పన తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల డిపో అధ్యక్షులు మంత్రి వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి చుక్క వేణుగోపాల్, ఉపాధ్యక్షులు శీలం సంతోష్ కుమార్, సంయుక్త కార్యదర్శి కాసం శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి వాల్గొండ సురేష్, జిల్లా అధ్యక్షులు మాదాడి సుధాకర్ రావు, డిపో కార్యవర్గ సభ్యులు ముకుందు కొమురయ్య, రాచకొండ కుమారస్వామి, వేముల మహేష్, కొలగాని మహేందర్ ఉన్నారు.

# సిర్గాపూర్ లో నూతన అశుపత్రి భవనాన్ని సందర్శించిన డి ఎమ్ ఎచ్ ఓ డా గాయత్రి దేవి





సంగా రెడ్డి నారాయణ ఖేడ్ నియోజకవర్గ ప్రతినిధి జులై 23 (నిజం చెపుతాం )నారాయణ ఖేడ్ నియోజకవర్గం లోని సిర్గాపూర్ లో నూతనంగా నిర్మించబడిన ప్రభుత్వ వైద్యశాల భవనానీ బుధవారం నాడు జిల్లా వైద్య అధికారి డా గాయత్రి దేవి సందర్శించారు ఈ సందర్భంగా భవనం తిరిగి అక్కడి గదులు వసతులు చూశి సిబ్బంది తో మాట్లాడటం జరిగింది ఈ బుధవారం జిల్లా మంత్రి దామోదర్ రాజానర్సింహా గారు ప్రారంభ కార్యక్రమం అనివార్యకారణాల వల్ల వాయిదా పడిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమం లో వైద్యులు డా హరని. ప్రతిబా.ఎచ్ ఏ రాంచేందర్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్





జగిత్యాల, జూలై 23 (నిజం చెపుతాంబుధవారం రోజున జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఓపి సేవలు, ఐపీ సేవలు రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్ ఐపీ రికార్డ్స్ మెడికల్ ఫార్మసి ఫీవర్ రిజిస్టర్ పరిశీలించి డాక్టర్లు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలో వైద్య సేవలను గురించి నేరుగా పేషెంట్లను అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి డాక్టర్లు సమయ పాలన పాటించాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్. రోజుకు ఎన్ని ఓ.పి.లను చూస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. రోగులకు డైట్ ఫుడ్ అందించాలి పాలు ఇడ్లీ బ్రెడ్ ఫ్రూట్స్ పోషక ఆహార పదార్థాలు అందించాల వర్షాకాలం సీజనల్ వ్యాధులు పై అప్రమత్తంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు డెంగ్యూ మలేరియా అవసరమైన మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలి ఆరోగ్య కేంద్రంలో ఆవరణంలో పేషంట్ల గదులలో శుభ్రంగా ఉండేలా చూడాలి పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని చుట్టుపక్కల ఖాళీ ప్లేస్ ఆవరణంలో పిచ్చి మొక్కలు ముండ్ల చెట్లు తొలగించి వెంటనే పండ్ల చెట్టును జామ నీ మాదా నిమ్మ సంబంధిత అధికారులకు సూచించారుకలెక్టర్ వెంట డి ఎం హెచ్ ఓ డాక్టర్ ప్రమోద్ కుమార్, ఇబ్రహీంపట్నం మండల్ తహసిల్దార్ ప్రసాద్, ఎంపీడీవో మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ూ

# మైనార్టీ గురుకుల కళాశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు కార్యక్రమం







హుజూర్ నగర్ జులై 23 నిజం చెపుతాం న్యూస్ సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణ చౌహన్ బాలికలు బలహీనులమని భావించకూడదు ఆడవారిగా పుట్టినందున తాము అన్ని రకాలుగా మగవారి కంటే బలహీనులమని బాలికలు భావించవద్దని మానసికంగా శారీరకంగా తాము అతి ధైర్యవంతులమనే భావన పెంపొందించుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణ చౌహాన్ బాలికలకు పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక మైనారిటీ గురుకుల పాఠశాలలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. పదవ తరగతి ఇంటర్మీడియట్ చదివే విద్యార్థినుల వయస్సు కీలకమైనదని ఈ వయసులో తీసుకునే నిర్ణయాలు జీవితాన్ని ప్రభావితం చేస్తాయన్నారు. తమ పట్ల ఎవరైనా అనుచితంగా ప్రవర్తిస్తే వారిని ధైర్యంతో ప్రతిఘటించడంతోపాటు విషయాన్ని వెంటనే కుటుంబ పెద్దలకు తెలియపరచాలని మౌనం దాల్చటం సరికాదన్నారు. బాలికలకు మాయమాటలు చెప్పి లోపర్చుకోవడానికి కొంతమంది దుష్టులు టక్కు టమారా విద్యలు ప్రదర్శిస్తారని వారి మాయలో పడవద్దు అన్నారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మారుతి ప్రసాద్ మాట్లాడుతూ లింగ వివక్ష ఉండేదని ప్రస్తుతం అది నేరమన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 53 ప్రకారం కుల మత ప్రాంత పరమైన వివక్ష చూపకూడదన్నారు. అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా సరీన మాట్లాడుతూ బాలికలకు ఉచిత విద్య రాజ్యాంగం కల్పించిన హక్కు అన్నారు. సైబర్ క్రైమ్ నేరాల నుండి బాలికలు దూరం గా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధికార ప్రతినిధి కాల్వ శ్రీనివాసరావు, ఏజీపీ బానోతు సురేష్ కుమార్, కోశాధికారి ఉప్పల గోపాలకృష్ణమూర్తి, కళాశాల ప్రిన్సిపల్ రెహానా బేగం, న్యాయవాదులు సైదా హుస్సేన్ఉదారి యాదగిరి బుడిగ నరేష్, న్యాయశాఖ పోలీస్, సిబ్బంది పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# బొగత జలపాతం తాత్కాలిక మూసివేత...

తెలంగాణలోని ప్రముఖ బొగత జలపాతాన్ని తాత్కాలికంగా మూసివేయాలని తెలంగాణ అటవీ శాఖ నిర్ణయించింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నందున, ములుగు జిల్లాలోని వాజేడు వద్ద ఉన్న బొగత జలపాతం ఉప్పొంగి ప్రవహిస్తోంది. పర్యాటకుల భద్రతను దృష్టిలో ఉంచుకొని అటవీ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నెల 26వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. తదుపరి ఆదేశాలు జారీ చేసే వరకు జలపాతం మూసి ఉంటుందని ములుగు జిల్లా అటవీ అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బొగత జలపాతం ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో అధికారులు ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు.

# కేంద్రం త్వరగా బీసీ రిజర్వేషన్ల బిల్లును ఆమోదిస్తే ఎన్నికలు నిర్వహిస్తాం: రేవంత్ రెడ్డి

ఉత్తరప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్రలలో ముస్లిం రిజర్వేషన్లను తొలగించాకే బీజేపీ నేతలు తెలంగాణ గురించి మాట్లాడాలని డిమాండ్ చేశారు. కులగణన సర్వేలో వ్యక్తుల వ్యక్తిగత అభిప్రాయాలను పేర్కొనలేదని అన్నారు. తమకు ఏ కులం లేదని 3.99 శాతం మంది చెప్పారని ముఖ్యమంత్రి అన్నారు. కులగణన సర్వే డేటాను ఆయా పార్టీల ముందు, అసెంబ్లీలో పెడతామని అన్నారు. తాము కల్పించే రిజర్వేషన్లలో మత ప్రస్తావన లేదని స్పష్టం చేశారు.పది శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో 50 శాతం నిబంధన దాటిపోయిందని రేవంత్ రెడ్డి తెలిపారు. ఈబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు అడ్డురాని నిబంధనలు బీసీ రిజర్వేషన్లకు అడ్డు వస్తున్నాయా? అని ధ్వజమెత్తారు. కేంద్ర పదవుల్లోనూ బీసీలకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. గతంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బీసీని తొలగించారని, ఇప్పటికే దత్తాత్రేయను గవర్నర్ పదవి నుంచి తొలగించారని ఆయన అన్నారు. దత్తాత్రేయకు ఉపరాష్ట్రపతి పదవి ఇవ్వాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు.

# చైనా పౌరులకు మళ్లీ పర్యాటక వీసాలు జారీ

గాల్వన్ వద్ద 2020లో జరిగిన సరిహద్దు ఘర్షణల తర్వాత చైనా పౌరులకు పర్యాటక వీసాలను భారత్ నిలిపివేయడం తెలిసిందే. అయితే, గత కొంతకాలంగా చైనా వైఖరిలో మార్పు వచ్చింది. భారత్–చైనా మధ్య పలు చర్చలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. ఈ నేపథ్యంలో, కీలక పరిణామం చోటుచేసుకుంది. చైనా పర్యాటకులకు తిరిగి వీసాలు మంజూరు చేయాలని భారత్ నిర్ణయించింది. ఈ నిర్ణయం జూలై 24 నుంచి అమలులోకి వస్తుందని చైనాలోని భారత రాయబార కార్యాలయం ప్రకటించింది. సరిహద్దు వివాదాలు, వాణిజ్య ఉద్రిక్తతల కారణంగా దెబ్బతిన్న సంబంధాలను మెరుగుపరచడం దీని లక్ష్యం. గాల్వాన్ ఘర్షణల తర్వాత భారత్ చైనా పెట్టుబడులు, యాప్‌లపై ఆంక్షలు విధించిన నేపథ్యంలో ఏర్పడిన దౌత్యపరమైన స్తంభన తర్వాత ఈ నిర్ణయం వెలువడింది. 2022లో భారతీయ విద్యార్థులకు, వ్యాపార యాత్రికులకు చైనా వీసాలను తిరిగి ప్రారంభించినప్పటికీ, భారత్ మాత్రం చైనా పౌరులకు పర్యాటక వీసాల జారీని ఇప్పటివరకు నిలిపి ఉంచింది.తాజాగా, భారత్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని చైనా స్వాగతించింది. చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి మాట్లాడుతూ, నిరంతర చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రధాని మోదీ, అధ్యక్షుడు జిన్‌పింగ్ మధ్య జరిగిన ఉన్నత స్థాయి సమావేశాలతో దౌత్యపరమైన వాతావరణం మెరుగుపడుతున్న సంకేతాలు ఉన్నప్పటికీ... 3,800 కిలోమీటర్ల వివాదాస్పద సరిహద్దు సమస్య ఇంకా పరిష్కారం కాలేదు. ఇరుదేశాల సంబంధాలు పూర్తిస్థాయిలో సాధారణ స్థితికి రావాలంటే.... సైనిక ప్రతిష్టంభనను పరిష్కరించడం, వాణిజ్య ఆంక్షలను ఎత్తివేయడం అవసరమని భారత విదేశాంగ మంత్రి నొక్కి చెప్పారు.ం

# ఆ పేరుతో దేశమే లేదు.. భారత్‌లో ఎంబసీ ఏర్పాటు చేసి జాబ్ రాకెట్ నడిపిన వ్యక్తి అరెస్టు

భూమిపై లేని (గుర్తింపు) ఒక దేశానికి ఎంబసీని ఏర్పాటు చేసి ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడుతున్న వ్యక్తిని ఉత్తరప్రదేశ్ పోలీసులు అరెస్టు చేశారు. హర్షవర్ధన్ జైన్ అనే వ్యక్తి ఢిల్లీ ఎన్‌సీఆర్‌కు సమీపంలోని ఘజియాబాద్‌లో పోలీసులకు చిక్కాడు. ఘజియాబాద్‌లో ఒక విలాసవంతమైన రెండతస్తుల భవనాన్ని అద్దెకు తీసుకుని, వెస్ట్‌ఆర్కిటికా పేరుతో దౌత్య కార్యాలయాన్ని నడుపుతున్నాడువెస్ట్‌ఆర్కిటికా అనేది అంటార్కిటికాలోని ఒక ప్రాంతం. ఒక యూఎస్ నౌకాదళ అధికారి దానిని దేశంగా ప్రకటించుకున్నప్పటికీ, దీనికి ఎలాంటి అంతర్జాతీయ గుర్తింపు లేదు. అక్కడ ఎవరూ నివసించరు. అలాంటి ప్రాంతం పేరుతో హర్షవర్ధన్ జైన్ విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని యువతను నమ్మించి జాబ్ రాకెట్ నడుపుతున్నాడు.ఎవరికీ అనుమానం రాకుండా ఖరీదైన కార్లపై ఎంబసీ స్టిక్కర్లు, దౌత్య పాస్‌పోర్టులు, విదేశీ కరెన్సీ, దేశంలోని ప్రముఖ నేతలతో దిగిన నకిలీ ఫొటోలను ఉపయోగించాడు. అంతేకాకుండా, అతను మనీలాండరింగ్ కార్యకలాపాలకు కూడా పాల్పడుతున్నట్లు పోలీసులు గుర్తించారు.వెస్ట్‌ఆర్కిటికాలో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మించేందుకు రాష్ట్రపతి, ప్రధానమంత్రి, ఇతర ప్రముఖ నేతలతో దిగిన నకిలీ ఫొటోలను ఆ భవనంలో ఏర్పాటు చేశాడు.

# యాదగిరిగుట్ట హుండీ ఆదాయం రూ. 2,45,48,023

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో హుండీ ఆదాయాన్ని లెక్కించారు. గత 41 రోజులుగా భక్తులు సమర్పించిన నగదు, నగల కానుకలను బుధవారం ఆలయ సిబ్బంది లెక్కించారు. రూ. 2,45,48,023 నగదు సమకూరినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి వెంకట్రావు వెల్లడించారు. దీంతో పాటు 38 గ్రాముల బంగారం, 2,800 గ్రాముల వెండి, వివిధ దేశాల కరెన్సీలు హుండీ ఆదాయం ద్వారా సమకూరినట్లు తెలిపారు.

# తెలంగాణలో మూడు రోజులు భారీ వర్షాలు..

బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ద్రోణి రేపటికి అల్పపీడనంగా మారే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఉపరితల ద్రోణి ప్రభావంతో తెలంగాణలో మరో మూడురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది

# రైతులు తమ పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించు కోవాలి...

**- చికిత్స కన్నా నివారణ మిన్న.**
**- కంగ్టి మండల పశు వైద్యాధి కారి డాక్టర్ సయ్యద్ ముస్తాక్**



సంగా రెడ్డి నారాయణ ఖేడ్ నియోజకవర్గ ప్రతి నిధి జులై 23(నిజం చెపుతాం )నారాయణ ఖేడ్ నియోజకవర్గం లోని కంగ్టి మండల కేంద్రం లో బుధవారం నాడు పశు వైద్య శిభిరం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా గ్రామం లోని పశువులకు జబ్బ వాపు. గొంతు వాపు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరిగిందని మండల వైద్యులు డా ముస్తాక్ అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామ లలో ఈ శిభిరాలు నిర్వహించడం జరుగుతుందని.వర్షా కాలంలో పచ్చి చిగురు మేత మేయడం వలన ఈ రోగాలు వస్తాయి కావున. ముందస్తు గా నివారణ టీకాలు వేయించాలని అన్నారు. అంతే కాకుండ ఇటీవల పశువుల కు చర్మ వ్యాది వస్తుందని ఆలాంటి లక్షణాలు కనిపిస్తే. మాకు గాని. స్థానిక గోపాల మిత్రకు గాని సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో 180 పశువులకు వ్యాధినిరోదక టీకాలు 34 దూడలకు నట్టల నివారణ మందులు. 9 పశువులకు సాధారణ చికిత్సలు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆయన తో పాటు గోపాల మిత్రలు. జాదవ్ మోహన్. షేక్ మోహినొద్దీన్. గ్రామ పెద్దలు పాడి రైతులు పాల్గొన్నారు

# భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వైరా నియోజకవర్గ ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

**- వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం**



జూలై 23, నిజం చెపుతాం న్యూస్ వైరా ప్రతినిధి భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ వైరా నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారుగత మూడు రోజులుగా నియోజకవర్గంలో కురుస్తున్న భారీ వర్షాలు,రాబోయే మూడు రోజుల్లో మరింత అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్న నేపథ్యంలో నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ సంబంధిత అధికారులకు, సిబ్బందికి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు వర్షాల వల్ల ఎటువంటి ఆస్తి నష్టం,ప్రాణ నష్టం సంభవించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటికి రావద్దని కోరారుఏదైనా సమస్య తలెత్తితే తక్షణమే మండలంలోని ఎంపీడీవోలను సంప్రదించాలని ప్రజలకు సూచించారు పంచాయతీ కార్యదర్శుల ద్వారా ప్రజలను అప్రమత్తం చేసేందుకు,అవసరమైన చర్యలు తీసుకునేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు ప్రజలందరూ తమవంతు సహకారం అందించి,ప్రభుత్వ సూచనలను పాటించి నియోజకవర్గ ప్రజలంతా క్షేమంగా ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

# ఇందిరా మహిళా శక్తి విజయోత్సవ సంబరాలు





**- రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన ఎమ్మెల్యే పి.సంజీవరెడ్డి**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జులై 23(నిజం చెపుతాం) నారాయణఖేడ్ :పట్టణంలో బుధవారం రోజు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశంలో భాగంగా మహిళాలకు వడ్డీ లేని రుణాలను ఇచ్చిన సందర్భంగా ఇందిరా మహిళా శక్తి విజయోత్సవాలు, నిరుపేదలకు కడుపునిండా అన్నం పెట్టాలన్న లక్ష్యంతో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ◈ స్వయం సహాయక సంఘాలకు మొదటి ఏడాదిలో 21000 కోట్ల వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని పాఠశాలలు క్యాంటీన్లు స్కూల్ యూనిఫాంలో తయారీ వంటి ప్రభుత్వ పనులు మహిళలకు అప్పగిస్తూ వారికి ఉపాధి కల్పిస్తున్నామని వారు అన్నారు. ◈ మహిళా సంఘాల అభివృద్ధి ద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని ఈ రుణాలు వారి కుటుంబాలలో కొత్త జీవనోపాధికి మార్గం వేస్తాయి, స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు వారి జీవితాలలో భారీ మార్పులు తీసుకువస్తాయని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని ఇదే మా ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని వారు అన్నారు ◈ గడిచిన బిఆర్ఎస్ 10 సంవత్సరాల కాలంలో ఏ ఒక్కరికి కూడా ఒక్క రేషన్ కార్డును ఇచ్చిన పాపాన పోలేదని పెళ్లయిన 10 సంవత్సరాలు గడిచిన పిల్లలు పుట్టి పెద్దగైన కూడా వారికి రేషన్ కార్డు గత ప్రభుత్వం ఇవ్వలేదని ◈ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందిస్తాం అన్న మాట ప్రకారము ఇచ్చిన మాటను నిలబెట్టుకునే ఉద్దేశంలో భాగంగా అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందిస్తున్నామని వారికి త్వరలోనే రేషన్ బియ్యాన్ని కూడా అందిస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారూ. ◈ నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణం లో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం అని పట్టణం లో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడోద్దనే ఉద్దేశంతో బాగంగా పట్టణం చుట్టూ లింకు రోడ్డులను కలిపే రింగు రోడ్డు ను ప్రారంభిస్తున్నాం అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు నారాయణఖేడ్ ఆర్డీఓ అశోక్ చక్రవర్తి,మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, తదితర ఉన్నతాధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగాఅమ్మవారికి.ఆషాడ మాసం బోనాలు





**- ఊట్లపల్లి ఆలయ కమిటీ చైర్మన్ దాసరి రాంబాబు ఆధ్వర్యంలో శ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి కి చీరా సారీ అందించారు**

( నిజం న్యూస్ )అశ్వారావుపేట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం ఊట్లపల్లి గ్రామంలో శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి అమ్మవారికి ఆషాడ మాసం సందర్భంగా బోనాలు చీర సారీ నైవేద్యాలతో గ్రామంలోని పెద్దలు మహిళలు పిల్లలు సమక్షంలో సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ దాసరి రాంబాబు. మాట్లాడుతూ.కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా పేరొందిన శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి అమ్మవారికి బోనాల జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి.అమ్మవారిని దర్శించుకుని బోనాలు. పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అమ్మకృపతో మండలంలోని. ప్రజలందరూ.సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని. ఆకాంక్షిస్తున్నామన్నారు. ఊట్లపల్లి గ్రామ పెద్దలు.ప్రజల సహకారంతో.బోనాల జాతర మహోత్సవాలు కనుల పండుగ జరిగాయన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని. అమ్మవారి సేవలో తరించడం చాలా ఆనందంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో. గ్రామ పెద్దలు ప్రజలు. యువకులు.పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేసిన వాకిటి అనంతరెడ్డి



వలిగొండ జూలై 23 (నిజం చెపుతాం) మండల పరిధిలోని అరూరు గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన నల్ల సాయిలు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి మృతుని కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంత రెడ్డి బుధవారం నాడు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ, మాజీ ఉప సర్పంచ్ సుక్క ముత్యాలు, మచ్చగిరి గుట్ట డైరెక్టర్ కోడితల కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మహిపాల్ రెడ్డి, పోలపాక నరసింహ, సెవధల్ ఉపాధ్యక్షుడు కోపుల బాలరాజు, పాల సంఘం డైరెక్టరులు రెబస్ సత్తయ్య, దామెర అంజయ్య, జినుకల మల్లేష్, మర్రి ముత్యాలు, చిలకమర్రి శ్రీనివాస్ చారి, సతిరెడ్డి, జినుకల బాలరాజు, బాలనరసింహ, బత్తిని వెంకట్, ఆకుల మచ్చగిరి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తాలి పేరు ప్రాజెక్టుకు.. చేరిన వరద నీరు..





**-15 గేట్లు మూడు అడుగుల మేర ఎత్తివేత.. 30. వేల క్యూసెక్కుల.. నీరు విడుదల..**

చర్ల జూలై 23 (నిజం చెపుతాం) మండల పరిధిలోని పెద్ద మెడిసి లేరు మధ్యతరహా ప్రాజెక్టు రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చతీష్ గడ్ రాష్ట్రంలోని వాగులు వంకలు పొంగి పొరలి ప్రాజెక్టు భారీ వరద నీరు చేరుకుంది. దీంతో ప్రాజెక్టు అధికారులు అప్రమత్తమై ప్రాజెక్టు 15 గేట్లు మూడు అడుగుల మేర ఎత్తివేసి 30 వేల క్యూసెక్కుల నీరు దిగువ ప్రాంతానికి వదిలివేశారు ఎగువ నుంచి ఇంకా 30 వేల క్యూసె క్కుల నీరు ఎగువ ప్రాంతాల నుంచి ప్రాజెక్టుకు విడుదల అవుతున్నట్లు ఏ ఈ సంపత్ బాబు తెలిపారు. ఇదిలా ఉండగా రైతన్నలు దిక్కులు దున్ని వరినారులు వేతకు వచ్చిన సమయములో నీరు లేక వరుణుడి కోసం ఆకాశం వంక ఎదురుచూస్తున్న తరుణంలో మంగళవారం రాత్రి నుండి బుధవారం ఉదయం వరకు కురిసిన భారీ వర్షానికి ఎక్కడ చూసినా వరద ఏరులై పారింది దీంతో వర్షాధారపు పొలాలకు నీరు చేరుకుంది. రైతుల కళ్ళల్లో ఆనందం వ్యక్తం అవుతోంది. –వెంకటాపురం చర్లకు రాకపోకలు బంద్.. మంగళవారం రాత్రి నుండి బుధవారం ఉదయం వరకు కురిసిన భార్య వర్షానికి యాకన్న గూడెం సమీప రాళ్లవాగు వంతెన నిర్మాణంలో ఉన్నందున తాత్కాలికంగా వేసిన రహదారి వరద ఉద్రిక్తకు కొట్టుకుపోయింది దీంతో వెంకటాపురం చర్లకు రాకపోకలు నిలిచి పోయాయి దీంతో వెంకటాపురం సిఐ కుమార్.ఎస్ఐ తిరుపతిరావు సిబ్బందితో అక్కడికి చేరుకొని ప్రయాణికులు వాగులో దిగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు. రాకపోకలు నిలిచిపోయినందున భద్రాచలం వెళ్లే ప్రయాణికులు ఏటూరు నగరం మీద నుండి వెళ్లాలని తెలిపారు.

# రాష్ట్ర ట్రాఫిక్ డిసిపి ని మర్యాదపూర్వకంగా కలిసిన రావెళ్ళ కృష్ణారావు మరియు బెల్లం వాసు

పాలేరు, జూలై 23 ( నిజం చెపుతాం న్యూస్ ) ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం మోటాపురం గ్రామాని కి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావెళ్ళ కృష్ణారావు మరియు మోటాపురం గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వాసు తో కలిసి బుధవారం హైదరాబాదులో రాష్ట్ర ట్రాఫిక్ డిసిపి తేజావత్ రామదాసును మర్యాదపూర్వకంగా కలిసి శాలువా బహుకరించి బొకే అందజేశారు. ఈ సందర్భంగా రావెళ్ళ కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు మెరుగైన చర్యలు తీసుకోవాలని డిసిపి ని కోరారు. డీసీపీని కలవడం ఎంతో ఆనందంగా ఉందని వారు పేర్కొన్నారు.



# ఏఐవైఎఫ్,ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

**- విద్యారంగంపై రాష్ట్ర ప్రభుత్వానిది సవతి తల్లి ప్రేమ**
**- ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు కాంపల్లి కళ్యాణ్, డిండి మండల కార్యదర్శి ఆర్కపల్లి మహేష్**



డిండి జులై 23 నిజంచెపుతాం :తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు,జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని,రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ నేడు డిండి మండలమునందు గల ప్రభుత్వ ప్రయివేట్ పాఠశాలలు, కళాశాలకు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర వ్యాపిత పాఠశాలు, జూనియర్ కళాశాలల బంద్ విజయవంతం అయిందని, కానీ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇప్పటికీ విద్యారంగంపై సవతి తల్లి ప్రేమను కనబరుస్తూ విద్యార్థులను మోసం చేస్తున్నదని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్,అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) డివిజన్ అధ్యక్షులు సురిగి వినయ్ కుమార్ లు ఆరోపించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్,ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు సురిగి వినయ్ కుమార్ లు సంయుక్తంగా మాట్లాడుతూ ప్రైవేట్,కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని అనేక సంవత్సరాలుగా విద్యార్థి, యువజన సంఘాలు పోరాటాలు చేస్తున్నా పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రి లేకపోకడం వల్లనే విద్యారంగం కుంటుపడిందని, దీనికి ప్రధాన కారణం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవివేకమని వారు ఆరోపించారు.అదే విధంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ,ఎంఇఓ, డీఈఓ, తదితర పోస్టులను భర్తీ చేయాలని, ఇంటర్మీడియట్ కళాశాలల్లో అవినీతిని, గుర్తింపు లేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వ ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న బోజన పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న 8వేల కోట్ల రూపాయల విద్యార్థుల ఉపకార వేతన బకాయిలను, బోధనా రుసుములను లను విడుదల చేయాలని,రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించి,నిధులు కేటాయించాలని, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చేయాలని, విద్యార్థులకు ఆర్టీసీ బస్సులో ఉచిత బస్ పాస్ సౌకర్యాన్ని కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం నిర్దిష్ట ఉద్యోగ క్యాలెండర్ ను విడుదల చేయాలని, నిరుద్యోగ భృతి ఇవ్వాలని, యూత్ డిక్లరేషన్ ను ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏఐవైఎఫ్ డిండి మండల అధ్యక్షులు ఎలిమినేటి నరేష్,గోవర్ధన్,బన్నీ చరణ్,అరుణ్,ఎస్ రాజు శ్వేతా, మహమ్మద్ ఆదిల్,ఎన్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

# పదేళ్ల లో ఒక్క రేషన్ కార్డు రాలేదు



- ఉప ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే సంక్షేమ పథకాలు అందించారు
- పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తుంటే బిఆర్ఎస్ ఓర్వలేక పోతుంది
- నాడు వైఎస్ హయాంలో కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు ఇచ్చింది.. మళ్లీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు ఇస్తున్నాం
- గత ప్రభుత్వం ఇచ్చిన దొడ్డు బియ్యం దళారుల చేతిలోకి వెళ్తే...కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న సన్న బియ్యం ప్రతి పేదవాడి కంచంలో మెతుకైంది
- కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం, పేదల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తుంది
- కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

మునుగోడు జులై 23 (నిజం న్యూస్): మునుగోడు నియోజకవర్గ కేంద్రంలో ని అధికారిక క్యాంపు కార్యాలయంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం లో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తో కలిసి పాల్గొన్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు మండల పరిధిలో ని లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను స్వయంగా అందచేసిన రాజ్ గోపాల్ రెడ్డి మునుగోడు మండల వ్యాప్తంగా 1828 నూతన రేషన్ కార్డులు మంజూరు.కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూఇళ్ల పట్టాల పంపిణీ నూతన రేషన్ కార్డు పంపిణీ ఇంటి(క్యాంపు కార్యాలయం) నుండే చేయడం సంతోషంపదేళ్లలో ఒక్క రేషన్ కార్డు రాలేదు కేవలం ఉప ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే సంక్షేమ పథకాలు అందించారు. పేదలకు అండగా ఉండడానికి ప్రతిక్షణం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తుంటే టిఆర్ఎస్ ఓర్వలేక పోతుంది గత ప్రభుత్వం దొడ్డు బియ్యం ఇస్తే వేలకు వేల రూపాయలు దళారుల చేతిలోకి వెళ్లాయి కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న సన్న బియ్యం ప్రతి పేదవాడి కంచంలో మెతుకైంది ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వం, పేదల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి నిబద్ధతతో పనిచేస్తుంది.నాడు వైయస్ హయంలో కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు వచ్చాయి.. నేడు మళ్ళీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు వస్తున్నాయి కాంగ్రెస్ పార్టీ నిజాయితీగా ప్రజలకు సేవ చేస్తూనే ఉంటుందిసంక్షేమ పథకాలు నిజమైన పేదవాళ్లకు వెళ్ళాలి...దళారుల చేతికి వెళ్లొద్దునిబంధనల వల్ల చిన్న చిన్న కారణాలతో నిజమైన పేదలకు ఇందిరమ్మ ఇల్లులు రాలేదు వాటిని సడలించి నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డు ఇవ్వాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది నేను ఎమ్మెల్సీ ఒకటే లక్ష్యంతో పనిచేస్తున్నాం పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం ఎక్కడ కూడా రాజీ పడే ప్రసక్తే లేదుఎమ్మెల్సీ నెలికంటి సత్యం మాట్లాడుతూరేషన్ కార్డు అనేది పేదవాళ్లకు చాలా ముఖ్యమైనదిగత పది సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు కూడా పంపిణీ జరగలేదు కేవలం ఉప ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే సంక్షేమ పథకాలు అందించేది గత ప్రభుత్వం గత ప్రభుత్వాలు సంక్షేమ పథకాలన్నీ కూడా ఉప ఎన్నికలతో ముడిపెట్టేది సంక్షేమ పథకాలు నిష్పక్షపాతంగా లబ్ధిదారులకు అందేలా చూడాలనే అభిప్రాయంతో శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డి గారు ఉన్నారుకులాల కతీతంగా పార్టీలకతీతంగా లబ్ధిదారులకు అందేలా చూడాలని అధికారులకు సూచించారు ఇద్దరమ్మా ఇరుల విషయంలో చాలామంది పేదలు ఇంకా ఎదురుచూస్తున్నారుప్రభుత్వం ముందుకొచ్చి ప్రతి ఒక్క పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి నిరుపేదల విషయంలో ఇందిరమ్మ ఇల్లుల నిబంధనలు సడలించాలిఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి గారు చేస్తున్న ప్రయత్నం సంతోషమైన విషయం...

# ప్రెస్ క్లబ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చామాల మహేందర్ రెడ్డి,గుర్రాల నాగరాజులను సన్మానించిన ప్రభుత్వ విప్ ఐలయ్య

- ప్రజా సమస్యల పరిష్కారంలో మీడియా పాత్ర వెలకట్టలేనిది
- మోటకొండూరు మండల జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తా...

మోటకొండూరు: జూలై 23(నిజం చెపుతాం)మీడియా ఎప్పుడు ప్రజలవైపే ఉండాలని ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు.యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల నూతన ప్రెస్ క్లబ్ ఇటీవలి ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చామల మహేందర్ రెడ్డిని,ప్రధాన కార్యదర్శిని గుర్రాల నాగరాజుని ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శాలువాతో ఘనంగా సన్మానించి నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజా సమస్యల పరిష్కారంలో మీడియా పాత్ర గొప్పదని అన్నారు. మీడియా ప్రజలవైపే ఉండాలన్నారు.ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమం కోసం ఇస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. మండలంలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తానని,ప్రెస్ క్లబ్ కి సహకారం అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శులు పుల్లె నరేష్,కోలా పరుశురాం,ఆర్డిఓ కృష్ణారెడ్డి తహసిల్దార్ నాగదివ్య,ఎంపీఓ చంద్రశేఖర్,హౌసింగ్ ఏఈ రవిచంద్ర,ఎఓ రమాదేవి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యేల్లంల సంజీవరెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్,మాజీ జెడ్పిటిసి కొంతం మోహన్ రెడ్డి, మండల పార్టీ



అధ్యక్షులు గంగాపురం మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథ రాజు,కంకల యెలెందర్,మాజీ మండల పార్టీ అధ్యక్షులు సిరబోయిన మల్లేష్ యాదవ్,మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్,యూత్ ఉప అధ్యక్షుడు జూకంటి మధు,ప్రధాన కార్యదర్శి వంగాల మల్లేశ్,నేనేముంతల సంతోష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో విద్యా సంస్థలు బంద్

- ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ మండల నాయకులు బొల్లగాని అశోక్,బీరకాయ మధు

మోటకొండూరు: జూలై 23(నిజం చెపుతాం)మోటకొండూరు మండల కేంద్రంలో వామపక్షాల విద్యాసంస్థల రాష్ట్ర పిలుపు మేరకు మోటకొండూరు మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పట్టణ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను బందు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ మండల నాయకులు బొల్లగాని అశోక్,బీరకాయ మధు సంయుక్తంగా మాట్లాడుతూ... రాష్ట్రంలో విద్యా సంస్థలపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం విద్యార్థులపై ప్రైవేటు కార్పోరేట్ విద్యా సంస్థల్లో ఫీజులు నియంత్ర చట్టం తీసుకురావాలని ఖాళీ ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలని ఇంటర్మీడియట్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని పెండింగ్ ఉన్న స్కాలర్షిప్లో,ఫీజు రియాల్టీమెంటు నిధులను విడుదల చేయాలని అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలు మౌలిక సదుపాయాలు కల్పించాలని కల్పించి నిధులు ఇవ్వాలని పెండింగ్ మెస్ కార్పొరేషన్ నిధులు విడుదల చేయాలని అద్దె భవన్లో నడుస్తున్న వసతి గృహాలను సొంత భవనాలు నిర్మించాలని విద్యార్థులకు ఆర్టీసీ బస్సులో ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని జూనియర్ ప్రభుత్వ కళాశాలలో ఖాళీగా ఉన్న ప్రిన్సిపాల్ పోస్టులను భర్తీ చేయాలని ఈపి 20 20 తెలంగాణలో అమలు చేయకుండా అసెంబ్లీలోనే తీర్మానం చేయాలని డిమాండ్



చేస్తూ...ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థలు బంద్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ ఏవైఎఫ్ మండల నాయకులు పాల్గొని బందును విజయవంతం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు గొట్టిపాముల సునీల్ కుమార్,ఆలేటి సాయికుమార్,వసవరి శ్రీకాంత్,గాదగాని మణికంఠ,యాదగిరి, జీవికలపల్లి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ,ఏఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థలు బంద్

- పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి
- విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి
- నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి
- జిల్లాలో విద్యారంగంపై జిల్లా కలెక్టర్ అఖిలపక్ష సమావేశం నిర్వహించాలి
- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతి కుమార్





యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:జూలై 23(నిజం చెపుతాం)పెండింగ్ లో ఉన్న ఎనిమిది వేల మూడు వందల వేల కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని,విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని,నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పల శాంతి కుమార్ అన్నారు.బుధవారం రోజున భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎస్ఎఫ్ఐ ఏఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ పిలుపుమేరకు జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి విద్యాసంస్థలను బంద్ నిర్వహించి, ప్రిన్స్ చౌరస్తా వద్ద విద్యార్థులతోటి నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గత ఆరు సంవత్సరాల నుంచి 8300వేల కోట్ల స్కాలర్షిప్లో పెండింగ్లో ఉన్నాయి విడుదల చేయడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు ,నూతనంగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న స్కాలర్షిప్ల విడుదల చేయడంలో చిత్తశుద్ధి కనబడటం లేదు,ఒకవైపు ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల బలపదంహాచేస్తామంటున్న ప్రభుత్వం మరోవైపు ఎలాంటి అనుమతులు లేని ప్రైవేట్ విద్యాసంస్థలను స్థానిక ఎమ్మెల్యేలు ప్రారంభించడం సిగ్గుచేటు అదేవిధంగా జిల్లాలో ప్రవేటు విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజుల దోపిడీ చేస్తున్న అధికారులు చూసి చూడంగానే వివరిస్తున్నారు జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవేటు విద్యాసంస్థలు తొత్తుగా వ్యవహరిస్తున్న పారిపై చర్యలు తీసుకోవాలని అదేవిధంగా ప్ర ప్రభుత్వ పాఠశాలలో కనీసం మౌలిక సదుపాయాలు లేవు,విద్యార్థులకు ఇప్పటివరకు రెండు దుస్తుల, పూర్తిస్థాయిలో పుస్తకాలు ఇవ్వలేదు అదేవిధంగా జిల్లాలో ఉన్నటువంటి సంక్షేమ హాస్టల్లో పూర్తిగా శిథిల వ్యవస్థలో ఉన్నాయి తెలంగాణ విద్యా సంస్థలు అంటేనే గురుకులం చెప్పుకున్న రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల్లో రోజుకు ఫుడ్ పాయిజన్ గురవుతున్న కనీసం అధికారులు పరామర్శించడం లేదు,గురుకులాలకు సొంత భవనాలు లేక అద్దె కొనసాగుతున్నాయి అద్దె భవనాలు కూడా కిరాయికి కట్టలేక యజమానులు తాళాలు వేసే పరిస్థితి ఉన్నది సంక్షేమ హాస్టళ్లకు,గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాలకు బస్ సౌకర్యం కల్పించాలి జిల్లాలో ప్రభుత్వ విద్యా రంగం బలోపేతంపై జిల్లా కలెక్టర్ విద్యార్థి సంఘాల నాయకులతో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని,జిల్లాలో విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని,ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని జిల్లా విద్యాశాఖ అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల రాహుల్ జిల్లా కమిటీ సభ్యులు ఈర్ల కార్తీక్,భవాని శంకర్,సతీష్ ,అభినవ్,అరవింద్,ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు చిప్పలపల్లి బన్నీ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# నియోజక అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యం

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- నందిగామ, కొత్తూర్ మండలాల్లో 3.43 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



షాద్ నగర్ జులై జూలై 23 (నిజం చెపుతాం)బీ నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం నందిగామ మండలంలోని మోత్కుల గూడ గ్రామంలో హెచ్ఎండీఏ నిధులు 1.20 కోట్లతో మోత్కుల గూడ గ్రామం నుంచి కేసారం గ్రామం వరకు బీటీ రోడ్డు,శ్రీనివాసుల గూడ గ్రామంలో హెచ్ఎండీఏ నిధులు 58.0 లక్షలతో శ్రీనివాసుల గూడ గ్రామం నుంచి మస్జిద్ మామిడిపల్లి వరకు సీసీ రోడ్డు, బండోని గూడ గ్రామం నుండి బండోనిగూడ తండా వరకు హెచ్ఎండీఏ నిధులు 1.25 కోట్లతో నిర్మించే బీటీ రోడ్డు నిర్మాణ పనులకు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ శంకుస్థాపన చేశారు. ఆ తరువాత కొత్తూరు మండలంలోని తీగాపూర్ గ్రామంలో 20.0 లక్షల అంచనా వ్యయంతో నిర్మించే డ్వాక్రా భవనం నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ మండల అధ్యక్షులు జంగా నర్సింహులు, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కుమార స్వామి గౌడ్, కొమ్ము కృష్ణ,బండోనిగూడ బుచన్న,నర్సప్ప గూడ మాజీ సర్పంచ్ కృష్ణ,డైరెక్టర్ నర్సింహులు, మల్లేష్,మాజీ ఎంపీటీసీ శేఖర్ గౌడ్,నవాజ్ రెడ్డి,శంకరయ్య, శ్రీశైలం, శివ,నరసింహ, సాములయ్య, మహేందర్,నవీన్ కుమార్ గౌడ్, దర్శన్,రాజలింగం, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆలేరు మండలంలో విద్యా బంద్ విజయవంతం

ఆలేరు జూలై 23 (నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు మేరకు బుధవారం నిర్వహించిన విద్యా బంద్లో భాగంగా ఆలేరు మండలంలో విద్యా బంద్ను విజయవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు కంతి విక్రం మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యా రంగ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలనీ,మెస్ కాస్మొటిక్ ఛార్జీలను పెంచాలనీ,అనేక మంది విద్యార్థులకు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు వెంటనే విడుదల చేయాలన్నారు.నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలనీ,గురుకుల పాఠశాలలకు స్వంత భవనాలు నిర్మించాలి.విద్యార్థులకు ఉచిత బస్ పాస్లు ఇవ్వాలి,ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే బంద్ సందర్భంగా ఆలేరు మండల కార్యదర్శి కాసుల నరేష్ ను ముందస్తు అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు.ఇది అప్రజాస్వామిక చర్యగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జెర్రిపోతుల పవన్ కళ్యాణ్,కంతి సాయికుమార్,పుట్టల రవికుమార్,పుట్టల శ్రీకాంత్,చిలుకు సిద్ధార్థ,ఆడెపు వంశీ,పుట్టల కిషోర్,కాసాజు కరుణాకర్,జనగాం సందీప్,పుట్టల నిశాంత్,మానెగల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# పలహారం బండి ఊరేగింపు వేడుకల లో పాల్గొన్న యలమంచి ఉదయ్ కిరణ్.





శేరిలింగంపల్లి, జులై 23 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయానికి ప్రతీకగా నిలిచిన బోనాల పర్వదినాన్ని పురస్కరించుకొని మియాపూర్ విలేజ్‌లో పలు భక్తి కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. రాచమల్ల కుటుంబ సభ్యులు ఆహ్వానం ను స్వీకరిస్తూ ఘనంగా నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమంలో, మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ, యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ యలమంచి ఉదయ్ కిరణ్ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.అలాగే, ముదిరాజ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమం లో శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ , యలమంచి ఉదయ్ కిరణ్ , మన్నేపల్లి సాంబశివరావు, తాండ్ర రాంచందర్ గౌడ్, దోర్నాల రవికుమార్ గౌడ్, నవీన్ నేత, శరత్, ఎం.ఆర్కే చౌదరి, నాని, వంశీ, వినోద్, ప్రవీణ్, రత్నాచారి, నాగసాయి, తులసి, అభిజీత్, సతీష్, సింహాచలం తదితర యువనాయకుల తో కలిసి ఉత్సాహభరితంగా పాల్గొన్నారు.భక్తి, ఐక్యత మరియు సామూహిక తత్వంతో సాగిన ఈ శోభాయాత్రలు మియాపూర్ ప్రాంతంలో సాంస్కృతిక శోభను పునరుజ్జీ వం పోశాయి. తెలంగాణ పరంపరల గొప్పతనాన్ని ప్రజలకు చాటి చెప్పిన ఈ వేడుకలు విజయవంతంగాముగిశాయి.

# వర్షాకాలం నేపథ్యం లో అంగన్వాడీ కేంద్రాల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలి

తలమడుగు జులై 23 ( నిజం చెపుతాం ప్రతినిధి ): తలమడుగు మండల కేంద్రానికి నూతనంగా వచ్చిన ఎంపీడీఓ శంకర్ ను భారస పార్టీ మహిళా నాయకురాలు కాటిపెల్లి సునీత రెడ్డి ఐసీడీసీ సూపర్వైజర్ విజయ మర్యాద పూర్వకంగా కలసి శాలువా తో సత్కరించారు ఈ సందర్భంగా మండలం లో గల అంగన్వాడీ కేంద్రాల గురించి వాటి పనితీరు గురించి సూపర్వైజర్ విజయ ను అడిగి తెలుసుకున్నారు మండలం ఎన్ని కేంద్రలు ఉన్నాయి వాటి నిర్వహన తీసుకుంటున్న జాగ్రత్తలు గురించి వివరాలు ఆరా తిశారు అంగన్వాడీ కేంద్రాల్లో సిబ్బంది సమయ పాలన పాటించాలని గర్భిణీ పసిపిల్లలకు పట్టిక ప్రకారం ఆహారం అందించాలని వర్షాకాలం నేపథ్యం లో వారికీ కావాల్సిన వైద్య సేవలు అందించే విధంగా చూడాలని త్వరలో నే అంగన్వాడీ



సెంటర్ లను పరిశీలించడం జరుగుతుంది అని వారికీ తెలిపారు వీరి వెంట తలమడుగు అంగన్వాడీ టీచర్స్ రమణ పద్మ ఉన్నారు

# సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెడితే అడ్మిన్ పై కఠిన చర్యలు తప్పవు !!

**- జన్నారం ఎస్సై - గొల్లపెల్లి అనూష**

జన్నారం,జులై 23,(నిజం చెపుతాం న్యూస్) సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని జన్నారం ఎస్సై గొల్లపెల్లి అనూష అన్నారు.సామాజిక మాధ్యమాల ద్వారా విద్వేషపూరిత వ్యాఖ్యలు, రెచ్చగొట్టే పోస్టులు పెట్టకూడదని ఇతరుల మనోభావాలను దెబ్బతీసే విధంగా దుష్ప్రచారం చేసే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. రాజకీయ, కుల, మత, ప్రాంతీయ వివాదాలకు తావు ఇచ్చేలా వ్యవహరించకూడదన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా పోస్టులు, వీడియోలు, ఫోటోలు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసినట్లయితే చర్యలు తీసుకుంటాం అని అన్నారు. వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఇతరులకు హాని కలిగించవద్దని ఏదైనా వర్గాన్ని కించపరచడం, తెలియని సమాచారాన్ని పోస్ట్ చేయడం, షేర్ చేయడం నేరంగా పరిగణింపబడుతుందని అన్నారు.ఒక గ్రూపులో ఇలాంటి పోస్టు షేర్ అయితే ఆ గ్రూపు అడ్మిన్ బాధ్యుడిగా



పరిగణింపబడుతాడని ఇలాంటి చర్యలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. అనుచిత పోస్టులు ఫార్వర్డ్ చేస్తే కేసులు నమోదు చేస్తామని సామాజిక మాధ్యమాలు సమాజానికి మంచిని చేకూర్చే విధంగా ఉపయోగించుకోవాలి కానీ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని తెలియజేశారు.

# విద్య వ్యవస్థలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

**- ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కురుమిద్ద శివ..**

మాడ్గుల జులై 23 (నిజం చెపుతాం):విద్యావ్యవస్థలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ దేశవ్యాప్త బందులో భాగంగా మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాలలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి పాఠశాలల ను మూసి వేయించినట్టు మండల ఎస్ఎఫ్ఐ కార్యదర్శి కురుమిద్ద శివ చెప్పారు.ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యా పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ నిధులను విడుదల చేయాలని,ఎస్సీ,ఎస్టీ బీసీ,మైనార్టీ హాస్టల్ విద్యార్థుల పెండింగ్ కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలని,ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ,ప్రధానోపాధ్యాయ,మండల విద్యాధికారి పోస్టులను భర్తీ చేయాలని ఆయన అన్నారు.అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణ చట్టాన్ని, క్వాలిఫైడ్ ఉపాధ్యాయులచే విద్య




బోధన చేయించాలని, విశాలమైన తరగతి గదిలలో విద్యాబోధన అందించాలని ఆయన డిమాండ్ చేశారు. వీటితోపాటు విద్యావ్యవస్థలో నెలకొన్న తదితర సమస్యలను పరిష్కరించి విద్యావ్యవస్థను బలోపేతం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు శివకుమార్, రోహిత్,కిరణ్ వెంకన్న, వంశీ, భాష, సత్యనారాయణ తదితర పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# నాగారం బంగ్లా గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఐ హాస్పిటల్ సూర్యాపేట వారి సహకారంతో ఉచిత కంటి పరీక్షలు

నాగారం జులై 23.నిజం చెపుతాం నాగారం బంగ్లా గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండల ఎంఆర్ఓ హరి కిషోర్ శర్మ , ఎంపీడీవో మారయ్య , గ్రామ కార్యదర్శి అరుణ్, మరియు లయన్ హాస్పిటల్ ప్రధాన కార్యదర్శి ఉప్పల రాజేంద్రప్రసాద్, ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమం నాగారం బంగ్లా మండల గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. ఇట్టి కార్యక్రమం లయన్స్ క్లబ్ ఆఫ్ స్పందన సూర్యాపేట మరియు సూర్యాపేట జిల్లా సమాచార హక్కు చట్టం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఇట్టి కార్యకమం లో.రాష్ట్ర ఆర్టిఐ కార్యదర్శి ఉన్నం సత్యనారాయణ రావు , జిల్లా అధ్యక్షులు ముకుందా రెడ్డి , తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు కాసర్ల సురేందర్ రెడ్డి , సూర్యాపేట నియోజకవర్గా అధ్యక్షులు దండా వెంకటరెడ్డి , నాగారం మండల కార్యదర్శి ఏసపోయిన గంగయ్య , లయన్స్ క్లబ్ అఫ్ స్పందన సూర్యాపేట అధ్యక్షులు చేరెలా వేణుగోపాల్, సెక్రెటరీ



రేషం రాజుగారు, ట్రెజరర్ బొడ్డు కాటమయ్య (ఫ్లెక్సీ రాజు )గారు, మెంబర్ సముద్రాల మనోహర్ బాబు గారు, విడెం శ్రీనివాస్ గారు,స్వాతి...తదితరులు పాల్గొన్నారు

# సీఎం సహాయ నిధి పేదలకు వరం

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి..**

మాడ్గుల జులై 23 (నిజం చెపు తాం): సీఎం సహాయనిధి పేద ప్రజలకు ఆపద సమయంలో కార్పొరేట్ వైద్యశాలలో చికిత్స చేయించుకోవడానికి కొండంత అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండల పరిధిలోని నల్లచెరువు గ్రామానికి చెందిన కట్ట సతీష్ కు సీఎం సహాయ నిధి నుండి మంజూరైన 60 వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలో హైదరాబాదులో కల్వకుర్తి నియోజకవర్గ నాయకుల మధ్య బుధవారం అందజేసినట్టు నల్లచెరువు గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు వడ్డేపల్లి నవీన్ గౌడ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి



నియోజకవర్గంలోని వివిధ మండలాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మీ, చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ

నేరేడుచర్ల, జూలై 23/నిజం చెపుతాం న్యూస్ :నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిదిలోని 19 మంది లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి మంజూరైన కళ్యాణ లక్ష్మీ, షాదీముభారక్ చెక్కులను బుధవారం స్థానిక రెవిన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సురిగి సైదులు సమక్షంలో పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు , కొణతం చిన్నవెంకటరెడ్డి,నూకల సందీప్ రెడ్డి మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, చెరువు సంఘం చైర్మన్ పేరబోయిన వీరయ్య, మార్కెట్ డైరెక్టర్ మచ్చ శ్రీను, రెవిన్యూ సీనియర్ అసిస్టెంట్ చంద్రావతి మాజీ సర్పంచ్ లు ఆకారపు వెంకటేశ్వర్లు, చింతమళ్ల సైదులు, జంగిలి




వెంకటేశ్వర్లు, నాయకులు పిల్లల మరి హరి బాబు, పోన్నం సుఖేందర్ గౌడ్, , కుంకు మోహన్ రావు, వెంకటేశ్వరావు,శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్, కళ్యాణ్ లక్ష్మీ లబ్ధిదారులు రెవిన్యూ సిబ్బంది

# స్థానిక ఎన్నికల్లో బీజేపీ విజయమే లక్ష్యంగా పని చెయ్యాలి





**- ప్రజల చూపు బీజేపీ వైపు**
**- మండల నూతన కార్యవర్గానికి సన్మానం**

తలమడుగు జులై 23 ( నిజం చెపుతాం ప్రతినిధి ): వచ్చే స్థానిక ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థులు విజయం సాధిస్తారని బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షులు పతంగి బ్రహ్మానందం అన్నారు బుధవారం తలమడుగు మండలంలో పార్టీ కార్యాలయంలో స్థానిక సంస్థల ఎన్నికల వర్క్ షాప్ నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరూ సమన్వయం తో సమిష్టి కృషి చేయడం వలన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధిస్తామని ప్రజల అందరి చూపు బీజేపీ వైపు ఉందని రాష్ట్ర ప్రభుత్వం పాలన లో వైఫల్యం చెందింది అని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ప్రభుత్వ పథకాలు ప్రతీ ఒక్కరికి అవగాహన కల్పించాలని తెలియజేశారు. అలాగే మండల నూతన అధ్యక్షులు గా ఎన్నికైన నక్క ధనుంజయ్ తో పాటు మండల కార్యవర్గాన్ని పార్టీ నాయకులు శ్రేణులు సత్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులూ జ్యోతి రెడ్డి కనపర్తి చంద్రకాంత్ జక్కుల ప్రభాకర్ మోహన్ అగర్వాల్ తలమడుగు మండల అధ్యక్షులు నక్క ధనుంజయ్ ప్రేమేందర్ రెడ్డి దాతాజి కిరణ్ బోనగిరి స్వామి మరియు ముత్యాల దేవన్న ఆడెపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ షాక్ రైతు నగిరి శ్రీను మృతి



**- వ్యవసాయ మోటర్ ఆన్ చేస్తుండగ ఘటన.**

నేరేడుచర్ల, జూలై 23/ నిజం చెపుతాం న్యూస్ : వ్యవసాయ పొలంలోని విద్యుత్ మోటర్ను ఆన్ చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి రైతు మృతి చెందిన ఘటన బుధవారం నేరేడుచర్ల మండలంలో పెంచికల్ దిన్న గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ రవిందర్ తెలిపిన వివరాల ప్రకారం పెంచికల్ దిన్న గ్రామానికి చెందిన నగిరి



శ్రీను (57) తన వ్యవసాయ పొలంలోని నారుమడికి యూరియా చల్లి నీరు పెట్టేందుకు తెల్లవారుజామున లేచి వెళ్లాడు. ఆ సమయంలో వాగుపైన అమర్చి ఉన్న తన విద్యుత్ మోటర్ ఆన్ చేస్తున్న క్రమంలో మోటర్కు విద్యుత్ సరఫరా కావడంతో షాక్ కొట్టి అక్కడిక్కడే మృతి చెందినట్లు తెలిపారు. తన కుమారుడు నగిరి సైదులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని పోస్టుమార్టరం నిమిత్తం హుజూర్నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

# విద్యార్థులకు నోట్బుక్స్, పెన్సిల్స్ పంపిణీ

**- నేరేడుచర్ల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో.**

నేరేడుచర్ల, జూలై 23 /నిజం చెపుతాం న్యూస్:: నేరేడుచర్ల మండలంలోని పులగంబండ తండా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు బుధవారం లయన్స్ క్లబ్ ఆధ్వ్యంలో నోట్బుక్స్, పెన్సిల్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు గుండ్రెడ్డి సైదిరెడ్డి, విశ్వనాధం, సూరిబాబు, ఆదిరెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీదర్, ఉపాధ్యాయులు వరప్రసాద్ తదితరులుపాల్గొన్నారు.



## ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

నేరేడుచర్ల, జూలై 23,/ నిజం చెపుతాం న్యూస్: రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలని, విద్యాశాఖ మంత్రిని త్వరగా నియమించాలని డిమాండ్ చేస్తూ బుధవారం వామ పక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతం అయింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంపైన చవతి తల్లి ప్రేమ చూపకుండా సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, కొమ్రరాజు వెంకట్, పరిక భరత్ తదితరులు పాల్గొన్నారు.




## ఎర్వువుల దుకాణాలు సహకార సంఘం సొసైటీ తనిఖీ చేసిన హుజూర్నగర్ డివిజన్ వ్యవసాయ శాఖ అధికారి రవి

నేరేడుచర్ల, జులై 23/నిజం చెపుతాం న్యూస్: హుజూర్నగర్ డివిజన్ నుంచి సహాయ వ్యవసాయ సంచాలకులు ఎ డీ. ఎ.రవి నేరేడుచర్ల వ్యవసాయ అధికారి షేక్ జావేద్ తో కలిసి బుధవారం నేరేడుచర్ల మండలం లో గల ఎరువుల దుకాణాలను తనిఖీ చేయడం జరిగింది. నేరేడుచర్ల పట్టణంలోని ప్రాథమిక సహకార సంఘం సొసైటీని సందర్శించి యూరియా స్టాక్ రిజిస్టర్ చూశారు పద్మా ఫర్టిలైజర్ షాపు ను తనిఖీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎరువుల డీలర్లు అందరు కూడా నిబంధనలకు లోబడి వ్యాపారం చేయాలని తెలిపారు. అధిక ధరలకు యూరియా అమ్మినట్లు తెలిసినట్లయితే లైసెన్సును రద్దు చేస్తామని, చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు,అదేవిధంగా మండలంలో సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయి కాబట్టి రైతులు ఎవరు కూడా ఆందోళన చెందవద్దని తెలిపారు, దశలవారీగా యూరియా అందుబాటులో ఉంటుంది కాబట్టి ఒకటేసారి రైతులెవరు తీసుకు వెళ్ళవద్దు ఎప్పుడు అవసరం



ఉంటే అప్పుడు యరియాని తీసుకువెళ్లాలని రైతులకు వ్యవసాయ శాఖ హుజూర్నగర్ ఏ డి ఏ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి జావిద్ సహకార సంఘం సిబ్బంది ఫెర్టిలైజర్ షాప్ డీలర్స్ తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ స్టార్ ఎక్సలెన్సి అవార్డును అందుకున్న పేట వాసి అశోక్ మడివాల్.

నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 23 ( నిజం చెపుతాం) జిల్లా కేంద్రం మడి ఏరియా కు చెందిన మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ ఆల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ మాస్టర్ మడివాల్ అశోక్ నేషనల్ స్టార్ ఎక్సలెన్సి అవార్డును అందుకున్నారుబుధవారం విజయవాడ అజిత్ సింగ్ నగర్.లోని గుజ్జల సరళా దేవి కళ్యాణ మంటపంలో వై. వి. కే జాతీయ స్టార్ అవార్డ్ ల ప్రదానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సినీ హీరో భాను చందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సినీ హీరో భాను చందర్ మాట్లాడుతూ మన దేశంలో ఏడు రాష్ట్రాల్లో మార్షల్ ఆర్ట్స్ తో పాటు నృత్యం,యోగా,సంఘసేవ,భరత నాట్యం, కరాటే ఇలా విశేష ప్రతిభ కలిగిన వారికి అవార్డులు ఇవ్వడానికి వై వి కే వారు సర్వే నిర్వహించారని తెలిపారు.మార్షల్ ఆర్ట్స్ నేర్చుకునే వారికి క్రమ శిక్షణతో పాటు సామాజిక స్పృహ అలవడుతుందని అన్నారు. ఇలాంటి వారు ఎల్లప్పుడూ సమాజానికి ఉపయోగపడే విధంగా సేవలను చేయడానికి ఆసక్తి చూపుతారని పేర్కొన్నారు.అందులో




భాగంగా నారాయణపేట జిల్లాకేంద్రానికి చెందిన. కరాటే మాస్టర్ మడివాల్ అశోక మాస్టర్ కు నేషనల్ స్టార్ ఎక్సలెన్సి అవార్డును, శివాజీ మహారాజ్ ప్రతిమతో కూడిన బొమ్మను, ప్రశంశా పత్రాన్ని సినీ హీరో భానుచందర్ చేతుల మీదుగా అందుకున్నారు. మార్షల్ ఆర్ట్స్ నేర్చుకునే వారికి క్రమ శిక్షణతో పాటు సామాజిక స్పృహ అలవడుతుందని అన్నారు.

## పదోన్నతి ఉత్సాహంతో పాటు మరింత బాధ్యత పెంచుతుంది. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్.

నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 23 ( నిజం చెపుతాం)ప్రజలకు బాధ్యతాయుతంగా సేవలందిస్తే సమాజంలో పోలీసుల పట్ల గౌరవ మర్యాదలు పెరుగుతాయని జిల్లాఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. పదోన్నతి ఉత్సాహంతో పాటు మరింత బాధ్యత పెంచుతుందని అన్నారు.జిల్లా పోలీసు హెడ్ క్వాటర్స్ లో ఆర్మ్డ్ రిజర్వు విభాగంలో పనిచేస్తున్న ఇద్దరు కానిస్టేబుల్ లకు హెడ్ కానిస్టేబుల్స్ గా పదోన్నతి పొందిన రవి, బాలు నాయక్ లు బుధవారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ను ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీ పదోన్నతి పొందిన హెడ్ కానిస్టేబుల్ లకు పట్టీలు పెట్టీ అభినందనలు తెలిపారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పదోన్నతి ఉత్సాహంతో పాటు మరింత బాధ్యత పెంచుతుందని తెలిపారు. విధి నిర్వహణలో తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎస్పీ




సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి రియాజ్ హూల్ హాక్, ఆర్ ఐ. నరసింహ పాల్గొన్నారు.

## ఏపీకే ఫైల్స్, తెలియని వెబ్సైట్లతో జాగ్రత్తగా ఉండాలి

**- జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్.**

నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 23 ( నిజం చెపుతాం ప్రస్తుత సమాజంలో సైబర్ నేరగాళ్లు నూతన పద్ధతులను ఉపయోగించి ప్రజలను మోసగిస్తున్నరని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అప్రమత్తతతోనే సైబర్ నేరాలను అడ్డుకోగలమని, ప్రస్తుతం సమాజంలో ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్లు, స్టాక్ మార్కెటింగ్ అంటూ లాభాలు చూపిస్తామంటూ ప్రైవేటు వ్యక్తులు చేస్తున్న మోసాలు సామాన్య ప్రజలకు తెలియాలని అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అదేవిధంగా వాట్సాప్, టెలిగ్రామ్, సోషల్ మీడియాలలో ఏపీకే ఫైల్స్ రావడం వాటి ద్వారా మొబైల్ కంట్రోల్ సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లే అవకాశం ఉందని వాటిని అడ్డుకోవడానికి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఒకవేళ మోసగాళ్ల చేత మోసపోయినట్లయితే వెంటనే గోల్డెన్ హవర్ లో జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి లేదా సైబర్ క్రైమ్ వెబ్సైట్ నందు ఫిర్యాదు చేస్తే మొదటి కర్తవ్యం గా వ్యవహరిస్తుందని తెలిపారు. ముఖ్యంగా సైబర్ క్రైమ్ నేరస్తులు వినియోగిస్తున్న నూతన పద్ధతులు ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్, లోన్ ఫ్రాడ్,




యూపీఐ ఫ్రాడ్, ఏపీకే ఫైల్స్, నకిలీ వెబ్సైట్లు, స్టాక్ మార్కెట్ ఫ్రాడ్ లాంటిది జరుగుతున్న నేపథ్యంలో ప్రజలందరూ ముఖ్యంగా యువత మాయమాటలకు నమ్మి మోసపోకుండా ఉండాలని తెలిపారు.జిల్లా పరిధిలో ప్రజలకు సైబర్ నేరాల పైన విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు ఎస్పీ సూచించారు.

## టీజీఎస్ఆర్టిసి నారాయణపేట 200 కోట్ల మహిళా ప్రయాణాలపై విజయోత్సవ సభ

నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 23 ( నిజం చెపుతాం)నారాయణపేటలో టీజీఎస్ఆర్టిసి 200 కోట్ల ఉచిత మహిళా ప్రయాణికుల విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికరెడ్డి నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ డిపో మేనేజర్ మరియు కాంగ్రెస్ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు మహిళలు ఉచిత బస్సు ప్రయాణం200 కోట్ల చేరుట గురించి వ్యాసరచన మరియు డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. ప్రతి పాఠశాల నుండి మొదటి మరియు ద్వితీయ బహుమతి పొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ మరియు ఎమ్మెల్యే ఈ ఉచిత




ప్రయాణాల గురించి ఆర్టీసీ సేవలను కొనియాడారుణాలపై విజయోత్సవ సభ

## లిక్విడ్ యూరియానే మేలు...

**- వ్యవసాయ సహాయ సంచాలకులు శోభారాణి...**

మాడ్గుల జులై 23 (నిజం చెపు తాం): గ్రానులర్ యూరియా కంటే లిక్విడ్ యూరియానే మేలు అని అమనగల్ వ్యవసాయ సహాయ సంచాలకులు శోభారాణి అన్నారు. ఈ మేరకు మాడ్గుల మండల కేంద్రంలోని పెద్ద మాడ్గులలో రైతుల పొలాలలో లిక్విడ్ యూరియా పై రైతులకు వ్యవసాయ సహాయ సంచాలకులు అవగాహన కల్పించినట్టు మండల వ్యవసాయ అధికారి అరుణకుమారి చెప్పారు.ఈ సందర్భంగా ఆమె రైతులతో మాట్లాడుతూ గ్రానులర్ యూరియా కంటే లిక్విడ్ యూరియానే త్వరగా మొక్కలోని ఆకులు పీల్చుకొని మొక్క ఏపుగా ఎదుగుతుందని ఆమె రైతులకు సూచించారు. రైతులు గ్రానులర్ యూరియా వాడటం నియంత్రించి లిక్విడ్ యూరియాను వాడి ఖర్చులు తగ్గించుకోవాలని రైతులకు సూచించారు.ఈ



కార్యక్రమంలో గ్రోమోర్ మేనేజర్ రమేష్, రైతులు బత్తుల శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బలుసుల రమేష్, కసిరెడ్డి నర్సిరెడ్డి,నూనె వెంకటయ్య, కడారి శ్రీకాంత్ వీరితోపాటు తదితర రైతులు అధిక సంఖ్యలో ఉన్నారు.

## తాగు నీరు లేక ప్రజల అవస్తలు..

కేశంపేట జూలై 23(నిజం చెపుతాం) కేశంపేట మండల పరిధిలో తొమ్మిదిరేకుళ గ్రామంలో వర్షా కాలంలో కూడా తీరని నీటి కరువు , కేశాంపేట మండల బీజేపీ సీనియర్ నాయకులు కల్వకోలు తిరుపతి మాట్లాడుతూ గ్రామం లో 1వ వార్డ్ లో నీటి సమస్య వలన ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు గ్రామ సెక్రటరీ ని అడిగితే మోటార్ కరాబు అయింది అన్ని 4 రోజుల నుండి అదే మాట చేపడం జరుగుతుంది కనీసం ట్యాంకర్ ఏర్పాటు చేసిన బాగుంటుంది అనికాల్వకొలు తిరుపతి మాట్లాడడం జరిగింది,అయినా ప్రజలకు నీటి సమస్య తీరడం లేదని గ్రా ప్రజలు ఆవేదనా వ్యక్తం చేశారు,ఇకనైనా ప్రజా ప్రతినిధులు మా సమస్యను పరిష్కరించాలని ప్రజల తరపున కాల్వకోలు తిరుపతి కోరారు.



## ఘనంగా బాలింగ్ గౌతమ్ గౌడ్ అద్వర్యంలో అమ్మవారి పలహారం బండి ఊరేగింపు వేడుకలు..

శేరిలింగంపల్లి, జులై 23 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) :- హాఫీజ్ పెట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ అద్వర్యంలో బోనాల పండుగ సందర్భంగా నిర్వహించేఅమ్మవారి పలహారం బండి ఊరేగింపు కార్యక్రమం ఎంతో భక్తిశ్రద్ధలతో,అంగరంగ వైభవంగా, కన్నుల పండుగలా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని అశేషమైన భక్తజనంతో పాటు అభిమానులు,నాయకులు, ప్రముఖుల మధ్య ఎంతో కోలాహలంగా జయప్రదంగా నిర్వహించుకోవడం జరిగింది అని గౌతమ్ తెలియ జేస్తూ ప్రతి ఒక్కరికి మా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ప్రత్యేకంగా పాల్గొన్న పోట్టెలు,నృత్య కళాకారులు,భక్తులు స్థానిక ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా విచ్చేసిన పి ఎ సి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికేపూడి గాంధీ ,మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి,సినీ నటుడు మంచు మనోజ్ ,కార్పొరేటర్లు వి.జగదీశ్వర్ , రాగం నాగేందర్ యాదవ్ , ఉప్పల



పాటి శ్రీకాంత్, సంఘసేవకులు, మిర్యాల రాఘవరావు తదితర ప్రముఖులకు ఈ సందర్భంగా బాలింగ్ గౌతమ్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మీ ఆశీస్సులు,స్నేహం,ప్రోత్సాహం ఇలా ఎప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేత

మాడ్గుల జులై 23 (నిజం చెపుతాం): మండల పరిధిలోని కలకొండ గ్రామంలో జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో చింతపల్లి వెంకటయ్య గౌడ్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు బుక్స్, పెన్నులు అందజేశారు. ఈ సందర్భంగాహొ వెంకయ్య గౌడ్ మాట్లాడుతూ కలకొండ గ్రామ అభివృద్ధికి,పాఠశాలల అభివృద్ధి కొరకై నా వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని అదేవిధంగా కలకొండ గ్రామ ప్రజలందరూ తమ వంతు సాయం చేసి గ్రామ అభివృద్ధిని అత్యున్నతమైన స్థాయిలో నిలపాలని ప్రత్యేకంగా కోరారు.ఈ కార్యక్రమాల్లో,గొర్రె హనుమంత రెడ్డి,గొర్రె రామ్ రెడ్డి,బూరెల సుమన్ గౌడు, బచ్చుమోని మల్లేష్ యాదవ్,చింతపల్లి మల్లేష్ గౌడ్,నరసింహ గౌడ్,డొంకి సాయిలు,డొంకి సైదులు, నాగిల్ల మాసయ్య, మేకల సైదులు,బూరెల శీను, అంబోజు నరసింహ,కావలి బుచ్చయ్య,ఎండి జాంగిర్, ఎండి జాఫర్,తాండ్ర



మల్లేష్,గోరంట్ల వెంకటయ్య, గోరంట్ల సురేష్, డొంకి రాజు, నకేరకంటి యాదయ్య,నకేర కంటి వెంకటయ్య,నాయిని నాగేష్,సముద్రాల వెంకట్ యాదవ్,మహిపాల్, బాలమోని యాదయ్య, తదితరులు పాల్గొన్నారు

# అసెంబ్లీ స్థానాల్లో మైదాన ప్రాంత గిరిజనులకు సిట్లు కేటాయించాలి





## - మాజీ ఎంపీ రవీంద్ర నాయక్

సోమాజిగూడ, జూలై 23 (నిజాం చెప్తాం) : అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో మైదాన ప్రాంత గిరిజనులకు సిట్లు కేటాయించాలని మాజీ ఎంపి రవీంద్ర నాయక్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. తెలంగాణ మైదాన ప్రాంత ఐక్యవేదిక అధ్యక్షులు డా. జగన్ నాయక్ విల్లావత్ అధ్యక్షతన బుధవారం రోజు సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో జరిగిన సమావేశానికి రవీంద్రనాయక్ ముఖ్య అతిథిగా విచ్చేసి, ఆయన మాట్లాడుతూ. మహబూబ్ నగర్, మెదక్, రంగారెడ్డి, నిజామాబాద్, కరీంనగర్, నల్లగొండ, హైదరాబాద్ లోని మైదాన ప్రాంత గిరిజనులు 70 శాతం ఉన్నారని, వారికి స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇప్పటికే ఏజెన్సీ, మైదాన ప్రాంత గిరిజనులకు రిజర్వేషన్లు కొనసాగుతున్నాయని తెలిపారు. కానీ, గత బిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం మైదాన ప్రాంత గిరిజనులకు అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో రిజర్వేషన్లు ఇవ్వకుండా అన్యాయం చేసిందని తెలిపారు. గిరిజనులకు 6శాతం ఉన్న రిజర్వేషన్లను 10శాతం పెంచేందుకు కృషిచేసిన అప్పటి ఎంపి, ప్రస్తుత సిఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. దేశవ్యాప్తంగా గిరిజనుల సమస్యల పరిష్కారానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఇండియన్ ట్రైబల్ రిజర్వేషన్ ఇంప్లిమెంటేషన్ ఫ్రంట్ (ఐటిఆర్ఎఫ్) తరఫున బహిరంగ లేఖ రాస్తామని తెలిపారు. తెలంగాణ బంజార, లంబాడి, ఎరుకల తెగలను ఎస్టీలుగా గుర్తించి 50 ఏండ్లు పూర్తయిన సందర్భంగా స్వర్ణ జయంతి ఉత్సవాలను నిర్వహిస్తామన్నారు. సమావేశంలో ఆలిండియా బంజారా సేవా సంఘ్ అధ్యక్షులు రాజు నాయక్, జైపాల్ నాయక్, హనుమాన్ నాయక్. మహేందర్ నాయక్, నభావత్ బిచ్చు నాయక్, పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు

# పారిశుధ్య కార్మికులకు సేఫ్టీ కిట్లు అందించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్.



శేరిలింగంపల్లి, జులై 23 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) :- ప్రతిరోజు ఎండనక వాననక పనిచేసే పారిశుధ్య కార్మికుల కొరకు ప్రభుత్వం అందించిన శానిటేషన్ సేఫ్టీ కిట్లను ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ చేతులమీదుగా పారిశుధ్య కార్మికులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు కావాల్సిన సేఫ్టీ కిట్స్ ను పంపిణీ చేసినట్లు తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజలు ఆరోగ్యకరమైన వాతావరణంలో జీవించే విధంగా విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య కార్మికులను అభినందించారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు కార్మికులు వారి ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ తీసుకుని ప్రభుత్వం అందించిన సేఫ్టీ కిట్లను ప్రతి పారిశుధ్య కార్మికుడు ధరించి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలు కూడా చెత్త, వ్యర్థాలు రోడ్లపై వేయకుండా పారిశుధ్య నిర్వహణకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, శివరాజ్ గౌడ్, ఎస్.ఎఫ్.ఏ వెంకట్ రెడ్డి, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# 26న తాజ్ కృష్ణ లో జైపాల్ రెడ్డి డెమోక్రసీ అవార్డు ప్రదానోత్సవ పోస్టర్ ఆవిష్కరణ




సోమాజిగూడ, జూలై 23(నిజం చెప్తాం): ఇక్ఫాయ్ లా స్కూల్, క్యాపిటల్ ఫౌండేషన్ సంయక్త ఆధ్వర్యంలో ఈ నెల 26న తాజ్ కృష్ణ హెూటల్లో జరిగే జైపాల్రెడ్డి డెమోక్రసీ అవార్డు ప్రదానోత్సవం జరుగుతుందని ఇక్ఫాయ్ లాస్కూల్ డైరెక్టర్ ప్రొఫెసర్పి. రవిశేఖర్ రాజు తెలిపారు. ఈ అవార్డును ప్రముఖ రచయిత, సలహాదారు మోహన్ గురుస్వామికి అవార్డ్ ప్రదానం చేయనున్నట్టు తెలిపారు. ఈ అవార్డు ప్రదానోత్సవానికి ముఖ్య అతిథిగా సిఎం రేవంత్రెడ్డి హాజరు కానున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో అవార్డు ప్రదానోత్సవ పోర్టర్ ని క్యాపిటల్ ఫౌండేషన్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ కె.పురుషోత్తంరరెడ్డి, ఇక్ఫాయ్ డైరెక్టర్ సుధాకర్ రావు లతో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుకూ అందులోభాగంగా "భారతదేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ముందున్ననవాళ్లు" అనే అంశంపై ఎంపి సుస్మిత్ పాత్రా ఉపన్యాసం ఇస్తారని తెలిపారు. న్యాయరంగంలో విశిష్ట సేవలందించిన మరో 14 మంది వ్యక్తులకు, సంస్థలకు బహుమతులు అందజేస్తామని పేర్కొన్నారు.

# రాష్టం లో ఉన్న బీసీ జర్నలిస్టులు అందరూ సంఘటితమవ్వాలి : బీసీ జర్నలిస్టుల జేఏసీ



సోమాజిగూడ జూలై 23(నిజం చెప్తాం): బీసీ జర్నలిస్టులు సంఘటితమై రాష్ట్రం లో జరుగుతున్న రాజ్యాధికార ఆస్తిత్వ ఉద్యమంలో భాగస్వాములు కావాలని వక్తలు పిలుపునిచ్చారు. బీసీ జర్నలిస్టుల జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో బీసీ జర్నలిస్టుల ఆత్మీయ సమావేశం జరిగింది. తెలంగాణ మున్నూరుకాపు జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రసార మాధ్యమాల్లో అత్యధికంగా బీసీ జర్నలిస్టులే పనిచేస్తున్నారని, వారి కృషితోనే ఆయా మాధ్యమాల మనుగడ సాగుతుందన్నారు. రాష్ట్రంలోని ఆన్లైన్ పేపర్లు, యూట్యూబ్ చానెళ్లలో సైతం బీసీ జర్నలిస్టులే అగ్రభాగాన నిలిచారని, ముఖ్యంగా చిన్న పత్రికల్లో సైతం వారే కీలకమన్నారు. ప్రభుత్వం ఆయా మాధ్యమాల్లో అర్హులైన వారందరికీ అక్రిడిటేషన్లు, చిన్న పత్రికల వారికి ప్రభుత్వ ప్రకటనలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. సరైన శిక్షణ లేక గ్రామీణ, మండల ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు కేవలం జిల్లా స్థాయికే పరిమితమవుతున్నారన్నారు. తెలంగాణ మీడియా అకాడమీ తరపున బీసీ జర్నలిస్టుల కోసం రెండు రోజుల ప్రత్యేక శిక్షణా తరగతులను నిర్వహించాలని, తద్వారా సీఈవో, ఎడిటర్లుగా ఎదిగేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. రాష్ట్రంలో త్వరలోనే జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలను చైతన్యపర్చడంలో బీసీ జర్నలిస్టులు కీలక పాత్ర పోషించాలన్నారు. ముదిరాజ్ జర్నలిస్టు సంఘం రాష్ట్ర అధ్యక్షులు చింతల నీలకంఠం ముదిరాజ్ మాట్లాడుతూ బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలనుకుంటే ప్రభుత్వానికి చిన్న పనేనని, కాని ఆ అంశం మొచేతిపై బెల్లంలా మార్చారన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రజలను చైతన్యపర్చడంలో జర్నలిస్టులు విశేష పాత్ర పోషించారని, అదే స్ఫూర్తితో 42 శాతం రిజర్వేషన్లు సాధించుకునేందుకు బీసీ జర్నలిస్టులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. 58.5 ఉన్న బీసీలకు కేవలం 42 శాతం మాత్రమే ఉన్నట్లు లెక్కలు చూపుతున్నారని, ఐదు శాతం ఉన్న వారు మాత్రం అగ్రపదవుల్లో కొనసాగుతున్నారన్నారని మండిపడ్డారు. బీసీలకు న్యాయం జరుగాలంటే ముందుగా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారుసమావేశంలో విశ్వబ్రాహ్మణ జర్నలిస్టు సంఘం అధ్యక్షులు తూములూరి సత్యనారాయణ, గౌడ జర్నలిస్టు సంఘం ప్రతినిధి సీఆర్ జానకిరామ్, క్షత్రియ సమాజ్ జర్నలిస్టు సంఘం ప్రతినిధి భవ్ సార్, సీనియర్ జర్నలిస్టులు సంపత్, శ్రీనివాస్, ఎం. ప్రభాకర్ ముదిరాజ్, బోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిని కలిసి పలు సమస్యలపై విన్నవించిన కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు



పాలేరు, జులై 23 ( నిజం చెపుతాం న్యూస్ ) హైదరాబాద్ లోని మన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, మరియు సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆయనను పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణారావు, మరియు ముతాపురం కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు బెల్లం వాసు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముతాపురం గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను మంత్రి కి విన్నవించారు. గ్రామంలో ఇంకా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ళు ఇవ్వాలని కోరారు. దానితో పాటు గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిని పేదలకు పంపిణీ చేయాలని మంత్రిని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు ఇచ్చే విధంగా చూడాలని మంత్రికి వారు విన్నవించారు. స్పందించిన మంత్రి సరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బెల్లం వాసు ఉన్నారు.

# జీళ్ళచెరువు గ్రామంలో వర్షానికి కూలిన ఇళ్ళు



## - పరిశీలించిన కార్యదర్శి, కాంగ్రెస్ నాయకులు

పాలేరు, జులై 23 ( నిజం చెపుతాం న్యూస్ ) పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలంలోని జీళ్ళచెరువు గ్రామంలో గత రెండు రోజులుగా కురిసిన వర్షానికి ఇండ్లలో వరద నీరు నిలిచిపోయంది. కాగా ఎస్సీ కాలనీలో కత్తి ప్రసాద్ కు చెందిన రేకులు ఇళ్ళు అర్ధరాత్రి కుప్పకూలింది. ఎవరికి గాయాలు కాలేదు. దీంతో కుటుంబం మొత్తం నిండు వర్షంలో ఉండిపోయింది. విషయం తెలుసుకున్న గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు, పెంద్ర అంజయ్య, ఐతగాని నాగేశ్వరరావు, కత్తి వెంకటేశ్వర్లు, గోపి లక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శి రాజేష్ కూలిన ఇంటిని పరిశీలించారు. వారికి ధైర్యం చెప్పారు. ఇళ్ళు కూలిన విషయాన్ని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని హామి ఇచ్చారు. అలాగే సైడ్ డ్రైనేజీలు పొంగి ఇండ్లలోకి నీళ్ళు చేరడంతో ఆ ఇండ్లను పరిశీలించారు. ఎస్సీ కాలనీకి పైనా ఉన్న కాలువ కొంత పూడి పోవడంతో వరద కాలనీకీ వచ్చినట్లు స్థానికులు నాయకులకు తెలియజేశారు. దీంతో ఆ కాలువను జేసీబీ సహాయంతో పూడిక తీస్తామని హామి ఇచ్చారు.

# ఈనెల 25న నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ ఆవరణలో రేషన్ కార్డుల పంపిణీ

## - ముఖ్యఅతిథిగా హాజరుకానున్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

పాలేరు, జూలై 23 ( నిజం చెపుతాం న్యూస్ )తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ ఈనెల 25న నేలకొండపల్లి మండలం వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఉదయం 11.00 గంటలకు నిర్వహించనున్నారు. కాగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి హాజరుకానున్నారని మంత్రి క్యాంపు కార్యాలయ ఇంచార్జి శ్రీ తుంబూరు దయాకర్ రెడ్డి తెలిపారు. కావున మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ చైర్మన్ లు, డైరెక్టర్ లు, మాజీ జడ్పీటీసీ లు, మాజీ ఎంపీపీ లు, మాజీ సర్పంచ్ లు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,పొంగులేటి శ్రీనన్నా అభిమానులు, రేషన్ కార్డు లబ్ధిదారులందరూ అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మనవి.



# టి.ఆర్.ఎస్ (డి)పార్టీ ఆధ్వర్యంలో పార్టీ మేనిఫెస్టో మరియు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం

## - టిఆర్ఎస్ (డి)పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ




భద్రాచలం జిల్లా 23 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:టిఆర్ఎస్ ( డి) పార్టీ ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో బోరబండ క్రాస్ రోడ్ అంబేద్కర్ స్టాట్యూ దగ్గర జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే కాండేట్ కంచర్ల మంజూష పోస్టర్ మరియు పార్టీ యొక్క మేనిఫెస్టో కాపీను ఆవిష్కరింప చేస్తున్నాంజులై 25వ తేదీన ఉదయం 11 గంటలకు పార్టీ జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర నాయకులు, నియోజకవర్గ ఇన్చార్జులు, ఉద్యోగ సంఘ నాయకులు , అనుబంధ జిల్లా అధ్యక్షులు, మండల నాయకులు బోరబండ క్రాస్ రోడ్ అంబేద్కర్ స్టాట్యూ జూబ్లీహిల్స్, హైదరాబాద్ దగ్గరకు రాగలరని కోరుచున్నాను.

# స్థానిక సంస్థలఎన్నికలకు సిద్ధంగా ఉండండి

## - పార్టీ శ్రేణుకు కార్యకర్తలకు మానే రామకృష్ణ విజ్ఞప్తి



భద్రాచలం జులై 23( నిజం చెపుతాం న్యూస్) పతిప్రతలు కొత్తగూడెం జిల్లా:భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ మానే రామకృష్ణ నియోజకవర్గ పార్టీ శ్రేణులకు కార్యకర్తలకు స్థానిక సంస్థల ఎన్నికలు ఎంపీటీసీ, జడ్పిటిసి మరియు సర్పంచ్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రతి గ్రామ పంచాయతీ మరియు ఎంపీటీసీ పరిధిలోని అన్ని గ్రామాల్లో ముఖ్య కార్యకర్తల సమావేశాలు మరియు మండల స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చినా సీఎం రేవంత్ రెడ్డి, పాలన 20 నెలలు గడిచిన ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీను కూడా అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులు అక్కా చెల్లెమ్మలకు తులం బంగారం, 2500 రూపాయలు మరియు స్కూటీలు ఇచ్చిన వాగ్దానాలు అన్నింటిని తుంగలోకి తొక్కినారని మండిపడ్డారు. కెసిఆర్, బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ పాలనలో అందినటువంటి అద్భుత పథకం కెసిఆర్ కిట్ పథకం ద్వారా గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ దవాఖానాలకు వెళ్లి ప్రసవాలు చేయించుకునే వారని, ఈ పథకం ద్వారా ఆడబిడ్డ పుడితే 13 వేల రూపాయలు మగ బిడ్డ పుడితే 12 వేల రూపాయలు మరియు తల్లులు శిశువులకు అవసరమయ్యే వస్తువులు అందజేసే వారిని, కెసిఆర్, దూరదృష్టితో కెసిఆర్ కిట్ పథకాన్ని అమలుపరిచారని,ప్రభుత్వ దవాఖానాల రూపురేఖలు మార్చారని కొనియాడారు.రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 24 నెలలు నడుస్తున్న కెసిఆర్ కిట్ లాంటి బృహత్తర పథకాన్ని నిలిపి వేయడం వల్ల తల్లులెందరో బాధపడుతున్నారని, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను తుంగలోకి తొక్కి నిరుపేదలను ఇబ్బంది పెట్టడం దుర్మార్గం అని మానే రామకృష్ణ, ధ్వజమెత్తారు. ప్రతి గ్రామంలో కేసీఆర్,సంక్షేమ పథకాలను గ్రామ ప్రజలకు తెలియజేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పాలన లో మోసాలను ప్రజలకు వివరిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలం అందరం కష్టపడి పనిచేసి, కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని కోరారు.

# ఆర్టీసీ మహాలక్ష్మి పథకం వ్యాసరచన పోటీలో లిటిల్ ఫ్లవర్ విద్యార్థుల ప్రతిభ

**- లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థినులను అభినందించిన ఎమ్మెల్యే తెల్లం**



భద్రాచలం జులై 23 (నిజంచెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక గా చేపట్టిన తెలంగాణ ఆడపడుచులకు ఆర్టీసీ ఉచిత బస్సు పథకంలో 23/07/2025 నాటికి రెండు కోట్ల మంది ప్రయాణించిన సందర్భంగ భద్రాచలం మండలంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన, రంగోలి, పెయింటింగ్ పోటీలు నిర్వహించారు అందులో భాగంగా వ్యాసరచన పోటీలో లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులైన పదో తరగతి విద్యార్థిని ఎడ్ల కారుణ్య మొదటి బహుమతి, మరో పదో తరగతి విద్యార్థిని అయిన సున్నం కీర్తిక రెండో బహుమతి సాధించినారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి ద్వితీయ బహుమతుల విజేతలుగా నిలిచిన విద్యార్థినులకు స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకటరావు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రచారం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మహాలక్ష్మి పథకం విజయవంతం కొనసాగుతున్న నేపథ్యంలో వ్యాసరచన రూపంలో మహాలక్ష్మి పథకం యొక్క ప్రాధాన్యతను విద్యార్థులను తెలియజేశారని అన్నారు. ప్రత్యేకించి లిటిల్ విద్యార్థులు అన్ని రంగాలలో రాణిస్తూ బహుముఖ ప్రతిభను కనబరుస్తున్నారని కొనియాడారు. భవిష్యత్తులో ఈ విద్యార్థిని విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థలు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచడం పట్ల విద్యాసంస్థల డైరెక్టర్ మాగంటి ప్రసాద్ బాబు, రమేష్ బాబు హర్షం వ్యక్తం చేసి మాట్లాడుతూ వ్యాసరచన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని కోరారు. విద్యార్థులు ఎన్ని ఎక్కువ పోటీ పరీక్షల పాల్గొంటే అంత అనుభవాన్ని సాధిస్తూ భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించేందుకు అవకాశం ఏర్పడుతుందని స్పష్టం చేశారు.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం.ఎస్.ఎఫ్.ఐ.పి.డి.ఎస్.యు.



భద్రాచలం జులై 23(నిజం చెపుతాం న్యూస్)భద్రాద్రి కొత్తగూడెంజిల్లా:భద్రాచలం:వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికై ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు కళాశాలలు బంద్ నిర్వహించడం జరిగిందని వామపక్ష విద్యార్థి నాయకులు అన్నారు.ఈ కార్యక్రమం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రవీందర్, పి టి ఎస్ యు డివిజన్ అధ్యక్షులు రామ్ చరణ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. అనంతరం ఎస్ఎఫ్ఐ, పిడి ఎస్ యు నాయకులు భూపేందర్, శివప్రశాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు కావస్తున్న ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని నియమించలేదని అసమర్ధత ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వమని తక్షణమే నియమించాలని, గత కొన్ని సంవత్సరాలుగా 8,600 కోట్ల రూపాయల పెండింగ్ స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని, ఇంటర్మీడియట్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేయాలని, విద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత బస్ పాసులు ఇవ్వాలని, ఎయిడెడ్ పాఠశాలలకు పెండింగ్ నిధులు విడుదల చేయాలని,నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేయాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, లెక్చరర్ పోస్టులు అలాగే , ఎంఈఓ, డీఈవో, పోస్టులను భర్తీ చేయాలని, అద్దె భవనాల్లో నడుస్తున్న పాఠశాలకు కళాశాలలు, హాస్టల్స్ సొంత భవనాలు నిర్మించాలని, సంక్షేమ హాస్టల్స్ జనరల్ హాస్టల్స్ పెండింగ్ లో ఉన్న మెస్ ,కాస్మోటిక్స్ బకాయిలను విడుదల చేయాలని, ప్రవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు భద్రత కల్పించాలని, తదితర డిమాండ్ల విద్యారంగ సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా భద్రాచలం పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలు బందు నిర్వహించడం జరిగిందని వారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యారంగా సమస్యలను తక్షణమే పరిష్కరించిన యెడల విద్యార్థులందరినీ ఐక్యం చేసి , గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వానికి ఏ గతి అయితే పట్టిందో విద్యార్థుల జీవితాలతో నిరుద్యోగుల జీవితాలతో చెలగాటలాడుకుంటే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని వారన్నారు, విద్యారంగ సమస్యలను పరిష్కరించిన యెడల రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి లోకాన్ని ఐక్యం చేసి ఉద్యమాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ బంద్ విజయవంతానికి సహకరించిన విద్యార్థులకు పాఠశాల కళాశాల యాజమాన్యాలకు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో,రామ్ చరణ్, ఆదిత్య స్టాలిన్ మనోజ్ కార్తీక్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**-.రైతులకు అందవలసిన పరిహారం, వక్స్ బోర్డు ఖాతాలో జామచేస్తున్న వైనం**
**- దున్నపోతు ఈనిందంటే కొట్టంలో కట్టేయండి అన్న చందంగా రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తు తీరు**
**- కొండపల్లి శ్రీధర్ రెడ్డి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు**



మధిర ,జూలై 23 నిజం చెపుతాఓమధిర మండల పరిధిలో నాగపూర్ అమరావతి జాతీయ రహదారి విస్తరణ లో భూములు కోల్పోతున్న రైతులకు కేంద్ర ప్రభుత్వము ఉదారంగా వ్యవహరించి న్యాయమైన పరిహారం ఇచ్చినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వము నిర్లక్ష్యం అలసత్వం కారణంగా పరిహారం వాస్తవ రైతులకు కాకుండా వక్ఫ్ బోర్డు కు జమ చేశారని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు . మాటూరు రెవెన్యూ పరిధిలోని సుమారు 200 ఎకరాల భూములు దశాబ్దాలుగా రైతులు సాగు చేసుకుంటూ పట్టాదారు పాస్ పుస్తకాలు సైతం కలిగి ఉన్నారని కెసిఆర్ ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చినటువంటి ధరణి పోర్టల్ తప్పుల కారణంగా ఆ భూములు వక్ఫ్ బోర్డుగా నమోదు కావడంతో రైతులు కోర్టును ఆశ్రయించి న్యాయపోరాటం చేస్తున్నారని ధరణి పోర్టల్ రైతులకు ఇబ్బందిగా మారిందని దాన్ని ప్రక్షాళన చేస్తామని ప్రగల్భాలు పలుకుతున్న కాంగ్రెస్ నాయకులు రెవెన్యూ రికార్డులను సరిచేయాలని న్యాయపోరాటం చేస్తున్న రైతులకు అండగా నిలవాల్సింది పోయి సదరు భూమి నుండి ప్రాజెక్టు విస్తరణలో పోతున్న 10 ఎకరాల భూమికి కేంద్రం ఇచ్చిన పరిహారాన్ని వక్ఫ్ బోర్డు కు జమ చేయడం చూస్తుంటే ప్రభుత్వం రైతుల పట్ల ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందో అర్థమవుతుందన్నారు. పరిహారం అందించే విషయంలో టైటిల్ డిస్ప్యూట్ ఉన్నప్పుడు క్షేత్రస్థాయిలో రెవెన్యూ తప్పిదాలను సరిదిద్దుకొని వాస్తవ సాగుదారులకు పరిహారం ఇవ్వకుండా ఏకపక్షంగా అనాలోచితంగా వక్ఫ్ బోర్డు కు ఎలా సుమారు రెండు కోట్ల రూపాయలు ఎలా జమ చేశారో చెప్పాలన్నారు . ఖమ్మం జిల్లా నుంచి నేతృత్వం వహిస్తున్న రెవెన్యూ మంత్రి శ్రీనివాస్ రెడ్డి మధిర శాసనసభ నుంచి నేతృత్వం వహిస్తున్నటువంటి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో విచారణ జరిపి భూములు కోల్పోతున్న రైతులకు కేంద్ర ప్రభుత్వము ఇచ్చే పరిహారాన్ని అందించే విధంగా చూడాలని ఆయన డిమాండ్ చేశారు లేనిపక్షంలో బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో భూ బాధితులతో కలిసి ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు,పట్టణ అధ్యక్షులు శివరాజ్ సుమంత్ జిల్లా నాయకులు,రామిశెట్టి నాగేశ్వరావు,మర్శకట్ల స్వర్ణకార్, కుంచం కృష్ణారావు, పాపట్ల రమేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి, బియ్యవరపు రామకృష్ణ,మాదిరాజ్ సాయిరాం,%ఎం% గౌసు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# బావను హత్య చేసిన బావ మరుదులు..

ఎతలమడుగు జులై 23( నిజం చెపుతాం ప్రతినిధి ) : తలమడుగు మండలం రుయ్యాడికి చెందిన పగ్గు ను హత్యచేసిన బావమరుదులు అయినా రాము భీంరావు హత్య చేశారు ఈ ఘటన కు సంబదించి పోలీస్ లు తెలిపిన సమాచారం ప్రకారం నైతం పగ్గు (55) రుయ్యాడి గ్రామం లో వ్యవసాయ కూలీ గా పని చేస్తున్నాడు బుధవారం పగ్గు ఇంటికి అయన బామ్మర్దులు అయినా రాము భీంరావ్ వచ్చి విరందరూ కలసి బయటకు వెళ్ళి మద్యం సేవించారు ఆ క్రమం లోనే వారికీ సంబందించిన దేవర్ల పండగ విషయం లో పగ్గుకి అయన బామ్మర్దులు రామ్ భీంరావ్ లకు మాట మాట పెరిగింది దేవర్లకు కోరగా ఈ విషయం మీద పగ్గు పై రాము భీంరావ్ దాడి చేశారు పగ్గు పై పలుమార్లు దాడి చెయ్యడం తో నుదిటి పైన తీవ్రంగా గాయపడ్డ పగ్గు చనిపోయాడు మృతుడు పగ్గు కూతురు మాడవి భీంబాయి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై రాధిక తెలిపారు

# ఉప్పల్ లో బోనాలకు భారీగా ఏర్పాట్లు...

**- ఆలయాల వద్ద సౌకర్యాలకు రూ.30 లక్షల నిధుల మంజూరు**
**- కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జూలై 23 (నిజం చెపుతాం) ఉప్పల్ లో బోనాలకు భారీగా ఏర్పాట్లను చేయనున్నట్లుగా కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.మహంకాళి, పోచమ్మ ఆలయాలతో పాటు ఇతర ఆలయాల వద్ద కూడా అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తామన్నారు. బోనాలను పురస్కరించుకొని డివిజన్ కు రూ.30 లక్షల నిధులను మంజూరు చేయించినట్టుగా చెప్పారు.ప్రతి ఆలయం వద్ద లైట్లు, పారిశుద్ధ్యం, మంచినీరు, ఇతర అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తామన్నారు. బుధవారం పలు విభాగాల అధికారులతో కలిసి రజిత పరమేశ్వర్ రెడ్డి డివిజన్ లోని పలు ఆలయాలను సందర్శించి కల్పించాల్సిన సౌకర్యాలను గురించి చర్చించారు. కార్యక్రమంలో ఈఈ హరిలాల్ డిఈ వెనీల్ గౌడ్ డిఈ చందన ఏఈ రాజ్ కుమార్ ఎంటమాలజీ ఏఈ నరేష్ రెడ్డి జిహెచ్ఎంసి ఎలక్ట్రికల్ డిఈ రవీందర్ ,ఆలయ కమిటీ సభ్యులు, బిక్కుమాల అంజయ్య,గుప్తా, ఈగ ఆంజనేయులు ముదిరాజ్, మహంకాళి దేవాలయ చైర్మన్, తేల్కల మోహన్ రెడ్డి, గౌరిగే ఐలయ్య, గుజ్జ భాస్కర్, ఎర్ర నరసింహ, లింగంపల్లి రామకృష్ణ, సల్ల ప్రభాకర్ రెడ్డి, సుంకు శేఖర్ రెడ్డి,మంద మురళీకృష్ణ రెడ్డి,శాగా శేఖర్, శ్రీకాంత్ గౌడ్, గుమ్మడిల్లి కృష్ణ, మీనంపల్లి అండలు,మాశెట్టి రాఘవేంద్ర, అలుగుల అనిల్ కుమార్, మహంకాళి రాజు ముదిరాజ్,పూజారి హనుమంతు, అల్వాల్ భాస్కర్, వెంకటేష్ సెట్, మేనంపల్లి శ్రీశైలం, మేనంపల్లి సురేష్, బింగి దశరథ గౌడ్, మహంకాళి సాయిలు,కుశంగల సతీష్ ముదిరాజ్, సత్యనారాయణ, విజయ్ కుమార్, సతీష్ గౌడ్, నవీన్ గౌడ్, రంగుల శేఖర్,కావాలి రాము, స్వీట్ హౌస్ రాజు, గిరి ముదిరాజ్, కుమ్మరి సాయి, మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఉప్పల్ డివిజన్ వాటర్ డ్రైనేజ్ సమస్యలపై అధికారులతో చర్చించిన మారినేని ఫణీంద్ర





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జూలై 23 (నిజం చెపుతాం )బుధవారం బిజెపి ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మారినేని ఫణీంద్ర ఆధ్వర్యంలో హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ సివరేజ్ బోర్డ్ జనరల్ మేనేజర్ సంతోష్ కుమార్ డిప్యూటీ జనరల్ మేనేజర్ రజనీకాంత్ రెడ్డి ని కలిసి ఉప్పల్ డివిజన్లోని నీటి సరఫరా డ్రైనేజీ వ్యవస్థ సమస్యలపై ఫిర్యాదు చేయడం జరిగింది, ఈ సందర్భంగా మారినేని ఫణీంద్ర మాట్లాడుతూ లక్ష్మారెడ్డి కాలనీ మిషన్ భగీరథ నీటి కనెక్షన్లు కొందరికి ఇచ్చారు ఇంకొక 20 మీటర్లు ఎక్స్టెన్షన్ చేస్తే మిగతా వారికి కూడా అందుబాటులోకి వస్తాయని చెప్పి వివరించడం జరిగింది అలాగే సబ్ స్టేషన్ ఎదురుగా గల రాఘవేంద్ర నగర్ కాలనీ నుండి లక్ష్మారెడ్డి కాలనీ వరకు డ్రైనేజీ నీరు ప్రవహిస్తున్నది నీటి సరఫరా లో డ్రైనేజ్ నీరు కలిసి కలుషితమవుతున్నాయి భరత్ నగర్ అను ఫర్నిచర్ పక్కన గల్లీలో మంచినీటి సరఫరా రావడం లేదు కొన్ని కాలనీలలో గత ప్రభుత్వంలో ఒక రూపాయి చొప్పున బిల్లు కట్టమని వచ్చినది కానీ ప్రస్తుతం ఇష్టారహితంగా 15000 నుండి 20వేల రూపాయలు వరకు బిల్లు ఇస్తున్నారు దానిపైన వివరణ కోరడం జరిగింది వాటర్ మీటర్లు సక్రమంగా లేక అడ్డగోలుగా బిల్లు వస్తున్నాయి అలాగే పద్మావతి కాలనీ గణేష్ నగర్ కావేరి నగర్ సెవెన్ హిల్స్ కాలనీలలో డ్రైనేజీ వ్యవస్థ మంచినీటి వ్యవస్థ సక్రమంగా లేక ఇబ్బంది పడుతున్నారు కావున ఇట్టి విషయంపై తగు చర్యలు తీసుకోమని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు షామీర్పేట్ ధర్మారెడ్డి ప్రధాన కార్యదర్శి తీగ విఠల్ రావు ముదిరాజ్ కోశాధికారి దువ్వల రమేష్ జూలూరి శ్రీధర్ గుప్తా బింగి దశరథ గౌడ్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ఈగ లక్ష్మణ్ మామిళ్ళ బాలరాజు మినంపల్లి సురేష్ గౌడ్ పునీందర్ కట్టా కృష్ణ రెడ్డి వెంకట్, జయరాం, సాయిరాం కార్తీక్ పాపి రెడ్డి సిద్ధూ రామయ్య తదితరులు పాల్గొన్నారు

# "మహాలక్ష్మి పథకం - మహిళల సాధికారత" వ్యాస పోటీలలో నర్సంపేట జెడ్పీ బాలికలు ప్రతిభ




నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జులై 23(నిజం న్యూస్) తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో ఆధ్వర్యంలో 22 న జరిగిన "మహాలక్ష్మి పథకం - మహిళల సాధికారత" అంశంపై బాలికల కోసం నిర్వహించిన వ్యాసరచన పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నర్సంపేట బాలికలు ప్రతిభ కనబరిచారు.ఈ పోటీలలో బేరి హెప్సిబా మొదటి స్థానాన్ని, ఎండి. రియాజ్ సుల్తానా రెండవ స్థానాన్ని సాధించారు. విజేతలను ప్రధానోపాధ్యాయులు పోడెం కాంతారావు మరియు ఉపాధ్యాయులు అభినందించారు.డిపో ఆవరణంలో ఏర్పాటు చేసిన బహుమతి ప్రదాన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంధ్యా రాణి గారి చేతుల మీదుగా విద్యార్థినులు బహుమతులు అందుకున్నారు.ఈ సందర్భంగా సంధ్యా రాణి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం లో భాగంగా రవాణా సంస్థ ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని మహిళలు విస్తృతంగా ఉపయోగించుకుంటూ, సంస్థకు రూ.200 కోట్లు ఆదాయం వచ్చిందని పేర్కొన్నారు.ఇలాంటి పథకాలు మహిళల ఆర్థిక స్వావలంబనకు దోహదం చేస్తాయని, అందుకే మహిళలు అందుబాటులో ఉన్న అన్ని పథకాలనూ వినియోగించుకోవాలని ఆకాంక్షించారు.

# రానా దగ్గుబాటికి మరోసారి నోటీసులు జారీ చేసిన ఈడీ

బెట్టింగ్ యాప్‌ల కేసులో సినీ నటుడు రానా దగ్గుబాటికి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మరోసారి నోటీసులు జారీ చేసింది. విచారణకు హాజరయ్యేందుకు గడువు కావాలని రానా ఈడీని కోరారు. ఈ నేపథ్యంలో ఈడీ ఆయన విజ్ఞప్తిని మన్నించి, మరో తేదీని ఖరారు చేసింది. ఆగస్టు 11న తప్పకుండా విచారణకు హాజరు కావాలని తాజా నోటీసుల్లో పేర్కొంది. బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసినందుకు నిర్వాహకులు ఇచ్చిన పారితోషికానికి సంబంధించి మనీలాండరింగ్ జరిగిందనే అనుమానంతో ఈడీ దర్యాప్తు చేస్తోంది. ఈ క్రమంలో రానాతో పాటు సినీ నటులు ప్రకాశ్ రాజ్, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి తదితరులకు ఈడీ నోటీసులు జారీ చేసింది.

# జిల్లా కేంద్రంలో కొత్త బజార్ రైల్వే ప్లాట్ ఫామ్ నిర్మించాలి

**- జనరల్ భోగిల సంఖ్య పెంచాలి**
**- నిలిచిపోయిన ప్యాసింజర్ రైలు పునరుద్ధరించాలి, కొత్త రైళ్లు నిలపాలి**
**- సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి డిమాండ్**

మహబూబాబాద్,జులై, 23, టౌన్ రిపోర్టర్,హెచ్ ప్రవీణ్( నిజం న్యూస్ )నేడు మహబూబాద్ జిల్లా కేంద్రంలో కొత్త బజార్ వైపు రైల్వే ప్లాట్ ఫామ్ తక్షణమే నిర్మించాలని కోరుతూ స్థానిక భగత్ సింగ్ విగ్రహం దగ్గర భారీ ధర్నా నిర్వహించడం జరిగింది జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి మాట్లాడుతూ కొత్త బజార్ ప్రాంత ప్రయాణికులకు ప్లాట్ ఫామ్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు ముఖ్యంగా మహిళలు దివ్యాంగులు వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారన్నారు ప్లాట్ ఫామ్ లేకపోవడంతో కొత్త బజార్ ప్రాంత ప్రయాణికులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే రైల్వే అధికారులు స్పందించి ముందుగా కొత్త బజార్ కు ప్లాట్ఫారం నిర్మించాలని డిమాండ్ చేశారు ముఖ్యంగా జనరల్ బోగీల సంఖ్య పెంచాలని డిమాండ్ చేశారు కరోనాకాలంలో నిలిచిపోయిన ప్యాసింజర్ రైళ్లను పునరుద్ధరించాలని కోరారు మహబూబాద్ జిల్లా కేంద్రం అయినందున కొత్త రైలు ఆపాలన్నారు ఎక్స్ప్రెస్ లలో స్త్రీలకు వృద్ధులకు ప్రత్యేకమైన భోగిలను కేటాయించాలన్నారు ఈ సందర్భంగా రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్




దక్షిణ మధ్య రైల్వే జీఎం స్పందించి ప్లాట్ ఫామ్ ను నిర్మించి రైల్వే సమస్యలన్నీ వెంటనే పరిష్కరించాలని లేకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేస్తామని బి అజయ్ సారధి రెడ్డి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్ దేశ పల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న మామిండ్ల సాంబలక్ష్మి వీరవెల్లి రవి వెలుగు శ్రావణ్ మేక వీరన్న కేదాసు రమేష్ మాలోతు రవీందర్ ఆబోతు అశోక్ అజ్మీర వేణు మంద శంకర్ ఆలేటి మహేష్ గాధం శ్యాంప్రసాద్ యాదవ్ డి రమేష్ గారా రవిచంద్రబోస్ బల్లెం శ్రీకాంత్ తోట రమేష్ కూరాకుల పాల్ తండా శ్రీనాథ్ రఫీ మెతుకు కుమార్ విజయ్ విక్రమ్ మిరియాల మల్లికార్జున్ మేక వెంకటేష్ కోన సత్యం రాగ మల్లయ్య నటరాజ్ వంగూరి నాగేంద్రబాబు నిర్మల సోమ నరసమ్మ యశోద ఉప్పలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వామపక్షాల ఆధ్వర్యంలో..విద్య సంస్థల బంద్ సంపూర్ణం

రామగుండం జూలై 23, (నిజం న్యూస్) బుధవారం రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో..విద్య సంస్థల బంద్ సంపూర్ణంగా జరిగింది.గోదావరిఖని లోని,ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ బాలుర కళాశాల నడుస్తున్నదని తెలియడంతో.. ఏఐఎస్ఎఫ్,డివైఎఫ్ఎస్ఐ విద్యార్థి నాయకులు వచ్చి, కళాశాల,పాఠశాల మూసి వేయించారు.ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేణిగుంట్ల ప్రీతం మాట్లాడుతూ... విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని, న్యాయమైన విద్యను అందించాలని,పెండింగ్ ఫీజు రీయింబర్స్మెంట్ విద్యాశాఖ మంత్రిని కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో.. ఏఐఎస్ఎఫ్ డివైఎఫ్ఎస్ఐ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




# వరద ఉధృతి భయానకం -చేపల వేటకు వెళ్లిన యువకుడు గల్లంతు

**- కొత్తగూడ మండలంలో గలింపు చర్యలు ముమ్మరం**

కొత్తగూడ మండల రిపోర్టర్ జులై 23(నిజం న్యూస్మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ:కొత్తగూడ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం సమీపంలో ఉన్న రాళ్ల తిట్టే వాగు, గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఉధృతంగా ప్రవహిస్తోంది.ఈ వాగులో చేపల వేటకు వెళ్లిన ఆగబోయిన గ్రామానికి చెందిన నరేష్ (30) వరద ప్రవాహానికి చిక్కి గల్లంతయ్యాడు. ఈ సంఘటనతో గ్రామంలో ఆందోళన నెలకొంది.సమాచారం అందిన వెంటనే తహసీల్దార్ కే. రాజు, పోలీసు శాఖ, గ్రామస్థులు, బాధితుని కుటుంబ సభ్యులు కలిసి గాలింపు చర్యలు ప్రారంభించారు. వరద ప్రవాహం ఉధృతంగా ఉండటంతో గాలింపు చర్యలు కష్టతరంగా మారినట్లు అధికారులు



తెలిపారు.ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, వాగులు-వంకల వద్దకు అసలే వెళ్లవద్దని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. వర్షాభావ పరిస్థితులు కొనసాగుతుండటంతో ఏదైనా అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

# లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు బేస్మెంట్ లక్ష రూపాయలు అందజేసిన కాంగ్రెస్ నాయకులు

జడ్చర్ల జులై 23, (నిజం చెపుతాం) బుధవారం నసురుల్లాబాద్ గ్రామంలో ఒకేరోజు ముగ్గురికి ఎండి. ఖలీద్ అషూ మరియు అయూబ్ నస్రత్ మరియు పోనేమోని వెంకటయ్య జయమ్మ కు ఇందిరమ్మ ఇల్లు బేస్మెంట్ బిల్ లక్ష రూపాయలు అందించారు ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు సీఎం రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మరియు ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ చిన్న బాలస్వామి ప్రవీణ్ చందర్,మాజీ సర్పంచ్ చెన్నయ్య, ఎండి ఖదీర్ సయ్యద్ అసద్, బొక్క ఆంజనేయులు, పేదింటి రామాంజీ, దేశమోని రవి, భూషమోని ప్రవీణ్, దేశమోనీ సాయి, కవేల లకేష్, పొనమోని రాఘవేందర్,కావాలి శ్రీను.శివగారి



బాలస్వామి,ఆవుల శ్రీను,దేశమోని శ్రీకాంత్, అవంచ సాయి,మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# పర్యాటక కేంద్రమైన, రాముని గుండాల ప్రాంతాన్ని పరిశుభ్రం చేసిన,నగరపాలక సంస్థ

రామగుండం జూలై 23, (నిజం న్యూస్) వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా.. బుధవారం రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక పర్యాటక కేంద్రమైన రాముని గుండాల ప్రాంతాన్ని పరిశుభ్రం చేశారు.పిచ్చి చెట్లు, పొదలను తొలగించారు.పర్యాటక కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచాలని పర్యాటకులను కోరారు.అంతకుముందు,ఎయిట్ ఇంక్లైన్ కాలనీ లో రహదారి వె%శీ%బడి పిచ్చి చెట్లు,పొదలు తొలగించారు.జనగామ లో.. ఇంటింటికీ తిరుగుతూ,పరిసరాల పరిశుభ్రత,తడి చెత్త,పొడి చెత్త వేరు చేయడం,హోమ్ కంపోస్టింగ్ తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమాన్ని నగర పాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ నాయిని వెంకటస్వామి , సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం,కిరణ్, వార్డు అధికారులు, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మధుకర్,ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ ,మెప్మా కమ్యూనిటీ ఆర్గనైజర్



శ్వేత,ఆర్ పిలు,స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

జడ్చర్ల జూలై 23, (నిజం చెపుతాం) జడ్చర్ల మున్సిపాలిటీ 7 వ వార్డు పాత బజార్ కు చెందిన మెకల జంగయ్య(55),ఎరుకల శ్రీనివాస్ నిన్న అర్ధరాత్రి అనారోగ్యంతో బాధపడుతు మృతి చెందారు, సమాచారం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కార్మిక విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్ గారు రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ సి లక్ష్మారెడ్డికి ఫోన్ ద్వారా సమాచారం అందించారు, వెంటనే స్పందించిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి 7 వ వార్డు కు చెందిన శ్రీనివాస్ యాదవ్ తో ఆర్థిక సహాయాన్ని పంపించారు, ఈ సందర్భంగా మెకల జంగయ్య నివాసానికి చేరుకుని కుమారుడు రాజుకు 5000/- అనంతరం ఎరుకల శ్రీనివాస్ నివాసానికి వెళ్లి అతడి సతీమణి కి 5000/- చొప్పున రాష్ట్ర మాజీ మంత్రి తరపున పంపించిన ఆర్థిక సహాయాన్ని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ యాదవ్ అందించారు, కుటుంబ సభ్యులను పరామర్శించారు,



బాధిత కుటుంబాలకు అన్ని విధాలా లక్ష్మారెడ్డి అండగా వుంటారని హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమంలో చెన్న కేశవులు,చికూరి శివ,ఫారుక్, మహేందర్,శివరాములు, శివకుమార్,వేంకటేశ్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు

# విద్యా సంస్థల బంద్ విజయవంతం






**- ప్రభుత్వ విద్యారంగాన్నిస్మరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు....**

బయ్యారం:జులై. 23.(నిజం చెపుతాం)బయ్యారంలోపిడియస్యూ, యస్ యఫ్ఐ, ఏ. ఐ. యస్. యఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్, విజయవంతంగా జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా రంగాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని, ప్రభుత్వ విద్య రంగాన్ని బలోపేతం చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్, పిడిఎస్యు జిల్లా సహాయ కార్యదర్శి మునగాల మహేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాగం లోకేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాకేష్ లు విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు ప్రభుత్వ రంగ విద్యాసంస్థల్లో నెలకొని ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విద్యాసంస్థల బందుకు పిలుపునివ్వడం జరిగింది. ఈ బంద్ కార్యక్రమం మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ.... ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ, ప్రైవేటు, కార్పొరేటు విద్యాసంస్థలను రాష్ట్ర ప్రభుత్వం పెంచి పోషిస్తుందని, అందులో భాగంగా ప్రైవేట్ కార్పోరేట్ విద్యాసంస్థలో పేద విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ఫీజుల దోపిడీ చేస్తున్నాయని వారు అన్నారు. ఫీజుల నియంత్రణ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఇప్పటికైనా ప్రైవేట్, విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని, రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న టీచర్, మండల విద్యాశాఖ అధికారి , జిల్లా విద్యాశాఖ అధికారి, పోస్టులు భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, సుమారు నాలుగు సంవత్సరాల కాలం నుండి పేద విద్యార్థులకు చెల్లించాల్సిన స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ ను విడుదల చేయకుండా తాత్సరం చేయడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలకు మౌళిక సదుపాయాలు కల్పించి, నిధులు ఇవ్వాలని, పెండింగ్ మెస్, కాస్మోటిక్ ఛార్జీలను విడుదల చేయాలని,అద్దె భవనాలలో నడుస్తున్న వసతి గృహాలకు స్వంత భవనాలు నిర్మించాలని వారు డిమాండ్ చేశారు.గురుకులాలలో అశాస్త్రీయంగా తీసుకు వచ్చిన సమయపాలనను మార్చాలి.సుదూర ప్రాంతాల నుండి వస్తున్న పేద విద్యార్థి, విద్యార్థినీలకు ఉచిత ఆర్టీసీ బస్సు పాస్ లు ఇవ్వాలని వారు అన్నారు. అదేవిధంగా తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ఖాళీలుగా ఉన్న టీచర్ పోస్టులు, లెక్చరర్ పోస్టులను శాశ్వత ప్రాతిపదికన నియమించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల నాటి కెసిఆర్ ప్రభుత్వానికి పట్టిన గతి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కూడా పడుతుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘం నాయకులు నవీన్, విద్యాసాగర్, సంతోష్, వినోద్, క్రాంతి, ప్రేమ్, మనోజ్, పృధ్వి, చింటూ, భవాని, స్రవంతి, శ్రీదేవి, సందీప్, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా కృషి..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





రామగుండం జూలై 23, (నిజం న్యూస్) ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి.సీజనల్ వ్యాధుల పై మండలంలో ప్రణాళికాబద్ధంగా సర్వే నిర్వహించాలిఎరువుల కొరత రాకుండా కట్టుదిట్టమైన చర్యలు..కమాన్ పూర్ మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్.ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు అందేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కమాన్ పూర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు.కమాన్ పూర్ మండలం రొప్పికుంట గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు,జడ్పిహెచ్ఎస్,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, పేరపల్లి గ్రామంలోని ఎంపిపిఎస్,పీ.హెచ్.సి సబ్ సెంటర్,కమన్ పూర్ మండల కేంద్రంలోని,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల,ఉర్దూ మీడియం పాఠశాల భవితా కేంద్రం, ప్రాథమిక పాఠశాల , ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ..జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కమాన్ పూర్ మండలంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ప్రయోగశాల, గ్రంథాలయాలను ప్రారంభించారు. ఐ.ఎఫ్.పి.బీ. ప్యానెల్స్ ద్వారా, పాఠ్యాంశాలకు సంబంధించిన ఎక్కువ సమాచారాన్ని తెలుసుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని, ప్రతి విద్యార్థి జీవితంలో 10వ తరగతి చాలా కీలకంగా ఉంటుందని, బాగా చదువుకొని, మంచి ఫలితాలు సాధించాలని కలెక్టర్ తెలిపారు.గణిత ప్రయోగశాల వివిధ పరికరాల పనితీరును తెలుసుకొని గణిత ఉపాధ్యాయుని కలెక్టర్ ప్రశంసించారు. గ్రంథాలయం లోని పేద పుస్తకాలను గమనించి ఆధునికరణ కోసం లేటెస్ట్ బుక్స్ అందిస్తామని తెలిపారు.పేరపల్లి ప్రాథమిక పాఠశాలలో కాంపౌండ్ వాల్ నిర్మాణానికి అవసరమైన నిధులను కలెక్టర్ మంజూరు చేశారు.సకాలంలో పనులు పూర్తికావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.కమాన్ పూర్ మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా..ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రొంపికుంట పాఠశాలలోనే మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులు సామర్థ్యాలను పరిశీలించి, విద్యార్థులకు న్యాయమైన ఆహారాన్ని అందించాలని,ప్రతి విద్యార్థికి రీడింగ్ విత్ మీనింగ్ రావాలని సూచించారు. రొప్పికుంట గ్రామంలో 208 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కాగా,55 ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభం అయ్యాయని,153 ఇండ్లు పెండింగ్ ఉన్నాయని, శ్రావణమాసంలో మంచి ముహూర్తాలు ఉన్నందున లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన సంపూర్ణ సహకారం అధికారులు అందించాలని, (పీ.ఎం.ఏ.వై.జి)యాప్ లో ఇందిరమ్మ లబ్ధి దారులను త్వరగా నమోదు చేయాలని ఎంపిడిఓ ను కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో..జిల్లా కలెక్టర్ వెంట జిల్లా సహకార అధికారి శ్రీ మాల,డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్,డిప్యూటీ డిఎంహెచ్ఓ మంథని డాక్టర్ రవి సింగ్, కమాన్ పూర్ ఎంపీడీవో జి.లలిత, మండల పంచాయతీ అధికారి మారుతి, పంచాయతీరాజ్ ఏఈ జగదీష్,మండల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ, డి.ఈ . దస్తగిరి,ఎం.ఎల్.హెచ్.పి.డాక్టర్ సంగీత, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి ఐ ఎన్ టి యు సి,జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాచకొండ కోటేశ్వర్లు నియామకం





రామగుండం జూలై 23, (నిజం న్యూస్) పెద్దపల్లి జిల్లా ఐ ఎన్ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శిగా..నియామక పత్రం రాష్ట్ర కార్మిక గనుల శాఖ మాత్యులు వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా..తీసుకోవడం జరిగింది.ఈ పదవిలో నియమించినందుకు ఐ ఎన్ టి యు సి ఆల్ ఇండియా సీనియర్ సెక్రటరీ బాబర్ సలీం పాషా కి,ఐ ఎన్ టి యు సి కేంద్ర కమిటీ కార్యదర్శి గుమ్మడి కుమార్ స్వామి,జిల్లా అధ్యక్షులు భూమాల చందర్,మాజీ కార్పొరేటర్ దుబాసి మల్లేష్,సంజీవ్,నర్సింగ్, దొర మధు గౌడ్,దీపక్, కిషోర్,శ్రావణ్ కు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

# జనసేన పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జికి శివాలయ పునర్నిర్మాణదాత పత్తి సమ్మయ్య ఆహ్వానం

**- జనసేన పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి వెల్తూరి నాగేష్**

తొర్రూరు జూలై23 (నిజం చెప్పుతాం)పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు పట్టణంలో ఈనెల 31వ తేదీన పాటి మీద జరిగే శివాలయ దేవాలయం పునర్మాణం ఉత్సవాలకు హాజరు కావాలని జనసేన పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి వెల్తూరి నగేష్ ముఖ్య నాయకులు పస్తం లక్ష్మణ్ పల్లెర్ల రమేష్ వడ్లూరి రజినీకాంత్ చింతల మధు గట్ల సతీష్ జక్కుల శంకర్ లను ఆలయ పునర్నిర్మాణదాత పత్తి సమ్మయ్య కమిటీ సభ్యులు పత్తి లక్ష్మణ్, పత్తి పవన్, కొండపల్లి సాంబ , సిరిగిరి రాంబాబు, పేర్ల సంతోష్ బుధవారం రోజు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా



నియోజకవర్గ ఇన్చార్జి పత్తి సమ్మయ్య తో మాట్లాడుతూ ఈ మహోన్నతమైన దేవాలయ పునర్నిర్మాణ కార్యక్రమానికి ఆహ్వానం అందించినందుకు పత్తి సమ్మయ్య కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సమాజ సేవలో శ్రీ భగవతి యూత్..!

రామగుండం జులై 23, (నిజం న్యూస్) క్రీడాకారిని కి 30 వేల ఆర్థిక సహాయం సమాజ సేవ చేయడంలో,పేదలకు సహాయం చేయడంలో భగవతి యూత్ ముందుభాగన నిలుస్తుందనీ,భగవతి యూత్ అద్యక్షులు కంకటి రవి గౌడ్,మాచిడి మహేందర్ గౌడ్ తెలిపారు. ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనికి చెందిన విద్యార్థిని కుమ్మరి స్ఫూర్తి ప్రధాయని,క్రికెట్ క్రీడాకారిణికి ఎన్టిపిసి కృష్ణ నగర్ కు చెందిన శ్రీ భగవతి యూత్ సభ్యులు బుదవారం 30 వేల రూ.ఆర్థిక సహాయం అందజేశారు.ఈ.. సందర్భంగా భగవతి యూత్ సభ్యులు మాట్లాడుతూ ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీ చెందిన కుమ్మరి మహేందర్ – స్వప్న దంపతుల కూతురు స్ఫూర్తి ప్రధాయని, క్రికెట్ క్రీడ పట్ల ఉన్న ఆసక్తితో చిన్నతనం నుండే క్రికెట్ లో..రాణిస్తూ వస్తుందని తెలిపారు.7 వ తరగతిలోనే జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో రాణించి హైదరాబాద్ లో కోచింగ్ తీసుకుంటున్న,స్ఫూర్తి ప్రదాయని రాష్ట్ర స్థాయిలో కూడా రాణించి,ఈ ప్రాంతానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని కోరుకున్నారు.స్ఫూర్తి ప్రధాయిని కి భగవతి యూత్ అండగా నిలబడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ భగవతీ



అధ్యక్షులు కంకటి రవి గౌడ్, పైడ సాయి,రాంపల్లి శ్రీనివాస్,బండారి శ్రీనివాస్,మాచిడి మహేందర్ గౌడ్,రాగిడి హరీష్ రెడ్డి,బుద్దే సతీష్,బత్తిని శేఖర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# బి. జె. పి పార్టీ మండలస్థాయి వర్క్ షాప్

**- స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీని గెలిపించాలి.**

**- బీజేపీ మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్.**

బయ్యారం:జులై.23 (నిజం చెపుతాం) రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ఎంపీటీసీ జడ్పిటిసి సర్పంచ్ మరియు వార్డు మెంబర్లలో బిజెపి పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఉద్దేశంతో బయ్యారం మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో వర్క్ షాప్ నిర్వహించడం జరిగినది. ముఖ్యఅతిథిగా ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రతినిధి శ్రీనివాస్ నాయక్, ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి సేనాపతి మురళి, బయ్యారం మండల అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్, మండల కార్యదర్శి ఊకె రామ్మూర్తి, బి. జె. పి మండల జడ్పిటిసి ఎంపిటిసి సర్పంచ్ ఎన్నికల, కన్వీనర్ తుమ్మల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ పాలనలో బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఏ ఒక్క అవినీతి మచ్చ లేకుండా ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పాలన కొనసాగిస్తూ అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో రాష్ట్రాలను ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. తెలంగాణలో అధికార దాహంతో ప్రజలను అభివృద్ధికి దూరం చేస్తూ గతంలో బిఆర్ఎస్, ప్రస్తుతం అధికారంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఉచితాల



పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు.ప్రజలు ఇప్పటికైనా అప్రమత్తంగా ఉండి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు పార్టీ నాయకులు శ్రేయోభిలాషులు భారతీయ జనతా పార్టీ, అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నంబూరి రామకృష్ణ, జిల్లా ప్రతినిధి మోకాళ్ళ విశ్వేశ్వ, పొన్నం రామారావు, దాసరి క్రాంతి, దేరంగుల రాంబాబు, అదుపు జై చాట్ల లక్ష్మీపతి, జక్రిపోతుల శ్రీనివాస్,కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం మండల అడిషనల్ ప్రోగ్రాం ఆఫీసర్ చరణ్ రాజు పై చర్యలు తీసుకోవాలి

ములుగు జిల్లా ప్రతినిధి జూలై 23(నిజం చెపుతాం ఏటూరు నాగారం) ఏటూరునాగారం మండలంలోని ఎంపీడీవో ఆఫీసులో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ డిపార్ట్మెంటులో విధులు నిర్వహిస్తున్న ఏపీఓ చరణ్ రాజుగారు ఫీల్డ్ అసిస్టెంట్ లపై బూతు మాటలు మాట్లాడుతూ మమ్ములను మానసిక ఇబ్బందులకు గురిచేస్తున్నారు అట్లాగే గత మూడు నెలల నుండి మాకు జీతాలు కావాలనే కట్ చేస్తూ తన ఇష్టానుసారముగా ప్రవర్తిస్తున్నాడు 2006 సంవత్సరం నుండి ఉపాధి హామీ అమలు జరిగిన కాలం నుండి ఇప్పటివరకు ఫీల్డ్ అసిస్టెంట్లుగా గ్రామాలలో విధులు నిర్వహిస్తూ గవర్నమెంట్ నుండి వచ్చే సరుకులర్ ప్రకారంగా పనుల యొక్క టాస్కులను గ్రామంలో పూర్తిస్థాయిలో ఉపాధి కూలీల ద్వారా ఉపాధి పనులను కల్పిస్తూ ప్రతి పనులలో ముందు ఉండి మా ఉద్యోగ బాధ్యతలను నెరవేరుస్తూ 60 40 రేస్ పనులకు గాను అచీవ్మెంట్ చేస్తూ విధులు నిర్వహిస్తున్నాము రాష్ట్రంలో ఫీల్డ్ అసిస్టెంట్లకు వచ్చే జీతాలు పేస్ వన్ లో ఉన్న ఎఫ్ఎ లకు పదివేల రూపాయలు పేస్2లో ఉన్న ఎఫ్ఏ లకు 9000 రూపాయలు పేస్ 3 లో ఉన్న ఎఫ్ఎ లకు 6,500 జీతాలు తీసుకుంటున్న మాకు ఎటునాగారం ఏపీవో చరణ్ రాజుగారు చాలీచాలని జీతాలతో కుటుంబాన్ని పోషించు కోలేని స్థితిలో ఉన్న మాకు మా యొక్క నెలసరి జీతాలు కావాలనే ఒక నియంత భ్రమలో ఉంటూ ఫీల్డ్ అసిస్టెంట్లకు వచ్చే చాలీచాలని జీవితంలో 4000 నుండి 7000 వరకు తన ఇష్టానుసారముగా మా జీతాలను కట్ చేస్తూ మా జీవితాలతో చెలగాటం ఆడుతున్నాడు. కొన్ని జిపి ల ఎఫ్ఎ లకు ఇంతవరకు జీతాలు జనరేట్ కూడా చేయలేదని పంచాయతీ రాజ్ మంత్రి సీతక్క గారికి ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ నుండి తెలియజేయడం జరిగింది. ఈజీఎస్ డిపార్ట్మెంట్లో ఉన్న ఆదివాసి




దళిత బహుజన కుటుంబాలకు సంబంధించిన ఫీల్డ్ అసిస్టెంట్లము గ్రామ పరిధిలో ఉద్యోగాలు చేసుకుంటూ బతుకుతున్నాము అలాంటి మమ్ములను మద్యం మత్తులో బూతు భాషలో చెడుతూ దూషిస్తూ మమ్ములని మానసికంగా ఇబ్బందులు పెడుతూ పైశాచిక ఆనందాన్ని పొందుతున్నాడు కావున ఏటూరునాగారం మండల ఏపీఓ చరణ్ రాజు పై తగు చర్యలు తీసుకొని అతనిని సస్పెండ్ చేయవలసిందిగా కోరుతూ మా యొక్క జీతాలను కట్ చేయకుండా పూర్తి స్థాయిలో జెనరేట్ చేసేలా దయ చూపుతూ మా కుటుంబాలకు న్యాయం చేస్తారని తమకు విన్నవించుకుంటున్నాము .(ఏటూరునాగారం ఫీల్డ్ అసిస్టెంట్ మండల కమిటీపరికి ప్రసాద్ (అధ్యక్షులు),గడ్డల రఘు (ప్రధన కార్యదర్శి),చింత మోహనరావు,దుర్గం లక్ష్మీకాంత్ (జిల్లా జెనరల్ సెక్రటరీ),కర్నెరమేష్(జిల్లాఉపాధ్యాక్షులు,వాసంపల్లి సాంబశివరావు(జిల్లానాయకులు),అల్లి ముకుందరావు, పులిశం యాదగిరి,సోదరి వెంకటేష్ ,రాంధేన్ సుధా రాణి,కోరం నర్సింగారావు.

# లింగంపేట వద్ద దుందుభి వాగుని పరిశీలించిన ఎస్పీ

జడ్చర్ల జులై 23, (నిజం చెపుతాం) దుందుభి వాగు వద్ద పరిస్థితిని జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ స్వయంగా పరిశీలించారు. ప్రజలు పొలాలకు వెళ్లే సమయంలో, అవసరాల నిమిత్తం వాగులు దాటే సందర్భాలలో అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు."నీటి ప్రవాహం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో జాగ్రత్తలు పాటించాలి. అవసరం లేకపోతే వాగులు దాటి వెళ్లకూడదు. పిల్లలు, వృద్ధులు, మహిళలు ఇలాంటి ప్రమాదకర ప్రాంతాలకు దూరంగా ఉండాలి. అధికార యంత్రాంగం పరిస్థితిని పర్యవేక్షిస్తోంది," అని ఎస్పీ పేర్కొన్నారు.అంతరం జడ్చర్ల టౌన్ నందు నేషనల్ హైవే 167 పనులు నడుస్తున్న నేపథ్యంలో, సిగ్నల్ గడ్డ దగ్గర జరుగుతున్న పనులను పరిశీలించిన ఎస్పీ , అక్కడ అనునిత్యం ఏర్పడుతున్న ట్రాఫిక్ జామ్ కారణంగా ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్‌ను సరైన మార్గాలపై దారిమళ్లించేలా చర్యలు తీసుకోవాలని జడ్చర్ల టౌన్ పోలీసు అధికారులకు తగిన సూచనలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో జడ్చర్ల టౌన్ ఇన్స్పెక్టర్ కమలాకర్ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.







# ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా నియామకం

తొర్రూరు జూలై23 (నిజం చెప్పుతాం) తేదీ 22. 7.25 రోజున మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా స్థాయి సమావేశంలో తొర్రూర్ పట్టణానికి చెందిన కుంట కొమ్ము బిక్షపతి మాదిగని జిల్లా అధ్యక్షులుగా మహబూబాబాద్ ప్రాంతానికి చెందిన జలగం వీరస్వామి మాదిగని జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమారపు ఐలయ్య ప్రకటించారు ఈ సందర్భంగా బిక్షపతి వీరస్వామి మాట్లాడుతూ ఎంఈఎఫ్ సంఘ అభివృద్ధికి మాదిగ ఉద్యోగుల సమస్యల సాధన కొరకు కృషి చేస్తామని తెలిపారు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పనిచేస్తామని అన్నారు.





# వామపక్ష విద్యార్థి సంఘాలు తలపెట్టిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ విజయవంతం


తొర్రూరు జూలై23( నిజం చెప్పుతాం) తొర్రూరు పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాలు తలపెట్టిన బంద్ విజయవంతం చేయడం జరిగింది, ఈ సందర్భంగా బందు మహేందర్ ఏ ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర సమితి సభ్యులు, మహమ్మద్ అమీర్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు, బానోత్ రవీందర్ పి డి ఎస్ యు జిల్లా కమిటీ సభ్యులు, రాష్ట్రవ్యాప్తంగా ఐదేళ్లుగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ లను ఫీజు రీయింబర్స్మెంట్ లను విడుదల చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని,ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని, అద్దె భవనాల్లో ఉంటున్న గురుకులాలకు పక్కా భవనాలను నిర్మించి ఇవ్వాలని, సంక్షేమ హాస్టల్లో డైనింగ్ హాల్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని, రెగ్యులర్ ఎంఈఓ ,డీఈవో, పోస్టులను భర్తీ చేయాలని, సంక్షేమ హాస్టల్స్ లో సమయానుకూలంగా డైట్ బిల్స్ ని చెల్లించాలని, ప్రతినెల కాస్మోటిక్ చార్జీలను విద్యార్థులకు అందించాలని, శిధిలవస్థలో ఉన్న పాఠశాల బిల్డింగ్స్ ప్లేస్ లో నూతన భవనాల నిర్మించాలని, రేష్నలైజేషన్ పేరుతో పాఠశాలల ఎత్తివేతలను ఉపసంహరించుకోవాలని, తదితర డిమాండ్లతో చేపట్టడం జరిగిందని గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా




కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ప్రభుత్వ విద్యను పటిష్టం చేసే దానికోసం కృషి చేయాలని విద్యాశాఖ మంత్రిని వెంటనే కేటాయించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు, ఈ బంద్ ను జయప్రదం చేసిన ప్రభుత్వ మరియు ప్రైవేటు కళాశాలలో పాఠశాలల విద్యార్థులకు, ప్రైవేటు కళాశాలల పాఠశాలల యాజమాన్యాలకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు వీరబోయిన కిరణ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు కే సాయి కిరణ్ ,ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ఆకాశ ,మహేష్ ,పి డి ఎస్ యు శేఖర్ మండల నాయకులు విజేందర్, నవీన్ రామకృష్ణ పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం చోరీ

జడ్చర్ల జులై 23, (నిజం చెపుతాం) పట్టణంలోని ఓ ఇంటి ముందు పార్కు చేసిన ద్విచక్ర వాహనాన్ని ఒక యువకుడు దొంగలించి దర్జాగా తీసుకెళ్లిన ఘటన కౌరం పేట రోడ్డు జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ ముందు ఉన్న బి కే ఆర్ కాంపౌండ్ లో బుధవారం జరిగింది బాధితునీ వివరాల ప్రకారం మహారాష్ట్రకు చెందిన మిలాంద్ అనే వ్యక్తి అరబిందో కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు బుధవారం యధావిధిగా డ్యూటీ




ముగించుకొని మధ్యాహ్నం ఇంటికి వచ్చాడు వాహనాన్ని తాళం చెవితో ఆపి అలాగే మొదటి అంతస్తులోని తన ఇంటికి వెళ్లగా గుర్తుతెలియని యువకుడు ఇదే అదునుగా భావించి వానానికి తాళం చేయి ఉండడం చూసి తీసుకెళ్లిపోయాడు ఈ ఘటన అంతా కాంపౌండ్ లో ఉన్న సీసీ కెమెరాలో రికార్డ్ అయింది బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసు వారు దర్యాప్తు చేస్తామన్నారు

# ప్రజా ప్రభుత్వంలోనే పేదలకు న్యాయం

తొర్రూరు జూలై23 (నిజం చెప్పుతాం)గత ప్రభుత్వ హాయంలో పేద ప్రజలను పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హాయంలోనే న్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ అన్నారు. మండలంలోని హరిపిరాల గ్రామంలో ప్రభుత్వం అందిస్తున్న కొత్త రేషన్ కార్డులను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి పేదల కష్టాలను అర్థం చేసుకొని ఇచ్చిన హామీ ప్రకారం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాడని అన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా పేదలకు రేషన్ కార్డులు అందించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిల నాయకత్వంలో తొర్రూర్ మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామన్నారు. ప్రభుత్వ సంక్షేపతకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోట



అశోక్,సీనియర్ నాయకులు వల్లపు నారాయణ,రామగిరి సురేష్,చెవిటి సధకర్, పరశురాములు,యూత్ అధ్యక్షులు గద్దల మధు,రావుల రణధీర్ రెడ్డి,యుగేందర్,యాకయ్య, ామ్మూర్తి,సోమయ్య,లింగయ్య,చంద్రమౌళి,వెంకన్న,రామ్మూర్తి,రాప ఋల్,రవి,రాములు,మురళి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ప్లాస్టిక్ కవర్లు అందించిన గోండియా ఫౌండేషన్

జడ్చర్ల జులై 23, (నిజం చెపుతాం)బుధవారం జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండల కేంద్రము రాయపల్లి గ్రామంలో వర్షాల కారణంగా రైతులు పంట పొలాల్లో గత కొన్ని రోజులుగా తడుస్తు పనిచేయడం చూసి వడ్ల ప్రశాంత్ చారి రైతులకు ఏదైనా చేయాలి అన్న చిన్న ఆలోచనతో ఈరోజు ఆ గ్రామ వ్యవసాయ కూలీలకి వాన కవర్లు ఇవ్వడం జరిగింది. అలాగే వడ్ల ప్రశాంత్ చారి(గోనయో ఫౌండర్) మాట్లాడుతూ తన పుట్టిన గ్రామానికి ఏదైనా చేయాలనే ఉద్దేశ్యంతో ఇలాంటి కొన్ని కార్యక్రమాలు చేపట్టినప్పటికీ అందులో భాగంగానే ఈ కార్యక్రమం కూడ చేపట్టడం జరిగింది.అదేవిధంగా ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు మునుముందు ఇంకా చేస్తానని ఆయన చెప్పడం జరిగింది.



# ములుగు జిల్లా ప్రభుత్వ ఐటీఐలు, ప్రైవేట్ ఐటిఐలలో రెండవ విడత అడ్మిషన్స్ ప్రారంభం

### - ములుగు జిల్లా కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి

ములుగు జిల్లా ప్రతినిధి జూలై 23(నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ఉపాధి మరియు శిక్షణా విభాగం, హైదరాబాద్ వారు ఇచ్చిన నోటిఫికేషన్ నెంబరు %×%-1/1480/2025 ప్రకారం, రాష్ట్రంలోని ప్రభుత్వ ఐటీఐలు / ప్రైవేట్ ఐటీఐలు / మైనారిటీ ఐటీఐలు మరియు ఆధునిక సాంకేతికత కేంద్రాలలో ఆగస్టు 2025 సెషన్ కు ఐటీఐ కోర్సులలో రెండవ విడత ప్రవేశాలు ప్రారంభించబడ్డాయి.

**ప్రవేశాలకు అర్హతలు:**

1. 10వ తరగతి పాస్ అయిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
2. అభ్యర్థులు 01-08-2025 నాటికి కనీసం 14 సంవత్సరాలు వయస్సు కలిగి ఉండాలి. గరిష్ట వయోపరిమితి లేదు.
3. అన్ని అసలు సర్టిఫికెట్లను స్కాన్ చేసి ఆన్లైన్‌లో అప్లోడ్ చేయాలి.
4. అభ్యర్థులు ఒకే దరఖాస్తు ద్వారా రాష్ట్రంలోని ఏదైనా ఐటీఐ వెబ్ ఆప్షన్ల ద్వారా ఎంపికయ్యే అవకాశం ఉంది.

**దరఖాస్తు విధానం:**

ఆన్లైన్ దరఖాస్తు తేదీలు: లి22-07-2025 నుండి 31-07-2025 వరకులి

దరఖాస్తు ఫీజు: రూ.100/-



ఆధార్ నంబర్, మొబైల్ నంబర్, మెయిల్ ఐడీ తప్పనిసరిగా ఇవ్వాలి. దరఖాస్తులో ఇచ్చిన సమాచారం మారితే సీటు రద్దయ్యే అవకాశం ఉంది.

సీట్లు ఎలా కేటాయించబడతాయి: రిజర్వేషన్ నిబంధనల ప్రకారం, వెబ్ ఆప్షన్ల ఆధారంగా సీట్లు కేటాయించబడతాయి. ఎంపికైన అభ్యర్థులకు రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్ కు మెసేజ్ ద్వారా సమాచారం ఇవ్వబడుతుంది.

***గమనిక:***

1. దివ్యాంగులు, కమ్యూనిటీ / కాస్ట్ సర్టిఫికెట్లు తప్పనిసరిగా తెలంగాణ ప్రభుత్వం ద్వారా మంజూరైనవే ఉండాలి. 2. డౌట్‌లు లేదా స్పష్టత కోసం రాష్ట్ర ప్రభుత్వం మరియు డీజీటీ, న్యూఢిల్లీ సూచనల ప్రకారం మార్పులు చేయబడవచ్చు.అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తగిన ధృవపత్రాలతో తొందరగా దరఖాస్తు చేసుకోవాలని కోరడమైనది. మరిన్ని వివరాల కోసం ప్రభుత్వ ఐటీఐ ఏటూరునాగారం ను సంప్రదించండి.

# కేజీబీవీ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ





### - ప్రత్యేక అధికారులు వారికి కేటాయించిన వసతి గృహాలలో ప్రత్యేక పరిశీలన,తనిఖీలు
### - హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్, లపై ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ ప్రణాళిక అమలు

మహబూబాబాద్, జులై,23,టౌన్ రిపోర్టర్,హెచ్ ప్రవీణ్( నిజం న్యూస్)బుధవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, మహబూబాబాద్ జిల్లాలోని గూడూరు మండల కేంద్రంలోనీ కేజీబీవీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను స్వయంగా పరిశీలించారు, ప్రతీ సబ్జెక్టుపై పట్టు సాధించే విధంగా ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్య, బోధనలు అందించాలని ఆయన కోరారు ప్రభుత్వ విద్యాసంస్థలలో బడిబాట కార్యక్రమం ద్వారా విద్యార్థుల అడ్మిషన్ల సంఖ్య అధికంగా సాధించడం జరిగిందని ప్రభుత్వం కల్పించే నూతన విద్యా విధానం డిజిటల్ తరగతులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ క్లాసుల ద్వారా విద్యార్థుల యొక్క ప్రతిభను వెలికి తీయాలని ఆయన సూచించారు,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ నిత్యం సానిటేషన్ నిర్వహించాలని సూచించారు, డైట్ మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు,షెడ్యూల్ ప్రకారం విద్యార్థిని విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి ప్రతి విద్యార్థి యొక్క హెల్త్ ప్రొఫైల్ విధిగా మెయింటైన్ చేయాలని, అవసరం ఉన్న వసతి గృహాలలో మానసిక వైద్య నిపుణుల చేత కౌన్సెలింగ్ నిర్వహించాలని జిల్లాలోనీ ప్రత్యేక అధికారులు అందరూ వారికి కేటాయించిన అన్ని వసతి గృహాలను విధిగా తనిఖీ చేసి నివేదికలు సమర్పించాలని ఆయన ఆదేశించారు అనంతరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను పరిశీలించి ప్రజలకు అందుతున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు సూచనలు అందించారు. ప్రాథమిక పరీక్ష, ల్యాబ్ ను పరిశీలించారు. రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్యసేవలు అందించాలని అన్నారు.ఆసుపత్రిలో మందుల కొరత లేకుండా జాగ్రత్త పడాలని అన్నారు. ఆసుపత్రి పరిసరాలు శుభ్రంగా ఉండాలన్నారు. నిత్యం వైద్యులు సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ ముందస్తు జాగ్రత్తలు, వహిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు,ప్రభుత్వం విద్య, వైద్యం, సానిటేషన్, న్యూట్రిషన్ ప్రత్యేక శ్రద్ధ వహించిందని ప్రతి ఒక్కరూ యుద్ధ ప్రాతిపదికన వారికి కేటాయించిన సంక్షేమ వసతి గృహాలలో పరిశీలన చేయాలని నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత సిబ్బందిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఆయన ఆదేశించారు,ంఈ కార్యక్రమంలో కెజిబివి ప్రిన్సిపాల్, సి.హెచ్.సి డాక్టర్లు పాల్గొన్నారు.

# నాల్గవ మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

ఆలేరు జూలై 23 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో యాదాద్రి భువనగిరి జిల్లా నాల్గవ మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు.జూలై 29న వలిగొండలో ఈ మహాసభలు జరగనున్న నేపథ్యంలో,ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం సీపీఐ రాజీ లేని పోరాటాలు చేసింది.సాయుధ రైతాంగ పోరాటం ద్వారా దున్నే వాడికే భూమి అనే నినాదంతో లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘనత సీపీఐకే దక్కింది అని అన్నారు.అలానే కార్మిక, కర్షకుల హక్కుల కోసం నిరంతరం పోరాడిన ఏకైక పార్టీగా సీపీఐ నిలిచిందని గుర్తుచేశారు.భారతదేశంలో స్థాపితమైన మొట్టమొదటి కార్మిక వర్గ పార్టీగా నేడు శతజయంతి ఉత్సవాలు జరుపుకోవడం గర్వకారణమని ఆయన పేర్కొన్నారు.జూలై 29న వలిగొండలో జరగనున్న జిల్లాస్థాయి నాల్గవ మహాసభలను విజయవంతం చేయాలని





పిలుపునిచ్చారు.వేలాది కార్యకర్తలు,ప్రజలు ఈ సభకు తరలివచ్చి సంఘీభావం తెలియజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కనకయ్య,మాటూరు జానమ్మ,పల్లె శీను,పోతు ప్రవీణ్,స్వామి,రాజు,సంపత్,చింత నీలమ్మ,జాంగిర్,బొడ్డు ఆంజనేయులు,ధారవోదయ మహేష్ తదితరులు పాల్గొన్నారు.లు

# బొగత జలపాతానికి వరద ఉధృతి

### -సందర్శకులకు అనుమతి నిరాకరణ

ములుగు జిల్లా ప్రతినిధి జూలై 23( నిజం చెపుతాం) రాష్ట్రంలోని ప్రసిద్ధ పర్యాటక కేంద్రమైన బొగత జలపాతానికి వరదఉధృతితో నీటి ప్రవాహం భారీగా పెరిగింది. పరిసర ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో జలపాతాలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో జలపాతాల వద్ద సందర్శకుల రాకను అధికారులు తాత్కాలికంగా నిషేధించారు. వర్షాల ధాటికి జలపాతాల వద్ద నీటి ప్రవాహం అత్యంత వేగంగా సాగుతోంది. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రాణాపాయం ఉన్నందున ప్రయాణికులు, పర్యాట కులు జలపాతాల వైపు రాకూడదని అధికారులు హెచ్చరిస్తు న్నారు. పర్యాటకుల రద్దీ అధికంగా ఉండే సెలవు రోజుల నేపథ్యంలో పోలీసులు, అటవీశాఖ, పర్యాటకశాఖ అధికారులు అక్కడ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. బారికేడ్లు ఏర్పాటు చేసి సందర్శకుల ప్రవేశాన్ని పూర్తిగా ఆపివేశారు. బొగత జలపాతాలు, ములుగు జిల్లా వాజేడు



మండలంలోని చీకుపల్లి అటవీ ప్రాంతంలో ఉన్నాయి. వర్షాకాలంలో ఇవి మరింత అందంగా మారుతాయి. అయితే అధిక వరద ప్రవాహం కారణంగా ఈ ప్రాంతం ప్రమాదకరంగా మారడంతో ప్రజలు అక్కడికి వెళ్లరాదని అధికార యంత్రాంగం స్పష్టం చేసింది. ప్రస్తుత పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని.. వాతావరణ శాఖ సూచనల మేరకు జలపాతాల పరిసరాల్లో అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి 50వ జన్మదిన వేడుకలు



### - పేద ప్రజలకు రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేసిన పోత్నక్ ప్రమోద్ కుమార్
### - సేవాదళ్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూలై 23(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో భువనగిరి పట్టణ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పట్టణ సేవాదళ్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం రోజు భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి 50వ జన్మదినం సందర్భంగా సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ హాస్పటల్లోని పేదలకు,రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించగా ఇట్టి కార్యక్రమానికి జై బాబు జై భీమ్ జై సమ్మిదాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ పోత్నక్ ప్రమోద్ కుమార్ పాల్గొని రోగులకు పేదలకు పండ్ల బ్రెడ్లు పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి యువజన కాంగ్రెస్ లో చేస్తూ...అంచలంచలుగా ఎదుగుతూ గత పది సంవత్సరాలు కేసీఆర్ అరాచక పాలన ఎప్పటికప్పుడు ఎండగడుతూ ఎన్నో అక్రమ కేసులు మోపబడిన పోలీసులు లాటి చార్జి చేసి తీవ్రమైన గాయాలైనప్పటి కూడా నమ్మిన సిద్ధాంతం కోసం కాంగ్రెస్ పార్టీ ఈ తెలంగాణ రాష్ట్రాన్ని అధికారంలోకి తేవడం కోసం చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎంతో కృషి చేశారని పార్లమెంటు సభ్యునిగా ఇదేం పొందినప్పటి నుండి చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పరిపాలనపై ప్రవేశపెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలపై అనేక రకమైన ఆరోపణలు చేస్తున్న చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎప్పటికప్పుడు బిఆర్ఎస్ నాయకులు బిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొడుతూ... దేశంలో నరేంద్ర మోడీ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరంతరం పోరాడుతూ...ఉత్తమ పార్లమెంట్ సభ్యునిగా పార్లమెంటు ఎన్ని రోజులు నడిస్తే అన్ని రోజులు పూర్తిస్థాయిలో హాజరై ఈ ప్రాంతంలో మరి ముఖ్యంగా భువనగిరి రాయగిరి వరకు ఎంఎంటిఎస్ మూడో లైను కోసం పార్లమెంటులో అనేకమార్లు ప్రస్తావించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం 412 కోట్ల రూపాయలు మంజూరు చేస్తూ మొదటి విడతగా 100 కోట్ల రూపాయలను విడుదల చేసి భువనగిరి మూడో మెట్రో రైల్వే ట్రాక్ పనులు జరుగుతున్నయంటే చామల కిరణ్ కుమార్ రెడ్డి కృషి ఎంతో ఉందని అన్నారు. అలాగే బీబీనగర్ ఎయిమ్స్ హాస్పటల్లో ప్రజలకు అన్ని రకాల వైద్యం అందించేటట్లుగా పూర్తిస్థాయిలో ఎక్రిమెంట్లు ఏర్పాటు చేయడం అన్ని రకాల రోగులకు బీబీనగర్ ఎయిమ్స్ హాస్పటల్లోనే వైద్యం అందించేటట్లు కృషి చేస్తున్న చామల కిరణ్ కుమార్ రెడ్డిని అభినందిస్తూ రానున్న రోజుల్లో మరి ఉన్నత స్థాయిలోకి ఎదగాలని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్,కౌన్సిలర్ పడిగేల ప్రదీప్,కైరంకొండ వెంకటేష్,రాచమల్ల రమేష్,అతహార్,సామల రవీందర్,సేవాదళ్ పట్టణ అధ్యక్షులు డాకూరి ప్రకాష్,వెలిగే సురేందర్, నాగారం శంకర్,చిన్నగారి బలరాం,కవిత,శిరీష, సిరికొండ శివకుమార్, గుమ్మిడెల్లి రమేష్,దాసరి మధు,సాల్వేరు ఉపేందర్,ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఇబ్రాహీంపూర్ పాఠశాల విద్యార్థులకు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ‘షూస్’ పంపిణీ.

తుర్కపల్లి, జులై 2(నిజం చెపుతాం) : యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం ఇబ్రాహీంపూర్ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం రోజున ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న వారి కూతురు పుట్టినరోజు సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు షూస్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాటశాలల్లో చదువుకునే చదువే భావితరాలకు భవిష్యత్ బాటను వేస్తుందని అన్నారు.ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాటశాలలల్లోనే పిల్లలను చదివించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ పొలిటికల్ జె ఏ సి కో ఆర్డినేషన్ కమిటీ ఛైర్మన్ సూదగాని హరీష్ శంకర్ గౌడ్.మ ఇబ్రహీంపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వల్లెపు లక్ష్మణ్, ఉపాధ్యాయులు ప్రవీణ్, శ్రీ విద్య, అమ్మ ఆదర్శ



పాఠశాల ఛైర్మెన్ నాగాయపల్లి మంగశివరాములు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యా రంగ సమస్యల పరిష్కారించాలని విద్యాసంస్థల బంద్ నిర్వహించిన పీడిఎస్యు



ఆలేరు జూలై 23 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో విద్యా రంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పిడిఎస్యు ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాల లేమి,టీచర్ పోస్టుల ఖాళీలు,ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజులు,పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌ల వంటి సమస్యలు విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం నాగరాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడాల ప్రవీణ్,నాయకులు మహేష్,భవాని,రాజు తదితరులు పాల్గొన్నారు.

# దయనీయ స్థితిలో వివేకానంద నగర్





- మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన కాలని వాసులు.



ఆలేరు జూలై 23 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని వివేకానంద నగర్ 2వ వార్డ్ రహదారి అతి దురావస్థకు చేరిందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు.ఆర్ %ఆ% బి గెస్ట్ హౌస్ పక్క నుండి ప్రారంభమయ్యే ఈ రహదారి ఎవరెస్ట్ స్కూల్,రామకృష్ణ స్కూల్,వి.ఆర్ కాలేజ్,బృందావనం కాలనీకి ప్రధాన దారిగా ఉపయోగపడుతోంది.ప్రతిరోజూ ఈ దారిలో విద్యార్థులు,వృద్ధులు,రోగులువాహనదారులు భారీగా రాకపోకలు నిర్వహిస్తున్నారు.అయితే ప్రస్తుతం రహదారి పూర్తిగా గుంతలతో నిండి ఉండటంతో,తేలికపాటి వర్షాలకే నీరు నిలిచిపోతోంది.దీంతో బురద,నీటి గుంతలు వలన స్కూల్ బస్సులు,ద్విచక్ర వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోందని కాలనీ వాసులు మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు.ఇక నిలిచిన నీటి కారణంగా దోమలు పెరిగిపోతుండడంతో డెంగ్యూ,మలేరియా,ఇతర విష జ్వరాలు వ్యాపిస్తున్నాయని,పాములు,విష కీటకాలు కనిపించడం జనజీవనాన్ని హరించేస్తోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.తాము అనేక మార్లు విజ్ఞప్తులు చేసినా స్పందన లేకపోవడం బాధాకరమని పేర్కొంటూ,అధికారులు వెంటనే స్పందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగతామని హెచ్చరించారు.

# చిన్న పిల్లలకు వేసే వ్యాక్సిన్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

తుర్కపల్లి, జూలై 23(నిజం చెపుతాం): పల్లె పహాడ్ గ్రామంలోని పల్లె దవాఖానను బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.చిన్న పిల్లలకు వేసే వ్యాక్సిన్ ప్రక్రియను పరిశీలించారు.రెగ్యులర్ చిన్నపిల్లలకు వ్యాక్సిన్ వేస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో సిబ్బంది ఉన్నారో లేదో తెలుసుకుని.ఎం ఎల్ హెచ్ పి అందుబాటులో లేకపోవడంతో ఎక్కడికి వెళ్లారు అని ప్రశ్నించారు?.ఆసుపత్రికి రోజు ఎంతమంది వస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రికి వచ్చిన చిన్నపిల్లల తల్లులని ఏ ఆసుపత్రిలో డెలివరీ జరిగిందని అడిగారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే తల్లులు డెలివరీ అయ్యే విధంగా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఏ ఫీమేల్ కరుంబి, ఆశా వర్కర్ మంజుల పాల్గొన్నారు.



# మోటకొండూరు ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా గుర్రాల నాగరాజు ఎన్నిక

మోటకొండూరు: జూలై 23(నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ప్రెస్ క్లబ్ ఎన్నికలు ఇటీవల నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మండల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా మండలంలోని ముత్తిరెడ్డి గూడెం గ్రామానికి చెందిన జర్నలిస్ట్ గుర్రాల నాగరాజు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన మీద నమ్మకంతో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు తోటి జర్నలిస్ట్ లకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని ప్రజా సమస్యలు వెలికి తీసి అధికారుల ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు.



# విద్యార్థుల ఎన్రోల్మెంట్ పెంచే విధంగా చర్యలు



- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూలై 23 (నిజం చెపుతాం)బుధవారం పెబ్బేరు మండలంలోని అయ్యవారిపల్లె గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎన్రోల్మెంట్ పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు. ఈ ఏడాదికి వచ్చే ఏడాదికి విద్యార్థుల ఎన్రోల్మెంట్ పెరగాలే కానీ తగ్గకూడదని సూచించారు. పాఠశాలలో నిర్వహిస్తున్న ఏఐ ద్వారా కంప్యూటర్ ఆధారిత విద్యార్థులకు చదువు నేర్పించడం కోసం ఏర్పాటు చేసిన తరగతి గదిని సందర్శించారు. విద్యార్థులు ఏఐ ద్వారా చదువు నేర్చుకుంటున్న విధానాన్ని పరిశీలించారు. విద్యార్థులకు ఒక్కొక్కరికి ప్రత్యేకంగా లాగిన్ ఐడీలు ఇచ్చి తరగతులు నిర్వహించాలన్నారు. ఇంటర్నెట్, కంప్యూటర్లు సరిపడినన్ని ఏర్పాటు చేసి ఉంచుకోవాలని సూచించారు.అనంతరం పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్.. పలు ప్రశ్నలు సంధించి వారిలో గణిత సామర్థ్యాలను తెలుసుకున్నారు. గణితశాస్త్రంలో మెలకువలు నేర్చుకొని పట్టు సాధించాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. అనంతరం పలు గణిత ప్రశ్నలకు సమాధానాలు చెప్పిన విద్యార్థులకు నోటు పుస్తకాలను బహూకరించారు.పాఠశాల ప్రాంగణంలో మన ఊరు మనబడి కింద నిర్మాణం కి నోచుకుని సిద్ధంగా ఉన్న డైనింగ్ హాల్ను వెంటనే ఓపెన్ చేయించి వినియోగంలోకి తీసుకురావాలని ఎంఈఓ, ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు.తహసిల్దార్ మురళి, ఎంఈఓ జయరాములు, మహేందర్, ఉపాధ్యాయులు, ఇతర అధికారులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి : ధరావత్ జగన్ నాయక్.



తుర్కపల్లి, జూలై 23(నిజం చెపుతాం ) : పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని ప్రభుత్వ విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఇతర వామపక్ష విద్యార్థుల సంఘాల రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ నుతుర్కపల్లి మండలంలోనిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు ధరావత్ జగన్ నాయక్ మాట్లాడుతూ...ప్రభుత్వ విద్యారంగం సమస్యలతో స్వాగతం పలుకుతున్నాయని,హౌప్రభుత్వ బడులలో సౌకర్యాలు లేని, ఇప్పటికీ విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు దుస్తులు అందించలేదని,మరోవైపు ప్రవేటు విద్యాసంస్థల్లో విచ్చలపేట ఫీజుల దోపిడీకి విద్యార్థులు గురవుతున్నారని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ గత ఆరు సంవత్సరాల నుంచి 8150 కోట్లు పెండింగ్లో ఉన్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులను వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికీ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని కేటాయించకుండా కాలయాపన చేస్తున్నారని విద్యారంగా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా ఈ విఫలమైందని, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని తెలంగాణ విద్యాసంస్థలు అంటేనే గురుకులాలని చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల్లో రోజుకు ఫుడ్ పాయిజన్ జరిగిని అనేక విద్యార్థులు చనిపోతున్న కనీసం మంత్రులు గాని ఎమ్మెల్యే గాని అధికారులు కూడా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని, గురుకులాలో పూర్తిగా అధ్యయనాలు కొనసాగుతున్నాయని సంక్షేమ హాస్టల్ లు శిథిలా వ్యవస్థలో ఉన్నయని, ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలి,హౌ ప్రైవేట్ కార్పొరేట్ %ఆ%గురుకుల విద్యాసంస్థల్లో జరిగిన ఆత్మహత్యలపై సమగ్రమైన విచారణ చేపట్టి బాధ్యులను శిక్షించాలి,అద్దె భవనంలో నడుస్తున్న ఎస్ఎంఎచ్ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని, ప్రభుత్వానికి చలనం రావడంహౌ బంద్ నిర్వహించడం జరుగుతుంది... ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు లావుడియ వెంకటేష్ నాయకులు రాకేష్ ,అఖిల్,జశ్వంత్,సంపత్, రామ్ చరణ్,మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

డిండి జులై 23: నిజం చేపుతాం, అక్రమంగా ఇసుకను తరలిస్తున్న టాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు డిండి స్టేషన్ హౌస్ ఆఫీసర్ సిహెచ్ బాలకృష్ణ వెల్లడించారు ఈ కేసును సంబంధించి స్టేషన్ హౌస్ ఆఫీసర్ అందించిన వివరాల ప్రకారం నేడు ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా తరలిస్తున్న 3 ఇసుక ట్రాక్టర్లు నంబర్ ఏ. పి. .07 డి. ఈ 2395, టి.యస్ 05 యు బి 8400 మరియు టి ఎస్ 05 యు.ఈ 7330 టాక్టర్లను పట్టుకొని డ్రైవర్లపై కేసు నమోదు చేసుకొని టాక్టర్లను ట్రాలీలను స్వాధీనం చేసుకున్నట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ తెలిపారు ఇట్టి అక్రమ ఇసుక కందుకూరు గ్రామ శివారు, చెరకుపల్లి గ్రామ శివారులో అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని సమాచారాము మేరకు డిండి స్టేషన్ ఆఫీసర్ మరియు సిబ్బంది తో ఆకస్మిక తనిఖీ చేసి అక్రమ రవాణా ఇసుక టాక్టర్ డ్రైవర్లకు పై కేసు నమోదు చేశామని తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడుతుందని తెలిపారు.



# క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ 2010 నిబంధనలు ఖచ్చితంగా పాటించాల్సిందే





- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూలై 23 (నిజం చెపుతాం)బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మెడికల్ రిజిస్ట్రేషన్ అథారిటీ జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు.వనపర్తి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 8 కొత్త ఆసుపత్రులు, 5 రెన్యువల్, కొత్తగా ఒక ఆయుష్, ఒక డెంటల్, 2 డయాగ్నస్టిక్ వెరసి 17 దరఖాస్తులు కమిటీ ముందుకు వచ్చాయి. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. శ్రీనివాస్ రెడ్డి, స్వచ్ఛంద సంస్థ నుండి చిన్నమ్మ థామస్ తో కూడిన కమిటీ సభ్యులు దరఖాస్తులను క్షుణ్ణంగా ప్రూటినీ చేసి నిబంధనలకు అనుగుణంగా ఉన్న వాటిని అనుమతి మంజూరు చేశారు.వైద్య ఆసుపత్రికి, డెంటల్, డయాగ్నస్టిక్ సెంటర్లలో తగిన సి.సి. టివి కెమెరాలు, పార్కింగ్, బయో వెస్ట్ మేనేజ్మెంట్ అగ్రిమెంట్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అనుమతి, అగ్ని మాపక నియంత్రికలతో పాటు ప్రాపర్టీ ట్యాక్స్ ఖచ్చితంగా ఉండాలని ఆదేశించారు.ఆసుపత్రి నుంచి వెలువడే బయో వేస్టేజ్ ను ఎక్కడంటే అక్కడ పడేయకుండా బయో వేస్టేజ్ మేనేజ్మెంట్ వారికే ఇచ్చి నాశనం చేయించాలని ఆదేశించారు.ప్రైవేట్ ఆసుపత్రుల్లో అవసరం లేకున్న సి.సెక్షన్ చేయవద్దని హెచ్చరించారు.లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం, నిబంధనలకు విరుద్ధంగా అబార్షన్లు వంటివి చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. జిల్లాలో ఎక్కడైనా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్లు తెలిస్తే 8897924875 నెంబరుకు ఫోన్ చేయాలని అట్టి పోస్టర్ ను ఆవిష్కరించారు.జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ మాట్లాడుతూ ప్రతి వైద్య ఆసుపత్రి ఆవరణలో, లోపల అవసరమైన చోట సి.సి కెమెరాలు తప్పకుండా పెట్టి నిర్వహించాలని, అదేవిధంగా తగిన పార్కింగ్ స్థలం ఉండేవిధంగా చూసుకోవాలని సూచించారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, జిల్లా వైద్య అధికారి డా. శ్రీనివాస్, జిల్లా ఉప వైద్య అధికారి డా. శ్రీనివాస్, చిన్నమ్మ థామస్, దరఖాస్తులు చేసుకున్న ఆసుపత్రుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# బాధితుడికి ఎల్ ఓ సి అందజేసిన వనపర్తి ఎమ్మెల్యే

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 23 (నిజం చెపుతాం) వనపర్తి నియోజకవర్గం ఖిల్లా ఘనపురం మండలం మల్కిమియన్పల్లి గ్రామం వసురాం తండా కు చెందిన పాత్లవత్ మన్యా నాయక్ మెరుగైన వైద్య చికిత్సలు చేయించుకునేందుకు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి రూ. 1,20,000 విలువగల ఎల్ ఓ సి నీ బుధవారం బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఇటీవల అనారోగ్యాని గురైన ఆయన కుటుంబం మెరుగైన వైద్య సేవలు పొందేందుకు ఆర్థిక పరిస్థితి సరిగా లేదని వనపర్తి శాసనసభ్యులు మేఘారెడ్డి నీ ఎల్ ఓ సి మంజూరు చేయాలని కోరగా అందుకు సానుకూలంగా స్పందించిన ఆయన ప్రభుత్వ తరఫున 1లక్షా 20 వేల రూపాయల విలువగల ఎల్ ఓ సి నీ మంజూరు చేయించి బాధిత కుటుంబ సభ్యులకి అందజేశారు.తమ వైద్య సేవ కోసం ఎల్ఓసి మంజూరు చేయించిన ఎమ్మెల్యే కి బాధ్యత కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో మండల నాయకులు సాయి చరణ్ రెడ్డి, మూడవత్ రవి నాయక్, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 23 (నిజం చెపుతాం) బుధవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించారు. వనపర్తి పట్టణ ఓ బి సి అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ కాలుకి ప్రమాదవశాత్తు గాయమైంది. ఈ నేపద్యంలో వనపర్తి పట్టణంలోని



ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయనను వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి బుధవారం పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. శ్రీరంగాపురం మండలం తాటిపాముల గ్రామ మాజీ ఎంపీటీసీ వెంకటయ్య కాలికి గాయమైన సంగతి తెలుసుకున్న ఎమ్మెల్యే బుధవారం వనపర్తి పట్టణంలోని తన ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న వెంకటయ్యను పరామర్శించి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. గత వారం రోజుల క్రితం వనపర్తి మండలం చిమనగుంటపల్లి గ్రామానికి చెందిన రోజమ్మ మృతి చెందింది బుధవారం నిర్వహించిన దశదినకర్మకు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరై రోజమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# నేషనల్ హ్యూమన్ రైట్స్ మేడ్చల్ జిల్లా చైర్మన్‌గా సగ్గు సాయికుమార్ నియామకం

**- ఉమెన్ వింగ్ రాష్ట్ర చైర్‌పర్సన్ ఎన్. ప్రవీణ**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 23 (నిజం చెపుతాం)ఘట్కేసర్, జూలై 22: జాతీయ మానవ హక్కులు మరియు సామాజిక న్యాయ సంఘం మేడ్చల్ జిల్లా చైర్మన్‌గా సగ్గు సాయికుమార్ అధికారికంగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఘట్కేసర్‌లోని సగ్గుటవర్స్ ప్రాంగణంలో గల రాష్ట్ర కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ సుక్కా డానియల్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సగ్గు వేణుమాధవ్, రాష్ట్ర అధ్యక్షుడు సర్వేందర్ ముఖ్య అతిథులుగా హాజరై, సాయికుమార్‌కు నియామక పత్రాన్ని లాంఛనంగా అందజేశారు. అదే కార్యక్రమంలో మసాద్ జనరల్ సెక్రటరీగా, నరేష్ జాయింట్ సెక్రటరీగా నియమితులయ్యారు. వీరికి కూడా అధికారిక ఐడీ కార్డులు, నియామక పత్రాలను చైర్మన్ కాసాల నాగరాజు, సౌత్ జోన్ చైర్మన్ డా. యాదవ రెడ్డి, ఉమెన్ వింగ్ రాష్ట్ర చైర్‌పర్సన్ ఎన్. ప్రవీణ, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మరియు స్పోక్స్ పర్సన్ డా. కొమ్ము వెంకన్న బాబు చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో పిసిసి మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సగ్గు అనిత, సంఘ కార్యకర్తలు సగ్గు పరమేశ్వరి, రాష్ట్ర వైస్ చైర్మన్ అశోక్ కుమార్, జనరల్ సెక్రటరీ జితేందర్ సింగ్ రానా, కంటోన్మెంట్ వాసి సీనియర్ న్యాయవాది ఏబెల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా తీర్పును అవమానించే విధంగా ఎమ్మెల్యేలను మాట్లాడిన రోజా క్షమాపణలు చెప్పాలి..

**- పల్లం సరోజినీ**



బాపట్ల (నిజం చెపుతాం) రోజా నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడు, గాలిలో గెలిచిన గాలి నా కొడుకులు ఎమ్మెల్యేలు అని అసభ్యకరంగా మాట్లాడటానికి కాస్తన్న సిగ్గుండాలి, మీకు అవకాశం ఇచ్చిన ఐదు సంవత్సరాలు ఏమి చేశారో, రేపు గెలిస్తే ఏదో చేస్తాము, చంపుతాం, నరుకుతామనే డైలాగులు సినిమాల వరకే పరిమితం అవుతాయి, నిజజీవితంలో కాదు, రాష్ట్రంలో అభివృద్ధి అనేది లేకుండా అవినీతిమయంతో గత మీ వైసీపీ పాలన పట్ల ప్రజలు విరక్తి చెంది మీకు 11 స్థానాలకే ప్రజలు పరిమితం చేసిన ఇంకా బుద్ధి మారలేదు, ప్రజా ప్రతినిధులు అనుకుంటున్నావా నీ ఇంట్లోని బానిసలనుకుంటున్నావా, నోరు అదుపులో లేకుంటే చాలా ఇబ్బందులు ఎదురవుతాయి, చేతనైతే అభివృద్ధికి సహకరించండి, లేదంటే రాష్ట్రంలో నిత్యం ఏదో ఒక సమస్య సృష్టించాలి ఏదో ఒక వివాదాలు అలజల్లుడు కలిగించాలని మీరు చూస్తూ ఉంటే,ప్రజలు ఈసారి 11 స్థానాలు కాస్త ఒక స్థానానికే పరిమితం చేస్తారు, కేంద్ర ప్రభుత్వంలోని మోడీ సహకారంతో రాష్ట్రంలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రివర్యులు నారా లోకేష్ మరియు కూటమి నాయకుల పాలనలో రాష్ట్రం అభివృద్ధి పరుగులు పెడుతుంటే మీ వైసీపీ నాయకులకు కళ్ళకు కనబడటం లేదేమో, తెలుగుదేశం జనసేన నాయకులు హైదరాబాదు పారిపోయారు రేపు విదేశాలు వెళ్లిపోతారు అని మీరు అంటుంటే ఆశ్చర్యం వేస్తుంది ఎవరు పారిపోతారు,ఎవరు ఉంటారు కాలం నిర్ణయిస్తుంది, ప్రజా సమస్యలపై అసెంబ్లీలో పోరాటం చేయలేని వ్యక్తులు బెంగళూరు ప్యాలెస్ లో దాక్కుని దొంగలు ఎవరో ప్రజలు మొత్తానికి తెలుసు అని బాపట్ల పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ జీవన్ ఒక ప్రకటనలో తెలిపారు

# మహిళలకు ఆత్మగౌరవం సాధించేందుకు మహాలక్ష్మి పథకం

**- వనపర్తి శాసనసభ్యులు మేఘా రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 23 (నిజం చెపుతాం)మహిళా సాధికారతతో పాటు నష్టాల్లో కూరుకుపోయిన ఆర్టీసీ ని లాభాల్లో తీసుకురావడానికి రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం కల్పించిందని వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. డిసెంబర్ 9, 2023 న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి మహాలక్ష్మి పథకం ప్రారంభించి నేటికి రాష్ట్రవ్యాప్తంగా 200 కోట్ల ప్రయాణాలు పూర్తి అయిన సందర్భంగా బుధవారం ఆర్టీసీ సంస్థ ఆధ్వర్యంలో వనపర్తి బస్ స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మహిళలకు సన్మాన కార్యక్రమానికి వనపర్తి శాసన సభ్యులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వము తెలంగాణ సెంటిమెంట్ మీద అధికారం పొంది ఆర్టీసీని భ్రష్టు పట్టించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఆర్టీసీకి పూర్వవైభం తీసుకురావడంతో పాటు మహిళలకు ఆత్మగౌరవం, ఆర్థిక సాధికారత సాధించేందుకు మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించి మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందన్నారు. తద్వారా 2023 డిసెంబర్ 9 నుండి ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు సాగించారని, ఇందుకు ప్రభుత్వం తరపున ఆర్టీసీకి రూ. 6680 కోట్లు విడతల వారిగా చెల్లించడం జరిగిందన్నారు. ఆర్టీసీకి ఆక్యుపెన్సీ పెరిగి నష్టాల్లో ఉన్న ఆర్టీసీ లాభాల బాట పట్టిందన్నారు. వనపర్తి బస్ డిపో ద్వారా 2014 నుండి 2023 వరకు ఆర్టీసీ రూ. 57 లక్షలు ఆర్జిస్తే, డిసెంబర్, 9 నుండి ఒక్క సంవత్సరంలోనే రూ. 12.4 కోట్లు, 2024-25 లో 23.09 కోట్లు, ఈ సంవత్సరంలో ఇప్పటి వరకు





7 కోట్లు లాభం ఆర్జించినట్లు తెలితాజేశారు. అహర్నిషలు కృషి చేస్తూ ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా కల్పిస్తున్నందుకు ఆర్టీసీ యాజమాన్యం, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఒక్క వనపర్తి జిల్లాలోనే 2.35 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం అన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాల్లో మహిళలకే మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు, వడ్డీ లేని రుణాలు, పెట్రోల్ బంకులు, ఆర్టీసీ బస్సులకు యజమానులను చేయడం, సోలార్ విద్యుత్ వంటి అన్ని పథకాలు మహిళలకే ఇస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఒక్కొక్కటిగా అమలు చేయడం జరుగుతుందని, రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోని ఇతర రాష్ట్రాలతో కాకుండా ప్రపంచంతో పోటీపడే విధంగా అభివృద్ధి సాధిస్తామని చెప్పారురాష్ట్ర రవాణా, బి.సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ త్వరలో వనపర్తి జిల్లాను సందర్శించనున్నారనీ ఈ సందర్భంగా వనపర్తి జిల్లాలో కొత్తగా 10 ఎలక్ట్రిక్ బస్సులను మంజూరు చేసి ప్రాత.భోయసవం చేయనున్నారని తెలిపారు. అదేవిధంగా సబ్ రిజిస్ట్రార్, ఆర్టీఏ కార్యాలయాలకు స్వంత భవనాలు మంజూరు చేసి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు తెలియజేశారు. అనంతరం వనపర్తి పట్టణం నుండి ప్రతిరోజూ ఆర్టీసీలో ప్రయాణం చేస్తున్న మహిళలను శాసన సభ్యులు శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ పి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఆర్టీసీ కనుమరుగయ్యే స్థితి నుండి లాభాల బాట పట్టి నేడు సిబ్బంది ప్రతి నెల సకాలంలో జీతభత్యాలు పొందే స్థాయికి ఎదిగింది అన్నారు. వనపర్తి బస్ స్టేషన్ లో కొత్తగా ప్లాట్ ఫారం లు ఏర్పాటు చేయాల్సి ఉందని, బస్సుల సంఖ్యను సైతం పెంచే విధంగా శాసన సభ్యులు కృషి చేస్తున్నారని తెలిపారు. డి.యం. ఆర్టీసీ వేణుగోపాల్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు స్వరూప, కాంగ్రెస్ పార్టీ మహిళ ప్రతినిధులు శ్రీలత రెడ్డి, మాజీ కౌన్సిలర్లు భువనేశ్వరి, జయసుధ, పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టులకు సంబంధించి భూసేకరణ వేగవంతం చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 23 (నిజం చెపుతాం)బుధవారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో నీటిపారుదల పెండింగ్ ప్రాజెక్టులకు భూసేకరణకు సంబంధించి ఆర్డీవో సుబ్రహ్మణ్యం తో కలిసి సంబంధిత శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణప సముద్రం కు సంబంధించి ఇప్పటివరకు కేవలం 18 ఎకరాలు మాత్రమే భూసేకరణ జరిగిందని, ఇంకా సేకరించాల్సిన భూమి కోసం పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. సర్వే చేసేందుకు పట్టాదారుల నుంచి ఏమైనా సమస్యలు ఉంటే వారికి అవగాహన కల్పించి ముందుకు వెళ్లాలని సూచించారు. బుద్ధారం రిజర్వాయర్కు సంబంధించి ఎస్డి ( సబ్ డివిజనల్ ) రికార్డ్, ఎంజాయ్మెంట్( అనుభవదారు రిపోర్ట్) రిపోర్ట్ సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. బీమా ప్రాజెక్టు ఏఐబిపి ప్రోగ్రాం కింద చేపట్టిన పనులకు





సంబంధించి పెండింగ్లో ఉన్న 26 ఎకరాలను వేగంగా సేకరణ చేయాలన్నారు. కాన్ చెరువు కాలువ నిర్మాణానికి సంబంధించి పెండింగ్ పనులను పూర్తి చేసేందుకు కావాల్సిన భూ సేకరణ వేగంగా పూర్తి చేయాలన్నారు. ఇందులో భాగంగా అటవీ భూమి సేకరణ కోసం సర్వే చేసి పరవేష్ పోర్టల్లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ నీటిపారుదల అధికారులకు సూచించారు. సమావేశంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, నీటిపారుదల కార్యనిర్వాహక ఇంజనీర్ మధు, ఇతర ఇంజనీరింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రజారంజక పాలన...








**- సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) జులై 23:-రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీను కూటమి ప్రభుత్వం అమలు చేయడం జరుగుతుందని, రాష్ట్రంలో ప్రజారంజక పాలన నడుస్తోందని, కూటమి ప్రభుత్వంపై ప్రజలు సానుకూలంగా ఉన్నారని రవాణా శాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారుసుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా స్థానిక 39 వ డివిజన్ నందు శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్ మల్లిపూడి నాగ దీపిక వీరేంద్ర కుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, శాసనమండలి సభ్యులు పేరా బత్తుల రాజశేఖర్, నియోజకవర్గ పరిశీలకులు దేశంశెట్టి లక్ష్మీనారాయణ పాల్గొని డివిజన్లో పర్యటించి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను స్థానిక ప్రజలకు వివరించి వారి అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. అడుగడుగునా స్థానిక ప్రజలు పూల వర్షంతో నీరాజనం పలికారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతం నిర్వహించి గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహార కిట్లు అందించి ఆశీర్వదించారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు అయిన సుమారు 7 లక్షల రూపాయలు చెక్ లను బాధిత కుటుంబాలకు మంత్రివర్యులు చేతుల మీదుగా అందజేశారు. అనంతరం మోటార్ లారీ ఓనర్స్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి చిత్రపటానికి మంత్రివర్యులు మండపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యే వనమాడి కొండబాబు చేతుల మీదుగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయడం జరుగుతుందని, ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్ర రాష్ట్రంలో ప్రజారంజక పాలన నడుస్తోందని, కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలు సానుకూలంగా ఉన్నారని, వైసిపి పార్టీ గత ఐదేళ్లలో చేసిన అవినీతి అప్రజాస్వామిక విధానాలను ప్రజలు మరువలేదని, గత వైసిపి పాలకులు దోపిడీయ ధ్యేయంగా పాలన సాగించారని, నేడు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే తల్లికి వందనం, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, పెన్షన్ల పెంపు సంక్షేమ పథకాలను దిగ్విజంగా ప్రజలకు అందజేయడం జరిగిందని, రాబోయే ఆగస్టు 15 నుంచి మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేయడం జరుగుతుందని, అదే విధంగా ఆటో కార్మికులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ గత వైసిపి ఐదేళ్ల పాలనలో ప్రజల భయపడి బతకవలసిన పరిస్థితి నెలకొందని, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత కాకినాడ నగరంలో గంజాయిని పూర్తిగా అరికట్టడం జరిగిందని, గత ప్రభుత్వంలో మంత్రులు ఆఫీసులకే పరిమితమై పాలన సాగించారని, నేడు కూటమి ప్రభుత్వంలో మంత్రులు ఎమ్మెల్యేలు నేరుగా ప్రజల్లోకి వెళ్లి సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించడం జరుగుతుందని, కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, సుంకర పావని తిరుమల కుమార్, తుమ్మల రమేష్, గదుల సాయిబాబా, %గాుఎణ% మెంటారావు, %వీణ% ఖాన్, %ాఖ% రహీమ్, ఒమ్మి బాలాజీ, పలివేల రవి అనంత కుమార్, కొల్లాబత్తుల అప్పారావు, చింతలపూడి రవి, చింతా పేర్రాజు, పెనుపోతు రాము, పెనుపోతు జీవరత్నం, తుమ్మల సునీత, దాసరి శ్రీను, ముత్యం, అల్లం రాజు, ఎలుపే శ్రీనివాస్, మట్ట చిన్ని, పట్టా ధనలక్ష్మి, పాలెపు రాజు, ఓలేటి పాండురంగ, బలసాడి శ్రీను, చొక్కా నానాజీ, రాముడు, వెలుగుబంటి రమణ, కాజా షేక్, తూరంగి లోకేష్, కొండపల్లి ఉమాశంకర్, అనిల్ కుమార్ జగన్నాథం, సవరపు సతీష్, శంకర్, కాలిద్ సఫల మహమ్మద్, దేవు జయలక్ష్మి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాల గంగాధర తిలక్‌కు ఘన నివాళి



మచిలీపట్నం, జూలై 23,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో. భారత దేశం గర్వించదగ్గ స్వాతంత్ర్య సమర యోధుడు బాల గంగాధర తిలక్ జయంతి వేడుకలు మచిలిప్ మచిలీపట్నంలో ఘనంగా జరిగాయి.అజ్మీర్ బాబా సేవా సమాజం ఆద్వర్యంలో నిర్వహించిన తిలక్ జయంతి వేడుకల్లో పాల్గొన్న పలువురు వక్తలు మాట్లాడుతూ బాలగంగాధర్ తిలక్ గొప్ప స్వాతంత్ర్య సమర యోధుడు అని పేర్కొన్నారు.ఆయన పోరాటానికి తెల్ల దొరలు భయపడిన సందర్భాలు వున్నాయని అన్నారు.ఎందరో గొప్ప నాయకులు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న తిలక్ విధానం వేరేవిధంగా వుండేదని చెప్పారు.ఆయన ధీరత్వం చూసి బ్రిటీష్ వారు గజ గజ ఓణికి పోయే వారని తెలిపారు.తెగింపుతో దూకుడుగా పోరాటం చేసేవారని చెప్పారు.ఆయనలో గొప్ప రచయిత కూడా వున్నారని,జైలు జీవితాన్ని గడిపే టప్పుడు అనేక విషయాలపై సమగ్రంగా తన రచల ద్వారా ప్రజలకు తెలియ జేసేవారని అన్నారు.గొప్ప దార్శనికుడు అని,అటువంటి గొప్ప దేశ భక్తుడుని స్మరించుకోవడం మన అదృష్టమని కొనియాడారు.తొలుత తిలక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ పీర్,సయ్యద్ బాజీ,గాంధీ,నితిన్,నరసింహ శాస్త్రి, షేరాలి,ఇస్మాయిల్,తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్లను కించపరిచే విధంగా వ్యవహరించకండి. వెల్లాల లలితమ్మ



ఆదోని జూలై 23 (నిజంన్యూస్ )మున్సిపల్ కమీషనర్ ఎం.కృష్ణ,మరియు చైర్మన్ లోకేశ్వరి మీరు ఇరువురు పట్టణములో ఏదైనా వార్డులో పర్యటించే సమయంలో ఆ వార్డు కౌన్సిలర్లకు కనీస సమాచారం ఇవ్వకుండా పర్యటించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నానని వెల్లాల లలితమ్మ తెలిపారు.మీకు ఆవార్డు ప్రజలు రాతపూర్వక పిర్యాదు చేసివుంటే ఆ వార్డులో పర్యటించి వెంటనే సమస్య పరిష్కారం చేసేటట్లు అయినా లేదా అత్యవసర పరిస్థితుల్లో పర్యటించిన మీకు మీరు సర్దిచెకోవచ్చు కానీ స్థానిక కౌన్సిలర్ కి సమాచారం ఇవ్వకుండా మీరు వార్డులో తిరిగి మీ కౌన్సిలర్ సరిగా పట్టించుకోవడం లేదు లేకపోతే సరిగా పనిచేయడం లేదని విమర్శలు చేయడం మీకు తగదని దీనిని తీవ్రంగాఖండిస్తున్నానని వెల్లాల.లలితమ్మ మండిపడ్డారు.మీరు ఇరువురు కూడా ఒక పార్టీ ప్రతినిధులుగా వార్డులలో పర్యటించడం సరైన పద్ధతి కాదని అభ్యంతరం వ్యక్తం చేశారు.మా వార్డులో నేను మీ దృష్టికి కౌన్సిల్ దృష్టికి తీసుకువచ్చిన ఒక్క సమస్యను కూడా పరిష్కారం చేయకుండా మా వార్డులో మీరు పర్యటించడం మంచి పద్ధతి కాదని లలితమ్మ దుయ్యబట్టారు.ముందుముందు ఇలాగే చేస్తే ఖచ్చితంగా నిరసనలు ఎదుర్కోవలసి వస్తుందని లలితమ్మ హెచ్చరించారు.

# మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో ఈ నెల 29 న జాబ్ మేళా






ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో.. జూలై 23..నిజం చెపుతాం న్యూస్... రామచంద్రపురం పట్టణంలోని మోడరన్ విద్యా సంస్థల ఆవరణలో ఈనెల 29వ తేదీన ఉదయం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పర్యవేక్షణలో వికాస ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మొత్తం 757 పోస్టులను ఈ జాబ్ మేళాలో భర్తీ చేసే అవకాశం ఉందన్నారు. వివిధ ప్రముఖ కంపెనీల ప్రతినిధులు జాబ్ మేళాలో పాల్గొంటారని పేర్కొన్నారు. 35 సంవత్సరాల వయసు లోపుగల టెన్త్,ఇంటర్,డిగ్రీ,డిప్లమా, బీటెక్ పీజి అర్హత గల అభ్యర్థులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చు అని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 8897561541,9989805554 మొబైల్ నెంబర్లకు సంప్రదించాలన్నారు. ఆసక్తి అర్హత గల యువత ఈ జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

# అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి...

**- కలెక్టర్ వెంకట మురళి**



బాపట్ల( నిజం చెపుతాం) అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు .బుధవారం స్థానిక కలెక్టరేట్ లోఅక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి తీసుకోవలసిన చర్యల పై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూఅక్షరాస్యత పెంపుకు బహుశాఖల సమన్వయంతో పనిచేయాలన్నారు. అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని గ్రామ స్థాయిలో వయోజన విద్యా కేంద్రాల ఏర్పాటుపై దృష్టి సారించాలన్నారు. "ఉల్లాస్" %-% అక్షర ఆంధ్ర కార్యక్రమంలో జీవితాంతం నేర్చుకునే అవకాశాల కల్పన కోసం కేంద్ర ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. మానవ కేంద్రితంగా ఉల్లాస్‌ను అమలు చేయాలని కలెక్టర్ అన్నారు.ఆర్థిక అక్షరాస్యత, సాంకేతిక అక్షరాస్యత, క్రియాత్మక అక్షరాస్యత సాధించే దిశగా అడుగులు వేయాలని ఆయన చెప్పారు.అక్షర ఆంధ్ర అమలులో వలంటీర్లు , ఉపాధ్యాయులు, విద్యాసంస్థల పాత్ర కీలకమని ఆయన అన్నారు. అక్షర ఆంధ్ర కార్యక్రమం పటిష్టంగా నిర్వహించడానికి అందరూ సహక రించాలని ఆయన కోరారు. అక్షర ఆంధ్ర కార్యక్రమం స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యం తో అమలు చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో-%ూ%4 మార్గదర్శకులతో గ్రామాలలో ఉన్న నిరక్షరాసులను మ్యాపింగ్ చేయాలన్నారు. నిరక్ష్యరాసులపై మార్గదర్శకుల పర్యవేక్షణ ఉండాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో వయోజన విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ నరసింహారావు,, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్,జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రాధా మాధవి,విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల నిర్లక్ష్యానికి సామాన్య భక్తులు బలి కావాల్సిందేనా

**- దేవాలయ అధికారి మొండి వైఖరితో భక్తులకు ఇబ్బందులు**




ఆదోని డివిజన్ జూలై 23 (నిజం న్యూస్) కౌతాళం మండలంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన ఉరుకుంద ఈరన్న స్వామి వారి శ్రావణమాస ఉత్సవాలు జూలై 25వ నుండి ప్రారంభం కానున్నాయి దేవాలయం అధికారులు భక్తుల కోసం 2వ కళ్యాణకట్టను ఎల్ఎల్సీ కాలువ పక్కన నిర్మాణం తలపెట్టారు నిర్మాణానికి 11 కె.వి విద్యుత్ వైర్లు అడ్డంగా ఉన్నాయని వాటిని తొలగించాలని జూలై 08 వతేదీన జరిగిన దేవాలయ కోఆర్డినేషన్ సమావేశం నందు విద్యుత్ అధికారులకు తెలపడం జరిగింది అందుకు విద్యుత్ అధికారులు 11కే వి ఫీడర్ ను తొలగించేందుకు అయ్యే ఖర్చును అంచనా వేసి జూలై 08న పై అధికారులకు పంపారు వర్క్ ఆర్డర్ మంజూరు ఆయిన వెంటనే డిమాండు నోటీసు 21వతేది దేవాలయ డిప్యూటీ కమిషనర్ కు అందజేశారు అయితే దానికి సంబంధించి అంత డబ్బులను మేము చెల్లించలేమని విద్యుత్ అధికారులే ఉచితంగా పనిచేయాలని బెదిరిస్తూ నీ అంతు చూస్తానని చేయకపోతే నిన్ను ఇక్కడి నుండి ట్రాన్సర్ చేయిస్తానని అలాగే లక్షలాది మంది మంది భక్తుల ముందు మీ విద్యుత్ అధికారుల యొక్క నిర్లక్ష్యం గురించి మైక్ లో భక్తులకు తెలుపుతానని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని విద్యుత్ అధికారి నరసన్న కౌతాళం సిఐ కు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు అయితే సబ్ కలెక్టర్ కు వెళ్లి పిర్యాదు చేయాలని తెలిపారని అన్నారు అందులో భాగంగా సబ్ కలెక్టర్ కు బుధవారం ఫిర్యాదు చేశామని అన్నారు అదే విధంగా దేవాలయం ఆవరణంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న షాపుల వారికి మినిమం కరెంట్ బిల్లుతో అదనపు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసే వారిని ప్రస్తుతం ఉన్న దేవాలయ అధికారి అది కూడా చెల్లించేది లేదని మీరు ఎలా ఏర్పాటు చేయరో చూస్తానని బెదిరించడం జరిగిందని విద్యుత్ అధికారి ఆవేదన వ్యక్తం చేశారు ఎల్ఎల్సీ కాలువ సమీపంలో కళ్యాణకట్ట నిర్మాణానికి అడ్డంగా ఉన్న 11 కేవీ ఫీడర్ షిఫ్ట్ చేయాలంటే కచ్చితంగా వర్క్ ఆర్డర్ ఉండాలని మెటీరియల్ ప్రోక్యూర్ మెంట్ చేసిన తర్వాతే మార్పు చేయాల్సి ఉంటుందని కానీ ప్రస్తుతం ఉత్సవాలకు రెండు రోజులు మాత్రం సమయం ఉందని డబ్బులు కట్టకపోవడం వల్ల పని ప్రారంభించలేదని కేవలం దేవాలయ అధికారి మొండి వైఖరి వల్లే దేవాలయానికి వచ్చే భక్తులు ఇబ్బందులకు గురికావాల్సినటువంటి పరిస్థితి ఏర్పడిందని కావున ఎప్పటిలాగే కనీస చార్జి విద్యుత్ చార్జీలను చెల్లిస్తే అదనపు విద్యుత్ ట్రాన్సర్ ను ఏర్పాటు చేస్తామని అలాగే 11 కెవి విద్యుత్ ఫీడర్ షిఫ్టింగ్ కు సంబంధించిన డబ్బులను చెల్లిస్తే షిఫ్టింగ్ చేయుటకు సాధ్యమవుతుందని కాకపోతే సమయం కేవలం రెండు రోజులు ఉన్నందున పని చేయుటలో ఆలస్యం అవుతున్నదని తెలియజేస్తున్నామని విద్యుత్ అధికారులు తెలిపారు

# పొగాకు రహిత సమాజాన్ని నిర్మిద్దాం








నిజం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి జులై 23తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం పందలపాక శ్రీ పడాల పెద్ద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పొగాకు ఉత్పత్తుల వినియోగంపై అవగాహన కార్యక్రమాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిర్ల శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో వ్యాయామ దర్శకులు ద్వారంపూడి యువరాజు రెడ్డి సారధ్యంలో విద్యార్థులచే నిర్వహించారు.ముందుగా పాఠశాల ప్రార్థన సమయంలో సామూహిక పొగాకు వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు అనంతరం పందలపాక గ్రామ పురవీధులలో పొగాకు వ్యతిరేక నినాదాలతో ర్యాలీ నిర్వహించారు పందుల పక్క దూది మిల్లు వద్ద విద్యార్థులు ఉపాధ్యాయులు మానవహారాన్ని నిర్మించి ప్రజలకు అవగాహన కల్పించే విధంగా నినాదాలు చేశారు విద్యార్థులచే పొగాకు వ్యతిరేక త కు కట్టుబడి ఉంటామని గ్రామస్తులచే సంతకాల సేకరణ నిర్వహించారు విద్యార్థులు నిర్వహిస్తున్న పొగాకు వ్యతిరేక గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో చాలామంది పొగాకు ఉత్పత్తులను విరివిగా ఉపయోగించి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని వీటి వాడకం వల్ల నోరు జీర్ణాశయం ప్రేగులకు క్యాన్సర్ ఒకే అవకాశం ఉందని కాలేయం దెబ్బతింటుందని అనేక వ్యాధులు ప్రబులుతాయని తెలిపారు ప్రతి ఒక్కరు బాధ్యతగా నేను నా కుటుంబం నా సమాజం అనే విధంగా ఆలోచించి పొగాకు రహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని ఆయన కోరారు కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కోనాల సత్తిరాజు,ఉపాధ్యాయ ప్రతినిధి కర్రీ వీర్రెడ్డి,సూర్యచంద్ర, రమణ,శేఖర్ నాగరత్నం పాధ్యాయుని,ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు

# గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేసిన బాపట్ల శాసన సభ్యులుకి ధన్యవాదాలు....తాండ్ర సాంబశివరావు



బాపట్ల( నిజం చెపుతాం) బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం నల్లమోతు వారి పాలెం గ్రామంలో చేతి పంపులు లేని నిరుపేదలకు చేతి పంపులు వేయుటకు మండల పరిషత్ నిధుల నుండి గ్రామానికి నిధులు మంజూరు చేసిన బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజుకి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియ జేసిన నల్లమోతు వారి పాలెం సెగ్మెంట్ ఎంపిటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు. ఎంపిటీసీ తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ, కుల మతాలకు అతీతంగా చేతి పంపులు లేని నిరుపేదలను గుర్తించుట కొరకు తానే స్వయంగా ఇంటింటికి తిరిగి సర్వే చేసి అర్హులను గుర్తించటం జరుగుతుంది అని తెలియ జేశారు. ప్రతి ఇంటికి తిరిగి ప్రజల కష్టాలను తెలుసుకోవటం, నిజమైన నిరుపేదలను గుర్తించి వారికి సహాయం చేయటం ప్రజా ప్రతినిధిగా తన బాధ్యత అని ఎంపిటీసీ తాండ్ర సాంబశివరావు తెలిపారు. తన సెగ్మెంట్ లో నిధులు మంజూరు చేసిన శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజుతో పాటు లిఎంపీపీ యారం వనజ మరియు ఎంపిడిఓ అద్దూరి శ్రీనివాసరావు లకు కూడా ఎంపీటీసీ సభ్యులు తాండ్ర ధన్యవాదాలు తెలియ జేశారు.గ్రామంలో బాధ్యత కలిగిన ప్రజా ప్రతినిధిగా స్వయంగా తానే తిరుగుతూ అందరిని అప్యాయంగా పలకరిస్తూ అర్హులను గుర్తించే కార్యక్రమం చేపట్టిన ఎంపిటీసీ తాండ్ర సాంబశివరావు పలువురు ప్రజాప్రతినిధులకు ఆదర్శంగా నిలుస్తారు అని ప్రజలు అభినందిస్తూ కొనియాడటం విశేషం.ఇంటింటికి తిరిగి సర్వే చేసే కార్యక్రమంలో ఎంపిటీసీ సభ్యులు తాండ్ర సాంబశివరావు తో కలిసి టీడీపీ గ్రామ పార్టీ ఇంచార్జి మునిపల్లె చిన్న, నాయకులు దొడ్డక షరీఫ్ యాదవ్, కార్తీక్, పులుగు సంజీవరావు, వెంకటేశ్వర్లు, లక్ష్మీ నారాయణ, రావినూతల అనిల్, అలీబాబు, పంచాయతీ వార్డు మేంబర్ పద్మ మొదలగు వారు పాల్గొన్నారు .

# రాజకీయాల్లో దివ్యాంగులకు ప్రాధాన్యం ఇవ్వాలి

**- సాధికారత దినోత్సవంలో దద్దరిల్లిన దివ్యాంగుల నినాదాలు**



ఆదోని, (నిజం న్యూస్), జూలై 23కర్నూలు జిల్లాలో దివ్యాంగుల సాధికారత ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జూలై 22న ఘనంగా జరిగాయి. కర్నూలు జిల్లాలో ఉన్న కల్లూరు రిజిస్ట్రేషన్ సమీపంలోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి దాదాపు 500 మంది దివ్యాంగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు బీసీ నాగరాజు,రాష్ట్ర ఉపాధ్యక్షుడు కమతం వెంకటేష్, మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్లుగా రాజకీయాల్లో దివ్యాంగులకు స్థానం దక్కలేదని, ఇప్పటికైనా అయినా 12 అసెంబ్లీ, 5 పార్లమెంటు స్థానాలను రిజర్వ్ చేయాలని కోరారు. "పోరాడితే పోయేది ఏమి లేదు, బానిస సంకెళ్లు తప్ప" అని ఉద్వేగభరితంగా వ్యాఖ్యానించారు. ప్రతి దివ్యాంగుడు చైతన్యంతో ముందుకు వచ్చి హక్కుల కోసం పోరాటం చేయాలన్నారు ఈ కార్యక్రమంలో .ప్రధాన కార్యదర్శి శివశంకర్, ఆల్ఫ్రెడ్ రాజు, నీలం జోష్ బాబు తదితరులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# కాకినాడ తీరప్రాంత రక్షణకు కేంద్రం తక్షణ చర్యలు తీసుకోవాలి...

### - లోక్ సభలో ప్రస్తావించిన ఎంపీ ఉదయ శ్రీనివాస్



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు) జులై 23:- సముద్ర అలల కారణంగా కోతకు గురవుతున్న కాకినాడ తీర ప్రాంతాన్ని రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో భాగంగా ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ బుధవారం లోక్ సభ లో రూల్ 377 కింద ఈ అంశాన్ని లేవనెత్తారు. జాతీయ తీర పరిశోధనా కేంద్రం నివేదిక ప్రకారం కాకినాడ తీర ప్రాంతంలో 52.8% భూభాగం కోతకు గురవుతుందన్నారు, ఇది ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే అత్యధిమని,దీనివల్ల తీరప్రాంత గ్రామాలైన ఉప్పాడ, నేమాం, కొమరగిరి, అమీనాబాద్, సుబ్బంపేట వంటి గ్రామాల్లో ఇప్పటి వరకు 650 ఎకరాల భూమి, 1000 పైగా ఇళ్ళు సముద్రంలో కలిసిపోయినట్టు నివేదికలు చెబుతున్నాయన్నారు. ఈ సమస్య వల్ల మత్స్యకారులు, రైతులతో పాటు జాతీయ ఖ్యాతిగాంచిన ఉప్పాడ జమదాని చీరలు తయారు చేసే చేనేత కార్మికుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు.కోత రక్షణకు ఇప్పటి వరకు ఉపయోగించిన సీ వాల్స్, జియో బ్యాగ్స్ లు సత్ఫలితాలు ఇవ్వలేదని. శాశ్వత పరిష్కారం కోసం కాకినాడ కోస్టల్ ఎరోషన్ మిటిగేషన్ ప్రాజెక్ట్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖ, జాతీయ తీర పరిశోధనా కేంద్రం ( ఎన్ సి సి ఆర్ ) సహకారంతో రూపొందించిందని, రూ. 323 కోట్లు వ్యయంతో రూపొందించిన ఈ ప్రాజెక్ట్ లో టెట్రాపాడ్, సీ వాల్స్, గ్రోయిన్స్, బీచ్ నరిష్మెంట్ తో కోతకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు. హోం మంత్రిత్వ శాఖ ఈ ప్రాజెక్ట్ ను త్వరితగతిన ఆమోదించి, జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ ( ఎన్ డి ఎం ఏ ) ద్వారా తక్షణం అమలు చేయాలని, తద్వారా కాకినాడ తీరప్రాంత ప్రజల ప్రాణాలు, ఆస్తులు, సంపదను కాపాడవచ్చునని తెలిపారు.

# నీటి కుంటలతో ఉద్యాన రైతులు మెరుగైన ఆదాయ వనరులను పెంపొందించు కోవచ్చు

### -జిల్లా కలెక్టర్ షణ్మోహన్



కాకినాడ, జూలై 23 (నిజం ప్రతినిధి):నీటి కుంటలతో ఉద్యాన రైతులకు మెరుగైన ఆదాయ వనరులను పెంపొందించుకోవచ్చని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు.బుధవారం శంఖవరం మండలం కత్తిపూడి గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పనుల్లో భాగంగా ఉద్యాన రైతు గాబు జనార్ధనరావు పొలంలో నిర్మించిన నీటి కుంటను ఆయన..జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) అధికారులతో కలిసి పరిశీలించారు. రైతుతో మాట్లాడి సాగు చేస్తున్న ఉద్యాన పంటల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన..అధికారులతో కలిసి కొబ్బరి మొక్కను నాటారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ వర్షపు నీరు వృథాగా పోకుండా భూమిలోకి ఇంకించేందుకు నీటి కుంటలు ఉపయోగ పడతయన్నారు. ప్రధానంగా నీటి కుంటలతో ఉద్యాన రైతులు మెరుగైన ఆదాయ వనరులను పెంపొందించుకోవచ్చన్నారు. జిల్లాలో 2,500 నీటి కుంటలు లక్ష్యం కాగా, ఇప్పటివరకు 860 నీటి కుంటలు నిర్మించినట్లు ఆయన తెలిపారు. ఉద్యాన రైతులకు బహుళ ఆదాయాన్ని అందించే నీటి కుంటలను జిల్లాలో ప్రతి రైతు విధిగా ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో డ్వామా పీడీ ఎ. వెంకటలక్ష్మి, ఎంపీడీవో లక్ష్మి రెడ్డి, ఏపీడి పి.జగదాంబ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం ప్రధాన ఎడమ కాలువ పనులపై దృష్టి పెట్టి వేగవంతం చేయాలి



కాకినాడ, జూలై 23 (నిజం ప్రతినిధి):పోలవరం ప్రధాన ఎడమ కాలువ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టి వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.బుధవారం తుని మండలం కుమ్మరిలోవ వద్ద జరుగుతున్న పోలవరం ఎడమ కాలువ పనులను జిల్లా కలెక్టర్ షణ్మోహన్,రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే, పోలవరం ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ తుని మండలం కుమ్మరిలోవ వద్ద పోలవరం ఎడమ కాలువకు సంబంధించి 120 కిలోమీటర్ల పరిధిలో జరుగుతున్న పనులను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించడం జరిగిందన్నారు. సుమారుగా గత 12 సంవత్సరాలుగా వివిధ కారణాలతో ఆగిపోయిన పోలవరం ప్రధాన ఎడమ కాలువ పనులు ఈ మధ్య కాలంలో తిరిగి ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. కుమ్మరిలోవ కాలనీ వాసుల సహకారంతో ఇప్పటివరకు 30 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తొలగించడం జరిగిందని ఇంకా సుమారుగా 50 లక్షల క్యూబిక్ మీటర్ల వరకు పనులు జరగాల్సి ఉందని ఆయన తెలిపారు. పోలవరం ఎడమ కాలువ పనులపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నందున రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. కాలనీవాసుల చిన్న చిన్న సమస్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించి పరిష్కారానికి అవసరమైనా చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ వెంట పెద్దాపురం ఆర్డీవో కె. శ్రీరమణి, పోలవరం ఎడమ కాలువ ఎస్ఈ ఏసుబాబు, ఈఈ గోవిందరాజు, తుని తహసీల్దార్ జీవీ.ప్రసాద్, ఇతర ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో రహదారి భద్రతను మరింత పెంపొందిస్తాం

### - రాష్ట్ర రవాణా,యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

కాకినాడ, జూలై 23 (నిజం ప్రతినిధి):సిబ్బంది, వాహనాలు, ఆధునిక సాంకేతికలతో రవాణా శాఖను బలోపేతం చేసి రాష్ట్రంలో రహదారి భద్రతను మరింత పెంపొందిస్తామని రాష్ట్ర రవాణా, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.బుధవారం మంత్రి రాంప్రసాద్ రెడ్డి కాకినాడ పర్యటనలో భాగంగా, మద్యాహ్నం స్థానిక జిల్లా రవాణా అధికారి కార్యాలయంలో రవాణా శాఖ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి శాఖా పరమైన కార్యక్రమాల అమలు ప్రగతి, వాటి నిర్వహణలో అధికారులు, సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను సమీక్షించారు. ఈ సందర్భంగా రవాణా శాఖలో పారదర్శకత, సమర్థ సేవల కల్పన, ఆదాయ వృద్ధి, రహదారి భద్రత తదితర అంశాలపై ఆయన అధికారులకు మార్గదర్శకాలను జారీ చేసారు. గత ప్రభుత్వం కేవలం ఆదాయ సేకరణకే ప్రాధాన్యత ఇచ్చి, సిబ్బంది, వాహనాలను కల్పించకుండా రవాణా శాఖను నిర్లక్ష్యం చేసి నిర్వీర్యం చేసిందన్నారు. రవాణా శాఖలో ఖాళీగా ఉన్న ఆర్టిఓ, డిటిసి, ఎఓ, యంవిఐ, ఓయంవిఐ, ఇతర కేడర్ పోస్టులను భర్తీ చేసి, వాహనాలు, ఇతర కనీస అవసరాలను కల్పించి శాఖకు పూర్వ వైభవాన్ని తెస్తామన్నారు. అలాగే జిల్లాల విభజన జరిగాక, చాలా జిల్లాల్లో రవాణా శాఖ కార్యాలయాలకు సరైన భవనాలు కూడా లేవని, త్వరలో అన్ని కార్యాలయాలకు భవనాల నిర్మించేందుకు ప్రతిపాదించామన్నారు. రహదారి ప్రమాదాల నివారణలో పోలీస్, రవాణా శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. గ్రీన్ టాక్స్ రద్దు చేయడం వల్ల ఆదాయ సేకరణ తగ్గినప్పటికీ, ఎన్ ఫోర్స్ మెంట్ కార్యక్రమాలను పటిష్టంగా నిర్వహించడం, ఫీజులు, జరిమానాలను సమర్ధవంతంగా వసూలు చేయడం ద్వారా ఆదాయ సేకరణ లక్ష్యాలను సాధించాలని అధికారులను మంత్రి సూచించారు. రహదారి భద్రతా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలలో అవగాహన, ఆచరణ పెంచాలని కోరారు. ఓవర్ లోడింగ్, డ్రంకెన్ డ్రైవ్ లను నిరోధించి, రోడ్డు ప్రమాదాలను నివారించాలన్నారు. క్షేత్ర స్థాయిలో రవాణా ఎదుర్కొంటున్న సమస్యలన్నిటి పరిష్కారానికి తగు చర్యలు చేపడతామని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి రాంప్రసాద్ రెడ్డి కోరారు. సమావేశంలో రహదారి భద్రత సందేశాలతో రవాణా శాఖ ప్రచురించిన పోస్టర్ ను మంత్రి ఆవిష్కరించారు.అనంతరం మంత్రి మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించి రవాణా శాఖ ద్వారా చేపడుతున్న వివిధ కార్యక్రమాలపై వివరించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నివారించి ఆంధ్రప్రదేశ్ ను జీరో ఏక్సిడెంట్ రాష్ట్రంగా మలచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఒక జీవితం విలువ, ప్రమాదంలో ఎవరైనా మరణిస్తే ఆవ్యక్తి కుటుంబం పడే వేదన వివరించి, రహదారి భద్రత, ప్రమాదాల నివారణకు పాటించ వలసిన జాగ్రత్తల గురించి పేరెంట్-టీచర్ మీటింగులు, సభలు, సమావేశాలు, సదస్సులలో ప్రజలకు రవాణా శాఖ వివరిస్తోందన్నారు. రవాణా శాఖను కేవలం ధనార్జన శాఖగా మాత్రమే కూటమి ప్రభుత్వం చూడటం లేదని, సుమారు 130 కోట్ల రూపాయల ఆదాయం కోల్పోతున్నా వాహన దారుల సంక్షేమాన్ని కూడా పరిగణలోకి తీసుకుని గ్రీన్ టాక్స్ ను రద్దు చేసిందన్నారు. రాష్ట్రంలోని అన్ని పాఠశాల బస్సుల ఫిట్ నెస్ తనిఖీలు నూరు శాతం పూర్తి చేసామన్నారు. రహదారి ప్రమాదాల నివారణలో పోలీస్, రవాణా శాఖలు సమన్వయంతో రాజీలేని కృషి చేస్తున్నాయన్నారు. జీవనం కోసం వాహనాలు నడుపుకుంటున్న పేదలకు, వాహనం ఉందన్న కారణంగా తల్లికి వందనం పథకం సహాయం అందటంలేదని ప్రభుత్వ దృష్టికి వచ్చిందని, త్వరలోనే దీనికి పరిష్కారం కల్పిస్తామన్నారు. సూపర్-6 హామీలలో భాగంగా వచ్చే ఆగష్టు-15వ తేదీ నుండి మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు సన్నాహాలు



చేపట్టామని, ఇందుకు అవసరమైన మేరకు సుమారు 1400 బస్సులు ఆర్టీసీ కొనుగోలు చేస్తోందని మంత్రి తెలిపారు. అలాగే సుమారు 2000 ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేసి ఆర్టీసీకి పూర్వ వైభవం తెస్తున్నామన్నారు. ఆర్టీసీ డ్రైవర్లకు నైట్ ఆవుట్ అలవెన్స్ పెంచుతున్నామని, ప్రయివేట్ కార్గో సంస్థలకు ధీటుగా, ఎఎన్ఎల్ సర్వీస్ లో డోర్ డెలివరీ సేవలు ప్రవేశ పెడుతున్నామన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం కల్పిస్తే తమ వృత్తికి విఘాతం కలుగుతుందని ఆటో డ్రైవర్లు ఆందోళన చెందనవసరం లేదని, వారి సంక్షేమానికి అవసరమైన చర్యలను ప్రభుత్వం చేపడుతోందని మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల కనుగుణంగా రాష్ట్రంలోని ప్రతి జిల్లాల్లో ఒక ఎటిఎస్ ఫిట్ నెస్ సెంటర్లు ఏర్పాటు జరుగుతోందని, ఈ కేంద్రాలకు దూరంగా ఉన్న వాహనదారులకు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మరిన్ని ఎక్కువ సెంటర్లు ఏర్పాటుకు ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు. ఆధునిక టెక్నాలజీ వినియోగం ద్వారా రవాణా శాఖ సేవలలో దళారుల ప్రమేయాన్ని పూర్తిగా నివారిస్తామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, జిల్లా రవాణా అధికారులు కె.శ్రీధర్ (కాకినాడ), ఆర్.సురేష్ (తూగో), డి.శ్రీనివాస్(బిఆర్ఏ-కెఎస్), ఆర్టిఓ జి.వి.శివారెడ్డి, యంవిఐలు, రవాణాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ప్రజారంజక పాలన,సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

### -రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.





కాకినాడ, జూలై 23 (నిజం ప్రతినిధి):రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీను కూటమి ప్రభుత్వం అమలు చేయడం జరుగుతుందని, రాష్ట్రంలో ప్రజారంజక పాలన నడుస్తోందని, కూటమి ప్రభుత్వంపై ప్రజలు సానుకూలంగా ఉన్నారని రవాణా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా స్థానిక 39 వ డివిజన్ నందు శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్ మల్లిపూడి నాగ దీపిక వీరేంద్ర కుమార్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, శాసనమండలి సభ్యులు పేరా బత్తుల రాజశేఖర్, నియోజకవర్గ పరిశీలకులు దేశంశెట్టి లక్ష్మీనారాయణ పాల్గొని డివిజన్లో పర్యటించి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను స్థానిక ప్రజలకు వివరించి వారి అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. అడుగడుగునా స్థానిక ప్రజలు పూల వర్షంతో నీరాజనం పలికారు.అనంతరం గర్భిణీ స్త్రీలకు సామూహిక సీమంతం నిర్వహించి గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహార కిట్లు అందించి ఆశీర్వదించారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరు అయిన సుమారు 7 లక్షల రూపాయలు చెక్ లను బాధిత కుటుంబాలకు మంత్రివర్యులు చేతుల మీదుగా అందజేశారు. అనంతరం మోటార్ లారీ ఓనర్స్ అండ్ వర్కర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి చిత్రపటానికి మంత్రివర్యులు మండపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యే వనమాడి కొండబాబు చేతుల మీదుగా పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయడం జరుగుతుందని, ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్ర రాష్ట్రంలో ప్రజారంజక పాలన నడుస్తోందని, కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలు సానుకూలంగా ఉన్నారని, వైసిపి పార్టీ గత ఐదేళ్లలో చేసిన అవినీతి అప్రజాస్వామిక విధానాలను ప్రజలు మరువలేదని, గత వైసిపి పాలకులు దోపిడీయ ధ్యేయంగా పాలన సాగించారని, నేడు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే తల్లికి వందనం, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, పెన్షన్ల పెంపు సంక్షేమ పథకాలను దిగ్విజంగా ప్రజలకు అందజేయడం జరిగిందని, రాబోయే ఆగస్టు 15 నుంచి మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేయడం జరుగుతుందని, అదే విధంగా ఆటో కార్మికులకు ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రాష్ట్రంలో త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ గత వైసిపి ఐదేళ్ల పాలనలో ప్రజల భయపడి బతకవలసిన పరిస్థితి నెలకొందని, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత కాకినాడ నగరంలో గంజాయిని పూర్తిగా అరికట్టడం జరిగిందని, గత ప్రభుత్వంలో మంత్రులు ఆఫీసులకే పరిమితమై పాలన సాగించారని, నేడు కూటమి ప్రభుత్వంలో మంత్రులు ఎమ్మెల్యేలు నేరుగా ప్రజల్లోకి వెళ్లి సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించడం జరుగుతుందని, కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, సుంకర పావని తిరుమల కుమార్, తుమ్మల రమేష్, గదుల సాయిబాబా, ఏవిడి మెంటారావు, ఎండి ఖాన్, ఎస్.కె రహీమ్, ఒమ్మి బాలాజీ, పలివేల రవి అనంత కుమార్, కొల్లాబత్తుల అప్పారావు, చింతలపూడి రవి, చింతా పేర్రాజు, పెనుపోతు రాము, పెనుపోతు జీవరత్నం, తుమ్మల సునీత, దాసరి శ్రీను, ముత్యం, అల్లం రాజు, ఎలుపే శ్రీనివాస్, మట్ట చిన్ని, పట్టా ధనలక్ష్మి, పాలెపు రాజు, ఓలేటి పాండురంగ, బలసాడి శ్రీను, చొక్కా నానాజీ, రాముడు, వెలుగుబంటి రమణ, కాజా షేక్, తూరంగి లోకేష్, కొండపల్లి ఉమాశంకర్, అనిల్ కుమార్ జగన్నాథం, సవరపు సతీష్, శంకర్, కాలిద్ సఫల మహమ్మద్, దేవు జయలక్ష్మి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్ఫూర్తిదాయకంగా చంద్రశేఖర్ ఆజాద్ జయంతి కార్యక్రమం



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం,)చల్లా శ్రీనివాస్ జిల్లా బ్యూరో.. జూలై 23.నిజం చెపుతాం న్యూస్.భారత స్వాతంత్ర సమర యోధుడు, విప్లవ వీరుడు చంద్రశేఖర్ ఆజాద్ 119వ జయంతి సందర్భంగా చంద్ర శేఖర్ అజాద్ బాటలో విద్యార్థులు పయనించాలని - రామచంద్ర పురం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు పి. మురళీ మోహన్ పిలుపునిచ్చారు. ఈ సభకు పీడీఎస్ యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్ధూ అధ్యక్షత వహించారు.రామచంద్రపురం మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పిల్లి మురళీ మోహన్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర సమరంలో రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన విప్లవ వీరుడు చంద్రశేఖర్ ఆజాద్ అన్నారు. మాతృదేశ విముక్తి కోసం చిన్న వయసులోనే ప్రాణాలర్పించారు అన్నారు. చంద్రశేఖర్ ఆజాద్ జీవితం యువతకు ఉదాత్తమైన మార్గదర్శకం. ఆయన త్యాగాలు, సిద్ధాంతాలు ఈనాటి విద్యార్థులకు శక్తిని, ధైర్యాన్ని ఇవ్వాలి. విద్యా, వైద్యం వ్యాపారానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని,అజాద్ భావజాలాన్ని విద్యార్థుల్లో రగిలించాలన్నదే ఈ జయంతి ఉద్దేశమని స్పష్టం చేశారు.ఆయన 119వ జయంతిని పురస్కరించుకుని, ఈ సందర్భంగా పీ.డీ.ఎస్ యూ ఆధ్వర్యంలో దాతలు ద్రాక్షారామ శంకర్ నారాయణ బుక్స్ షాపు, రామచంద్రపురం లావణ్య బుక్స్ షాపు,రామచంద్రపురం ఆరోగ్య రక్ష మెడికల్ షాపు సౌజన్యం తో రామచంద్ర పురం వైఎస్ఆర్ నగర్ లో ఉన్న అంబేద్కర్ ప్రాథమిక పాఠశాలలో 67 మంది పాఠశాల విద్యార్థులకు ఉచిత నోట్స్ పుస్తకాలు, పెన్నులు, బ్యాగ్ లు, పెన్సిల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ సైనిక్ నాయకులు బుంగ రాజు, పీ.డీ.ఎస్.యూ నాయకులు నవీన్, వానపల్లి నాగరాజు, ఆరోగ్య రక్ష మెడికల్ షాపు ఎస్.డీ కరీం, న్యూ రాణీ బ్యూటి పార్లర్ కరీం , నల్లా వెంకటేష్, సుధాకర్, మైనార్టీ సోదరులు షఫీ, షేక్ శ్రీనివాస్,రామచంద్ర పురం బి.ఎస్.పి . నియోజకవర్గ అధ్యక్షులు ఆలీ, మద్దా ప్రసాద్, పాఠశాల హెడ్మాస్టర్ జి. శ్యామల, ఉపాధ్యాయురాలు బి. సునీత, జి. జ్యోత్స్న, జె. వి. ఎల్. ప్రసన్న తదితరులు పాల్గొని చంద్రశేఖర్ ఆజాద్ చిత్రపటానికి నివాళులర్పించారు.